అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 11-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 233
Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar
12 పేజీలు వెల : 6.50

దసరా శుభాకాంక్షలు!!
ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
ప్రతి నియోజకవర్గంలో
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్
తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారిచే
శంకుస్థాపన కార్యక్రమం

317 జీవో బాధితుల సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉంది

- మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధితుల సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రితోపాటు సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి బెన్‌హర్ మహేష్‌దత్ ఎక్కాను 317 జీవో బాధిత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడకంటి అజయ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. న్యాయపరమైన వివాదాల్లేకుండా ఉన్న 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారాల మేరకు సాధ్య మైనంత వరకు 317 జీవో బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు మధుకర్‌రెడ్డి, వామన్‌రావు, ఎం సాయిరాం, రాథోడ్ ప్రకాశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాపీ ఎడిటర్ ఉద్యోగాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఆకాశవాణి-దూరదర్శన్ కేంద్రంలో కాంట్రాక్టు, పూర్తికాలపు ప్రాతిపదికన కాపీ ఎడిటర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని దూరదర్శన్ కేంద్రం ప్రకటించింది. ప్రసార భారతి వెబ్ చిరునామా https://applications.prasarbharati.org ద్వారా నిర్ణీత గడువులోగా స్పందించాలని ఆ ప్రకటనలో తెలిపారు. కాపీ ఎడిటర్ ఉద్యోగానికి సంబంధించిన విద్యార్హతలు, వయసు, నిర్వహించాల్సిన పనులు, భత్యం వంటి అదనపు సమాచారం కోసం ప్రసార భారతి వెబ్ సైటులోని 'వేకెన్సీ' విభాగంలో ఉన్న నోటిఫికేషనులో చూడొచ్చని తెలిపారు. https://prasarbharati.gov.in/pbvacancies/

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ బొమ్మరబోయిన కేశవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తీసుకొచ్చిందే సమాచార హక్కు చట్టమని చెప్పారు. దేశంలో ఎన్నో చట్టాలున్నాయనీ, కానీ.. యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం-2005 ఎంతో కీలకమైందని వివరించారు. ప్రజాస్వామ్య పాలనలో సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీప్రసాద్ మాట్లాడుతూ జీవించే హక్కు, మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కులను చట్టాలే కల్పించాయని తెలిపారు.

వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అధికారి మంగబాబు మాట్లాడుతూ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ పేరుతో సంస్థను స్థాపించి క్షేత్ర స్థాయిలో చట్టంపై అవగాహన కల్పించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రెటరీ జనరల్ డాక్టర్ ధర్మరాజు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయినా ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ పథకాలు భేష్


- నగరంలో ఏపీ మున్సిపల్ అధికారుల బృందం పర్యటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ అమలు చేస్తున్న పథకాలు భేష్ అని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారుల బృందం కితాబిచ్చింది. జీహెచ్‌ఎంసీలో అమలు చేస్తున్న పథకాలపై అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మున్సిపల్ అధికారులు గురువారం జీహెచ్‌ఎంసీ విధానాలు, అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ట్యాక్స్, ఫైనాన్స్, సీఆర్‌ఎంపీ (కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్), సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో జీహెచ్‌ఎంసీ తీసుకుంటున్న చర్యలపై అధికారులు వారికి వివరించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్ (ట్యాక్స్), గీత రాధిక (ఫైనాన్సు), సీఆర్‌ఎంపీ విభాగంలో సీఈ భాస్కర్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో యస్‌ఈ కోటేశ్వరరావు, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, తదితరులు తమ విధానాలు, ప్రజల సమస్యల పరిష్కరించే విధానాలను ఆంధ్ర అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారులు జీహెచ్‌ఎంసీ అమలు చేస్తున్న పథకాలను ప్రశంసించారు. ఈ బృందంలో గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, ఈఈ సుందర రామిరెడ్డి, ఏలూరు కమిషనర్ ఏ. భాను ప్రతాప్, ఏఈ ఎలక్ట్రికల్ శేషగిరిరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నంబూరి రవి, నెల్లూరు మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎస్‌ఈ గిరిధర్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్‌ఈ కాలూరి వెంకట నాగ రవి, మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఒకే గ్రామంలో ఐదుగురుకి టీచర్ ఉద్యోగాలు



నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం(కేజీ) గ్రామానికి చెందిన ఐదుగురు డీఎస్సీ ఫలితాల్లో ర్యాంకులు సాధించి టీచర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరంతా బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకున్నారు. ఎస్‌జీటీలుగా ఇనపనూరి ఉపేంద్ర, కొత్తపల్లి శివ ప్రసాద్, పూర్ణకంటి రాణి, కంభంపాటి నవ్య ఎంపికయ్యారు. అయినాల భరత్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

తేనెటీగల దాడిలో రైతు మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ - బోయినిపల్లి

తేనెటీగల దాడిలో రైతు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో గురువారం జరిగింది. బోయినిపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లక్ష్మారెడ్డి(60) గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. అక్కడ తేనెటీగలు ఒక్కసారిగా లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డిపై దాడి చేశాయి. దాంతో లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. అల్లూరి రవీందర్ రెడ్డి తీవ్రంగా గాయపడగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పండుగ వేళ ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఆడపిల్లను బతకనిద్దాం.. చెరువుల్ని కాపాడుకుందాం

- సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క



హన్మకొండ పద్మాక్షి గుట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఆడపిల్లలను బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. మహిళల ఎదుగుదలకు ప్రతి ఒక్కరం సహకరిద్దాం' అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పాలనీ, వారిలో నైతిక విలువలను పెంపొందించాలని తల్లిదండ్రులకు చేతులెత్తి వేడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రజా గాయని విమలక్క, ఎమ్మెల్సీ కోదండరామ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పలువురు కార్పొరేషన్ చైర్మెన్లు హాజరయ్యారు. సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇలా త్రిపాఠి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు సీతక్క, విమలక్కతో పాటు మహిళా అధికారులు బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లారు. అక్కడ బతుకమ్మ ఆడారు. వేదిక నుంచి అక్కడకొచ్చిన వారినుద్దేశించి సీతక్క మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తన పాట ద్వారా సమానత్వం కోసం ప్రయత్నం చేస్తున్న విమలక్కకు అభినందనలు తెలిపారు. బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అన్నారు. తెలంగాణ అంటేనే చెరువులు, వాగులు, వంకలు, అడవులు, గుట్టలు అని చెప్పారు. చెరువులే వ్యవసాయ ప్రధాన ఆధారమనీ, అవి నిండితేనే పంటలు పండేదని అని అన్నారు. ఆ పంటల నవధాన్యాలు తెచ్చి ఆడిపాడే పండుగే బతుకమ్మ అని చెప్పారు. గునుగు పువ్వు, కట్ల పువ్వు, శంకుపూవులో ఔషధ గుణాలున్నాయనీ, అవన్నీ చెరువులో చేరితే నీరు శుద్ధి అవుతుందని అన్నారు. చెరువులను రక్షించుకుని భవిష్యత్ తరాలకు అందిద్దామనీ, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. బతుకమ్మతో మన సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడుకుందామన్నారు. మహిళలకు అండగా ఉంటామని ప్రతి ఇంట్లో సోదరుడు ప్రతిన బూనాలని కోరారు. విమలక్క మాట్లాడుతూ..బతుకమ్మకు కులమతాల్లేవన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని ఆకాంక్షించారు.

తల్లిదండ్రుల్లారా..మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు నేర్పండి

చెరువులను, కుంటలను కాపాడుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపును ప్రతి ఒక్కరూ స్వాగతించాలని పిలుపునిచ్చారు. హైడ్రాలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.

బతుకమ్మకు పూజ..వేలాదిమందితో ర్యాలీ

బతుకమ్మ సంబురాల్లో భాగంగా తొలుత తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం వద్ద బతుకమ్మకు పూజను సీతక్క నిర్వహించారు.


సీతక్క, విమలక్క, తదితర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్‌పర్సన్‌లు బతుకమ్మలను ఎత్తుకుని వేలాదిమందితో ర్యాలీగా ట్యాంక్‌బండ్‌పైకి వెళ్లారు. ఒగ్గుడోలు కళాకారులు డోళ్లు కొడుతూ తమ నృత్యప్రదర్శన చేశారు. గుస్సాడీ, కోయ నృత్యాలను ఆదివాసీలు ప్రదర్శించారు. పలువురు మహిళలు కోలాటం ఆడుతూ ముందుకు సాగారు.

ప్రత్యేక ఆకర్షణగా క్రాకర్స్, లేజర్ షోలు

బతుకమ్మ సంబురాల్లో భాగంగా పర్యాటక, సాంస్కృతిక శాఖలు ఏర్పాటు చేసిన ప్రత్యేక లైటింగ్ సిస్టమ్‌తో ట్యాంక్‌బండ్ దైదీప్యమానంగా వెలుగొందింది. బతుకమ్మ ఆడుతున్న సమయంలో ప్రత్యేకంగా లేజర్‌షో నిర్వహించారు. క్రాకర్స్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐదు నిమిషాల పాటు రంగురంగుల కాంతులతో నక్షత్రాలు నేలరాలుతున్నాయా? అన్నట్టు కనిపించింది. ట్యాంక్ బండ్‌కు కుటుంబసమేతంగా వచ్చినవారు క్రాకర్‌షోను ఆసక్తిగా తిలకించారు. సంబురాల ముగింపు సందర్భంగా సీతక్క, విమలక్క బతుకమ్మలను ఎత్తుకుని వేదిక నుంచి కిందకు దిగారు. అక్కడున్న మహిళల కోరికమేరకు మళ్లీ అక్కడ బతుకమ్మ ఆడారు.

గాంధీ స్మారక ట్రస్ట్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్

హైకోర్టులో పిటిషన్ దాఖలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా గాంధీ స్మారక నిధికి చెందిన భూమి ప్రయివేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేయటాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో ఆరు వారాల్లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులైన సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్, సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్ ఇతరులను ఆదేశించింది. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని కోటి గాంధీ స్మారక నిధికి చెందిన భూమి అన్యాక్రాంతం అయ్యిందని పేర్కొంటూ అదే గ్రామస్తుడు తుపాకుల బాల రంగం ఇతరులు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని సర్వే నెం. 241/ఎ/బి2/1లో 3, సర్వే నెం 241/ఎ/బి2/2లో 2.34.. మొత్తం 5.34 ఎకరాలను 2022 ఆగస్టు 6న చట్ట వ్యతిరేకంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి. శ్రీనివాసు కొండాయి అనే వ్యక్తికి భూమితో సంబంధం లేని అరిగే శ్రీహరి (రిటైర్డు తహసీల్దార్), హైదరాబాద్‌లో ఉండే అరిగె విజయ్ కుమార్ రిజిస్టర్ చేయటం పాత, కొత్త ఆర్‌ఓఆర్ యాక్ట్‌కు వ్యతిరేకం. గాంధీ సిద్ధాంతాలు, భగవద్గీత బోధనల వ్యాప్తి కోసం ఒక దాత ట్రస్టుకు ఇచ్చిన భూములను ప్రయివేట్ వ్యక్తులు కాజేయటాన్ని అడ్డుకోవాలి. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ (తహశీల్దార్) చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి... అని పిల్‌లో పిటిషనర్లు పేర్కొన్నారు. విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

15న నేవీ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన

- మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని దామగుండం గ్రామంలో ఈనెల15న నేవీ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను గురువారం మంత్రి నివాసంలో కలిసి ఆయన ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ రాడార్ స్టేషన్ నిర్మాణంతో భారత రక్షణ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందన్నారు. పరిగి నియోజకవర్గ ప్రజలకు ఈ స్టేషన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగు పడటంతోపాటు, దేశంలోనే రెండో రాడార్ స్టేషన్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు లభించనుందని మంత్రి తెలిపారు. రాడార్ స్టేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్, పలువురు నేవీ అధికారులు మంత్రిని కలిశారు.

పెద్దల సభలో తెలంగాణ గొంతుక

ఎంపీ అభిషేక్ సింఘ్వీ అభినందన సభలో విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీను తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపడం చారిత్రాత్మక అవసరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పెద్దల సభలో తెలంగాణ గొంతుక వినిపించనున్నారని చెప్పారు. భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడటంలో విజయం సాధించిన గొప్ప న్యాయవాది అని కొనియాడాడరు. గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ సంఘీ ఆధ్వర్యంలో ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడటంలో విజయం సాధించి దేశంలోనే నిష్ణాతులైన గొప్ప న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు గడించారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం తన గళాన్ని వినిపించనున్నారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రానికి విభజన చట్టం ద్వారా రావాల్సిన హక్కులు దశాబ్దకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తు చేశారు. చట్టసభల్లో, న్యాయస్థానాల్లో వాదించి నిధులు రాబట్టాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్న అతి కొద్ది మంది నిష్ణాతులైన న్యాయవాదుల్లో ఆయన ఒకరనీ, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడేటువంటి గొప్ప వ్యక్తిని ఎంపీలుగా గెలిపించుకునేందుకు ఓటు వేయడం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షానికి చాలా సంతోషంగా ఉందన్నారు. క్లిష్టమైన కేసులు వాదించాల్సి వచ్చి నప్పుడు వారి వాదనలు వినిపించేందుకు, వారు తీసు కొచ్చిన తీర్పులు చూసేందుకు దేశ ప్రజలు చాలా ఆసక్తిగా చూసిన సంఘ టనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. మాజీ మంత్రి కె జానా రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావుతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంకా టీఎస్‌గానే పొగ గొట్టం

అశ్వారావుపేట కొత్త పవర్‌ప్లాంట్‌లో మారని రాష్ట్రం పేరు



నవతెలంగాణ - అశ్వారావుపేట

గత ప్రభుత్వంలో పెట్టిన టీఎస్ పేరును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని టీజీగా మార్చిన విషయం తెలిసిందే. అయితే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించిన పవర్‌ప్లాంట్ పొగ గొట్టంపై టీఎస్ అని ఉండటం, దాన్ని ఈ నెల 12న ప్రారంభించనుండటంతో చర్చనీయాంశంగా మారింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.32 కోట్ల వ్యయంతో 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను నూతనంగా నిర్మించారు. దాన్ని ఈ నెల 12న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. అయితే ఈ పవర్ ప్లాంట్ పొగ గొట్టంపై టీఎస్‌గానే దర్శనమిస్తుంది. మే 16న తెలంగాణ రాష్ట్ర అధికారిక సంక్షిప్త నామాన్ని టీఎస్ నుంచి టీజీగా మారుస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో ఆయా ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలను సూచించే బోర్డుల్లో టీజీగా మార్పు చేయాలని సూచించారు. కానీ అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ పవర్ ప్లాంట్‌పై ఇప్పటికీ "టీఎస్" ఆయిల్ ఫెడ్ అని ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ పంటను విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణలో పామాయిల్ ఆదర్శవంతంగా సాగవుతున్న ప్రాంతం అశ్వారావుపేట కావడంతో.. రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు పామాయిల్ సాగుపై అవగాహన కోసం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శిస్తుంటారు.

దసరా పండుగ రోజున జరుగనున్న పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీ ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి, ఎండీ యాస్మీన్ భాషాతో పాటు ప్రముఖ శాస్త్రవేత్తలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల రైతులు హాజరుకానున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో పొగగొట్టం మీద రాష్ట్రం పేరు మారకపోవడం చర్చనీయాంశమవుతోంది.

మిషన్ భగీరథ ట్యాంక్‌లో కోతి కళేబరం

వారం రోజులుగా ఆ నీరే గ్రామస్తులకు సరఫరా



నవతెలంగాణ-కుభీర్

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని నిగ్వ గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంక్‌లో కోతి కళేబరం లభ్యమవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నీటి ట్యాంకు ద్వారా వస్తున్న నీటిని ప్రజలు వివిధ అవసరాలకు వినియోగించుకుంటుండగా.. నీరు దుర్గంధం రావడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చింది. గ్రామంలో ఉన్న భగీరథ ట్యాంకుపైకి ఎక్కి గమనించగా, ఆ ట్యాంకులో కుళ్లిన కోతి కళేబరం కనిపించింది. దాంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయపడ్డారు. గ్రామ నీటి నిర్వాహకులకు సరిగ్గా వేతనాలు అందకపోవడంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు భావిస్తున్నారు. మిషన్ భగీరథతో శుద్ధమైన జలం వస్తుందనుకుంటే ఇటువంటి విషపూరితమైన నీరు అందడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని ట్యాంక్‌ను శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని రోజులుగా కుళ్లిపోయిన కళేబరం నీళ్లు తాగినందుకు ప్రభుత్వం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి గ్రామస్తులను పరీక్షించాలని కోరుతున్నారు. లేని పక్షంలో గ్రామస్తులందరూ ఏకమై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

www.navatelangana.com


అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 11-10-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 233 Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar 12 పేజీలు వెల : 6.50





జమిలీకి నో

కేరళ అసెంబ్లీలో ఏకగ్రీవంగా వ్యతిరేక తీర్మానం

ఇది ప్రజాస్వామ్య విరుద్ధం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటరీ వ్యవస్థను మంటగలుపుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు కేరళ అసెంబ్లీ నిరాకరించింది. జమిలీకి వ్యతిరేకంగా ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. అధికార వికేంద్రీకరణను ధ్వంసం చేసి, ప్రజాస్వామ్యంలో ప్రజా భాగస్వామ్యాన్ని ధ్వంసం చేసే ...11లో

ఆడపిల్లను బతకనిద్దాం.. చెరువుల్ని కాపాడుకుందాం



- తల్లిదండ్రుల్లారా..మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు నేర్పండి
- సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క
- బతుకమ్మకు కుల,మతాల్లేవ్ : విమలక్క
- హుస్సేన్‌సాగర్ అలలసాక్షిగా సాగిన బతుకమ్మ సంబురాలు
- ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు, లేజర్‌లైటింగ్ షో
- ప్రత్యేక ఆకర్షణగా బాణాసంచా మెరుపులు
- అమరవీరుల స్మారకచిహ్నం నుంచి బతుకమ్మ ర్యాలీ ప్రారంభం

వివరాలు 2లో

కుదరదు..వెళ్లాల్సిందే

ఏపీకి కేటాయించిన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను వెంటనే రిలీవ్ చేయండి

తెలంగాణ ప్రభుత్వానికి డీఓపీటీ ఆదేశం

తెలంగాణ, ఏపీ సీఎస్‌లకు లేఖలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో ఎంపికై, తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు డీఓపీటీ లేఖలు రాసింది. ప్రత్యూష్ సిన్హా కమిటీ ఏపీకి కేటాయించిన 11 మంది ఐఏఎస్ అధికారుల్ని తక్షణమే సొంత రాష్ట్రాల్లో విధుల్లో చేరేందుకు రిలీవ్ చేయాలని ఆదేశించింది. 2023 జనవరిలో అప్పటి తెలంగాణ సీఎస్ సోమేష్ కుమార్ విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన అధికారులకూ వర్తిస్తుందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో డీఓపీటీ కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పని చేస్తున్న 11మంది ఆలిండియా సర్వీస్ అధికారులు హైకోర్టు తీర్పు నేపథ్యంలో తమకు తెలంగాణ క్యాడర్ కావాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా డీఓపీటీ అందుకు అనుమతించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ప్రత్యూష్ సిన్హా కమిటీ అధికారుల విభజన చేపట్టింది. 52: 48 నిష్పత్తిలో అధికారులను రెండు రాష్ట్రాలకు కేటాయించింది. అయితే కొంతమంది అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. ఇలా పనిచేస్తున్న వారిలో కొందరు రిటైర్డ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో 11మంది ఐఏఎస్‌లను సొంత రాష్ట్రాలకు బదిలీ చేస్తూ డీఓపీటీ రాష్ట్రాలకు లేఖ రాసింది. సోమేష్ కుమార్ వ్యవహారంలో హైకోర్టు తీర్పు తర్వాత మిగిలిన అధికారుల విషయంలో కేంద్రం స్పష్టతనిచ్చింది. మాజీ డీజీపీ అంజనీకుమార్, రోనాల్డ్ రాస్, జె.అనంతరాము, ఎస్.ఎస్.రావత్, ప్రశాంతి ఆమ్రపాలి, అభిలాష బిస్త్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, తదితరుల కేటాయింపులకు సోమేశ్‌కుమార్ వ్యవహారంలో వెలువరించిన తీర్పే వర్తిస్తుందని తెలిపారు.

ధరణిలో నిర్లక్ష్యం

పెండింగ్‌లోనే వేలాది దరఖాస్తులు

ధరణి పోర్టల్, ఆర్‌వోఆర్ 2020 అమలు ద్వారా లక్షలాది మంది అష్టకష్టాలు పడుతున్నారని గుర్తించి కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దీన్ని ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ధరణి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నా ఆశించిన స్థాయిలో పురోగతి ఉండటం లేదని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. అంతకు ముందున్న పహణీలు, పాస్ పుస్తకాల్లో వివరాలు సరిగ్గా ఉన్నా ధరణి పోర్టల్‌లో అనేకం తప్పుగా నమోదయ్యాయి. సర్వే నంబర్లు, భూ విస్తీర్ణాలు తప్పుగా ఆన్‌లైన్ కావడంతో వాటిని సరి చేసుకునేందుకు లక్షలాది మంది కలెక్టరేట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.



కారణాల్లేకుండా తిరస్కరణ

దరఖాస్తుదారుల అష్టకష్టాలు

కొత్త ఆర్వోఆర్ చట్టంతోనైనా పరిష్కారం లభించేనా?

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఇప్పట్లో తీరేలా కనిపించటం లేదు. వేలాదిమంది దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు. ధరణిలో తప్పులను సరిదిద్ది, పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి నెలలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ సైతం చేపట్టారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ఎమ్మెల్సీ ఎన్నికలు.. రకరకాల కారణాలతో జూన్ 6వ తేదీ వరకు కోడ్ అమల్లోనే ఉంది. ఆ తర్వాత నుంచి కొంత వేగం పుంజుకున్నా.. వరదలు, ఇతరత్ర కారణాలతో ఇంకా పరిష్కారం కావాల్సినవి వేలల్లోనే ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోనే 1400 దరఖాస్తుల వరకు పరిష్కరించాల్సి ఉంది. వందలాది దరఖాస్తులను అధికారులు రిజెక్ట్ చేశారు. వీటిలో అనేక దరఖాస్తులను ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచి చివరికి కారణం కూడా తెలపకుండా తిరస్కరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

పెండింగ్‌లో డేటా కరెక్షన్

టీఎం 33 మాడ్యూల్‌లో డేటా కరక్షన్ కోసం చేసిన దరఖాస్తులే ఎక్కువగా పెండింగ్‌లో ఉంటున్నాయి. జిల్లాలోనే ...10లో



(ఫైల్)

కారణం లేకుండా రిజెక్ట్

తిరుమలాయపాలెం మండలం బంధంపల్లి రెవెన్యూలో బండారు పుల్లారెడ్డి కుమారుడు వెంకటరెడ్డి పాస్‌బుక్ కరెక్షన్ కోసం 2022లో దరఖాస్తు చేశాడు. కొన్ని నెలల పాటు అదనపు కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఆ దరఖాస్తు (నంబర్ 2300144985) స్టేటస్‌ను దరఖాస్తుదారుడు ఎప్పటికప్పుడు చెక్ ...10లో

మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు

నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేటీఆర్ వ్యాజ్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. గురువారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో ఈ కేసుని విచారించిన న్యాయస్థానం కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం దురుద్దేశపూర్వకంగా, అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన మంత్రిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ, తగిన శిక్ష వేయాలని కేటీఆర్ తన న్యాయవాదుల ద్వారా కోర్టులో కేసు వేశారు. ఇప్పటికే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ లీగల్ నోటీసులిచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ ...11లో

కొండా సురేఖకు కోర్టు నోటీసులు

23కు విచారణ వాయిదా

నాగచైతన్య-సమంత విడాకులపై వ్యాఖ్యల నేపథ్యంలో 11లో..

పండుగవేళ పస్తులే..!

ఆ టీచర్లకు అందని జులై వేతనం | వేలాది మంది ఎదురుచూపు

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పదోన్నతులు, బదిలీల వల్ల రంగారెడ్డి జిల్లాలో 4వేల మంది ఉపాధ్యాయులకు జులై వేతనం అందలేదు. రెండు నెలలు దాటినా వారి ఖాతాల్లో వేతనం పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దసరా పండుగ నేపథ్యంలో తమకు పెండింగ్‌లో ఉన్న వేతనం వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు.

ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల డిమాండ్ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెలలో ఈ ప్రక్రియ పూర్తయింది. అయితే రంగారెడ్డి జిల్లాలో మాత్రం బదిలీ ప్రక్రియ జులై మొదటి వారంలో జరిగింది. రంగారెడ్డి జిల్లాలో సుమారు 6 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో సుమారు 4 వేల మంది ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు పొందారు. వీరిలో 80 శాతం మందికి జులై నెల వేతనాలు అందలేదు. ప్రతి నెలా 25వ తేదీన వేతనాలకు సంబంధించి లెక్కలు పూర్తిచేస్తారు. ఇదే క్రమంలో జులై మొదటి వారంలో జరిగిన బదిలీలకు సంబంధించి.. గతంలో విధులు నిర్వహించిన సెంటర్ నుంచి వేతనం రిపోర్టు చేయడంతో ఆ సెంటర్‌లో పనిచేసిన ఒకట్రెండు రోజుల వేతనం మాత్రం చెల్లించారు. జులై నెలలో బదిలీల క్రమంలో కొత్త సెంటర్‌లో టీచర్లు విధులు నిర్వహించిన క్రమంలో ఆ ప్రాంతంలో బిల్లు చేయడానికి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో వేతనం పెండింగ్‌లో పడింది. ఆ నెలలో నిలిచిపోయిన వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదు. దాంతో ఉపాధ్యాయులు ఇబ్బంది ...11లో

ఈ-కుబేరులో నిరీక్షణ

ప్రభుత్వ ఆమోదం కోసం పడిగాపులు



ఈ-కుబేరులో పెండింగ్

ఉపాధ్యాయుల జులై నెల పెండింగ్ వేతనం ఈ-కుబేరులో ఉండటం ఉపాధ్యాయులను నిరీక్షణకు గురిచేస్తోంది. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు నోబెల్

సాహిత్యంలో విశేష కృషికి అవార్డు

స్టాక్ హోం: సాహిత్యంలో విశేష కృషి చేసిన దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది. మానవ జీవితపు దుర్బల త్వాన్ని, చారిత్రక విషాదాలను ...11లో



వివరాలు 11లో

ఎన్సీకి స్వతంత్రుల మద్దతు

ఎన్సీఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం



వివరాలు 11లో

ప్రజా గొంతుకగా పనిచేస్తా

మరో అవకాశం కల్పించండి : ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ రంగ విద్యను సంరక్షించడంతోపాటు ప్రజల గొంతుకగా పని చేస్తానని, 2025లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం కల్పించాలని ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జంగయ్య, చావ రవితో కలిసి ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు తాను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడటం కోసం పనిచేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలను సైతం నిరంతరం శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. విద్యారంగంలో వివిధ స్థాయిల్లో ఉన్న ప్రభుత్వ, మోడల్ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికీ తన వంతు కృషి చేసినట్టు చెప్పారు. ఇక ముందు కూడా ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం వారి వెంట నిలుస్తానని స్పష్టం చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జంగయ్య, చావ రవి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు నిలపాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా నర్సిరెడ్డి.. విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారని అన్నారు. వివిధ యాజమాన్యాల, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరోసారి శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. అనంతరం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్స్ సంఘం, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపక సంఘం, మోడల్ స్కూల్ సంఘం, ఐదు ...11లో


అమ్మకానికి డేటా

స్టార్ హెల్త్ పాలసీదారుల గోప్యతకు భంగం

హ్యాకరే కారణం..కంపెనీ అధికారే లీకు వీరుడు!

లక్షన్నర డాలర్లకు అమ్మకానికి పెట్టిన తీరు !

విచారణ జరిపిస్తున్నామన్న బీమా కంపెనీ



చెన్నై : స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ కంపెనీకి చెందిన పాలసీదారుల సమాచారం పెద్ద ఎత్తున లీక్ అయిన ఉదంతంలో ఆ సంస్థకు చెందిన చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అధికారి (సీఐఎస్ఓ) ప్రమేయం బయటపడింది. సీఐఎస్ఓ అందించిన స్టార్ పాలసీదారుల డేటాను సెన్‌జెన్ అనే హ్యాకర్ తన వెబ్‌సైటులో అమ్మకానికి పెట్టాడు. వినియోగదారుల పూర్తి సమాచారాన్ని ఆ అధికారి ఈ-మెయిల్ ద్వారా అందజేశాడని హ్యాకర్ చెప్పాడు. బ్రిటన్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జాసబ్ పార్కర్ ఈ లీకేజ్ తంతును కనిపెట్టారు. హ్యాకర్ వెబ్‌సైటును చూసిన పార్కర్...ఆ సమాచారంపై ఆరా తీశారు. డేటాను ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దీంతో అతను సీఐఎస్ఓతో జరిపిన ఛాటింగ్‌ను, ఈ-మెయిల్ సంభాషణను, స్క్రీన్ రికార్డింగును చూపాడు.

గంపగుత్తగా బేరం పెట్టి...

'నేను ఈ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించాను. అది నకిలీ వీడియో కాదని, అందులో మార్పులేవీ చేయలేదని భద్రతా పరిశోధకుడిగా నాకు తెలుసు. బ్రౌజింగ్ చేస్తున్నప్పుడే ఈ-మెయిల్స్‌ను లోడ్ చేశారు. కాబట్టి మోసగించడం లేదా ఎడిట్ చేయడం సాధ్యం కాదు. ఈ వ్యవహారంపై స్వతంత్ర ప్రభుత్వ సంస్థ చేత విచారణ జరిపించాల్సిన అవసరం ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను' అని పార్కర్ తెలిపారు. పాలసీదారులు, వారి క్లయిములకు సంబంధించి తన వద్ద 7.24 టీబీ డేటా ఉన్నదని హ్యాకర్ చెప్పాడు. అందులో పాలసీదారుల పేర్లు, ఫోన్ నెంబర్లు, చిరునామాలు, వైద్య రికార్డులు, పాన్, పాలసీ వివరాలు, క్లెయిమ్ మొత్తాల సమాచారం ...11లో

నవతెలంగాణ

మహా మేధస్సు అనేదేదీ లేదు. మహా మేధస్సు అంటే శ్రమ, నైపుణ్యాల సమాహారమే - డా॥ బి.ఆర్. అంబేద్కర్

శుక్రవారం 11 అక్టోబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

బాదుడే పరిష్కారమా?



గోడదెబ్బ.. చెంపదెబ్బ... సొంతూళ్లలో దసరాను ఆనందంగా జరుపుకుందామనుకున్న సామాన్య జనాలకు ఇప్పుడు ఈ రెండుదెబ్బలు కలిసి పడుతున్నాయి. పిల్లాజెల్లాతో కలిసి ఊరెళదామ నుకుంటే కిక్కిరిసిపోతున్న బస్సులు, రైళ్లు, అయినా అవస్థలు పడుతూనే ఎలాగోలా ఎక్కిపోదామను కుంటే పండగ పేరుతో రెట్టింపు ఛార్జీల బాదుడు... వెరసి ప్రయాణమంటేనే ఆందోళన వ్యక్తమవు తోంది. గతేడాది వరకు పండగల సమయాల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయని ఆర్టీసీ...ఈ సంవత్సరం మాత్రం చడీచప్పుడు లేకుండా వాటిని వడ్డించింది. దసరాకు నడుపుతున్న ప్రత్యేక సర్వీ సుల బేసిక్ ఛార్జీలపై 50శాతం పెంచేసి ప్రయాణీకులపై తీవ్ర భారం మోపింది. దీంతో హైదరాబాద్- ఆదిలాబాద్, హైదరాబాద్- మంచిర్యాల, హైదరాబాద్-సత్తుపల్లి లాంటి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల ఛార్జీలు ఇప్పుడున్న దానికంటే సగటున రూ.150 నుంచి రూ.200 వరకు పెరగటంలో ఆయా సర్వీసుల్లో వెళ్లే జనాలకు చుక్కలు కనబడుతున్నాయి.

బస్సుల సంఖ్య పెరక్క పోవటం, ఈ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం సామర్థ్యానికి మించి 150 మంది వరకూ ప్రయాణిస్తున్నారు. దీంతో జనాలు తోసుకుంటూ, తొక్కుకుంటూ, కనీసం గాలి కూడా పీల్చుకునే వెసులుబాటు లేకుండా అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణి స్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకున్నాయి. ముమ్మందు జరగరానిదే మైనా జరిగితే దానికి బాధ్యులెవరు?

పండగలు, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నా మంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులు సెలవిస్తుండటం ఇక్కడ గమనార్హం. ఆయా సందర్భాల్లో ఒక రూట్‌లో వెళ్లేట ప్పుడు నిండుగా వెళుతున్న బస్సులు, తిరిగొచ్చేటప్పుడు ఖాళీగా రావాల్సి వస్తోందన్నది వారి వాదన. అందువల్ల ఆ నష్టాన్ని కొంతలో కొంత తగ్గించుకునేందుకే అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నామన్నది అధికారగణ వివరణ. వారి వాదనలో, వివరణలో నిజంగా సహేతుకత, శాస్త్రీయత ఉందా? అంటే నూటికి నూరు శాతం లేదనే అంటున్నారు రవాణారంగ నిపుణులు. ప్రజా రవాణా అయిన ఆర్టీసీని నష్టాల ఊబిలోంచి గట్టెక్కించి, లాభాల బాటలో పయనింపజేయాలంటే తాత్కాలిక రాబడి కోసం జనాలను బాదటం మాని, శాశ్వత ఆదాయాన్ని రాబట్టేందుకు మార్గాలను అన్వేషించాలన్నది నిపుణుల సూచన. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నిటి అయోగ్ లెక్కలను తీసుకున్నా, రాష్ట్రంలోని ప్రయాణీకులు, బస్సుల సంఖ్య, ఆక్యుపెన్సీ రేషియో ప్రకారమైనా ప్రభుత్వం, ఆర్టీసీ చేపడుతున్న చర్యలు ఆ సంస్థను గట్టెక్కించకపోగా, ప్రజా రవాణా వ్యవస్థను ప్రయాణీకులకు దూరం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో పెరగటమే కాదు, ఆ సంస్థ లాభాల బాటలోకి వచ్చిందనేది అధికారిక లెక్కల సారాంశం. ఈ పథకానికి ముందు ఆర్టీసీ బస్సుల్లో ప్రతీరోజూ సగటున 35 లక్షల మంది ప్రయాణిస్తే, ఇప్పుడు ఆ సంఖ్య 55 లక్షలకు చేరింది. అంటే రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 20 లక్షలు పెరిగిందన్నమాట. కానీ పెరిగిన పాసింజర్ల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచకపోవటం గమనార్హం. మహాలక్ష్మిని ప్రవేశపెట్టకముందు 9,100 బస్సులుంటే, ఇప్పుడు కూడా వాటి సంఖ్య అంతే ఉండటం ప్రయాణీకుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. నిటి అయోగ్ లెక్కల(దేశ సగటు ప్రకారం)ను బట్టి జనాభాలో ప్రతీ వెయ్యి మందికి 1.2 బస్సులుండాలి. ఆ చొప్పున ప్రతీ పది వేల మందికి 12 బస్సులు, అదే లెక్క ప్రకారం నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు 48 వేల బస్సులను ఆర్టీసీ తిప్పాలి. కానీ ఇప్పుడు మన తెలంగాణ రోడ్ల మీద తిరుగుతున్నది కేవలం 9 వేల బస్సులే. సర్కారుకు ప్రయాణీకుల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 40 వేల బస్సులను కొనుగోలు చేసి, ప్రజా రవాణాను మెరుగుపరచాలి.

మహాలక్ష్మి పథకం తర్వాత బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు 100 నుంచి 137 శాతానికి పెరిగిందని సాక్షాత్తూ ఆర్టీసీ పెద్దలే చెబుతున్న క్రమంలో ఇక్కడ మనం ఓ విషయాన్ని గమనించాలి. నిబంధనల ప్రకారం ఒక్కో బస్సులో 50 మందికి మించి ప్రయాణించకూడదు. కానీ బస్సుల సంఖ్య పెరక్క పోవటం, ఈ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం సామర్థ్యానికి మించి 150 మంది వరకూ ప్రయాణిస్తున్నారు. దీంతో జనాలు తోసుకుంటూ, తొక్కుకుంటూ, కనీసం గాలి కూడా పీల్చుకునే వెసులుబాటు లేకుండా అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణి స్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకున్నాయి. ముమ్మందు జరగరానిదే మైనా జరిగితే దానికి బాధ్యులెవరు?

ఇలా గణాంకాలు, లెక్కలు, వాస్తవ పరిస్థితులన్నింటినీ చూస్తే... ప్రజల అవసరాలకు అను గుణంగా, ప్రయాణీకుల సంఖ్య, ఆక్యుపెన్సీ రేషియో ఆధారంగా బస్సుల సంఖ్యను పెంచటం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన ఆర్టీసీ, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని చెప్పక తప్పదు. ఇదే సమ యంలో 'పండగలప్పుడు ప్రయివేటు ట్రావెల్స్ ఛార్జీలను బాదితే తప్పులేదుగానీ, ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుకోవటానికి మేం కొంచెం పెంచితే గగ్గోలెందుకు..?' అంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులు వితండ వాదన చేయటం విడ్డూరం. అయినా ప్రయివేటు ట్రావెల్స్ అడ్డగోలు దందాను అడ్డుకుని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ఆర్టీసీదే కదా? ఆ పని చేయకుండా ప్రయాణీకులపై భారాలు మోపితే ఏం లాభం?

నిజమేకదా...
విప్లవం
ఓ సజీవ సిద్ధాంతం
ఓ పోరాట ఆచరణ
సిద్ధాంతంలో ఆచరణ రాటుతేలు
ఆచరణతోనే సిద్ధాంతం పరిపుష్టం
ఇదో నిరంతర
సంగమ చక్రభ్రమణం
నిర్దిష్ట పరిస్థితుల్లో
నిర్దిష్ట విశ్లేషణా కార్యాచరణ


పోరు పతాక



సమాంతరంగా చైతన్యస్ఫోరకంగా
క్రమించవలసిందే.
వ్యక్తిగత సృజనశీలత
సామూహిక సామర్థ్యతలో
అంతరాగం కావాల్సిందే...
ఆహానికి ఆధిపత్యానికి
ఇక స్థానమెక్కడ?
శాంతి సమతల స్థాపనే
అంతిమలక్ష్యం కదా...
అదే ప్రజాస్వామ్య ఉద్యమం
అదే పోరు పతాక.
పూవు నుండి కాయ
కాయ నుండి పండు
పరిణామాత్మక మార్పు నుండి
గుణాత్మక మార్పు
విప్లవాత్మక మార్పు
నీలో కావచ్చు నాలో కావచ్చు
మనలో కావచ్చు జనంలో కావచ్చు
నీ నుండి జనం వైపునకు
ప్రయాణిస్తున్నావా మరి!

- కె.శాంతారావు,
9959745723

వేద గణితం అబద్ధం : 'సున్నా'ను కనుగొంది బౌద్ధులే!



డాక్టర్ దేవరాజు మహారాజు

బౌద్ధుల ఆదర్శ పద్ధతులను, మానవీయ సిద్ధాంతాలను అనుసరించకుండా బ్రాహ్మణులు వారికి ఎదురు నిలవడం అసాధ్యమని తేలిపోయింది. బుద్ధుని మహా పరినిర్వాణం తర్వాత, బౌద్ధులు ఆయన స్ఫూర్తిమంతమైన మూర్తిని శిల్పించుకుని ప్రతిష్ఠించుకున్నారు. అనేక స్థూపాలను నెలకొల్పుకున్నారు. ఇక, తప్పని పరిస్థితుల్లో వైదిక మతస్థులయిన ఆర్య బ్రాహ్మణులు బౌద్ధారామాల్ని నాశనం చేసి, దేవాలయాలను నిర్మించుకున్నారు. బుద్ధుడి మూర్తిని మార్చి, వాటితో శివుడు, విష్ణువు, రాముడు, కృష్ణుడు వంటి వారి ఇష్టదైవాల విగ్రహాలనే ఏర్పాటు చేసుకున్నారు.

- డా. బి.ఆర్. అంబేద్కర్.


ఈ చిన్న ప్రకటన విస్తృతమైన చరిత్రను మన కండ్ల ముందుంచుతుంది. మధ్య ఆసియా, చైనా ప్రాంతం నుంచి వచ్చిన మంగోలాయిడ్ జాతికి చెందిన చెంఘిజ్ ఖాన్ వారసులు కుషాణులు, కుషాణుల్లో మూడవ రాజైన కనిష్కుడి నాణాలను 'దీవార్'లని అనేవారు మొదటిసారి తన బంగారు నాణాలపై అంటే దీవార్‌లపై కనిష్కుడు బుద్ధుడి రూపాన్ని ముద్రించాడు. ఈచర్య వలనే బుద్ధుడి విగ్రహాల తయారీ, ఆ తరువాత విగ్రహారాధన మొదల య్యాయి. ఒక రకంగా ఆలయాల నిర్మాణం, విగ్రహాల తయారీ, విగ్రహారాధన, పూజలు- అన్నీ బౌద్ధం నుంచే మొదలయ్యాయనడానికి చారిత్రక ఆధారాలున్నాయి. వాటిని కొల్లగొట్టి వైదిక మతస్థులు తాము కల్పించుకున్న దేవుళ్లను పూజించడం ప్రారంభించారు. అయితే వారు ఆ విషయం ఒప్పుకోరు. తమదే ప్రాచీన సంస్కృతి అని, తమదే సనాతన ధర్మమనీ ప్రకటించుకుంటూ ఉంటారు. మరి సాధారణ శకానికి ముందు, తాము తమదేవుళ్లకు కట్టుకున్న ఆలయాలు ఎందురు లేవన్న ప్రశ్నకు జవాబు చెప్పలేరు. బౌద్ధారామాల విధ్వంసంతోనే తమ ఆలయాల నిర్మాణం ప్రారంభమైందని ఒప్పుకుంటే గొడవే ఉండదు. కానీ, వారు ఆ పనిచేయరు. ఏపీలోని పంచారామాలది కూడా అదే పరిస్థితి.

1.ద్రాక్షారామం 2.భీమారామం 3.సర్పారామం 4.అమరారామం. 5.కొమరారామం. ఈ పంచారామాలలో బౌద్ధ భిక్షువులు ఉండేవారు. కొన్నింటిలో బౌద్ధ భిక్షువులు ఉండేవారు. ఏకాంత నివాస స్థలాన్ని బౌద్ధులు 'ఆరామమం' - అని పిలిచేవారు. ఇందుకు వారు ఉచితంగా బౌద్ధ ధమ్మాన్ని (బుద్ధుని బోధనల్ని) బోధించేవారు. వీటిలో గదులు నిర్మించబడి ఉండేవి. ఈ పంచారామాలలో 1.సిద్ధార్థుడి జననం 2. మహాభినిష్క్రమణం 3.సంభోదిని పొందుట 4. సత్యాన్ని బోధించుట 5.మహా పరినిర్వాణం వంటి అయిదు ప్రధానమైన ఘట్టాలను తెలియజేసే విధంగా ఈ పంచారామాలలో బౌద్ధులు అయిదు స్థంబాలు నిర్మించారు. అయితే వీటిని తొలగించిన బ్రాహ్మణులు పైన గుండ్రటి ఆకారాన్ని రూపొందించి 'శివలింగం' అంటూ నమ్మించారు. అందుకు తగినట్టుగా కట్టుకథలు ప్రచారం చేశారు. శ్రమ చేయకుండా జీవించాలన్న దురుద్దేశంతో శ్రమన సంస్కృతిని ఒక పథకం ప్రకారం నాశనం చేస్తూ వచ్చారు. ఆంధ్రదేశంలో సాధారణ శకం 9-10(C.E) శతాబ్దాలలో తూర్పు చాళుక్య ప్రభువైన చాళుక్య భీముని కాలంలో బౌద్ధారామాలను శైవ దేవళాలుగా మార్చారు.

బ్రాహ్మనిజం చేసిన ఘోరాలు విద్యారంగంలో, భాషా సాహిత్యాల విషయంలో కూడా ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవాలంటే ఈ ఉపోద్ఘాతం అవసరమనిపించింది. ఈ నేపథ్యంలోంచి ఆయా విషయాలు చూద్దాం! 'వేదగణితం' అని చెప్పబడుతున్నది అసలు వేదాలలో లేదు. మరి ఈవేదగణితం అనే రోగం ఎలా మొదల య్యిందీ? అంటే కొన్ని పూర్వాపరాలు తెలుసుకోవాలి! భారతదేశంలో సింధూ నాగరికత నాటి గణిత పరిజ్ఞానం కాలగర్భంలో కలిసిపోయింది. వేదకాలంలో గణితశాస్త్రం అభివృద్ధి కానేలేదు. గణితాన్ని అభివృద్ధి చేసినవారు. గణి తంలో సున్నాను (0) కనుగొన్న వారు- బౌద్ధులే! బౌద్ధుల గణిత పరిజ్ఞానమే అరబ్బులకు చేరింది. అతి పెద్ద సంఖ్యల వివరాలు, గణిత పరికర్మలు సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దం (BCE) నాటి బౌద్ధ గ్రంథం 'లలిత విస్తరం'లో విస్తారంగా ఉన్నాయి. ఆ తర్వాత సాధారణ శకంలో ఆర్యభట్ట (476-550 C.E) చేసిన కృషి ఎంతో విలువైనది. ఆర్యభట్ట మొదట నలందా విశ్వవిద్యాలయ విద్యార్థి. తరువాత కాలంలో అందులో ఆధ్యాపకు డయ్యాడు. కాలక్రమంలో ఒక విభాగానికి అధిపతి అయి-ఖగోళ శాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలలోనే కాక - జీవశాస్త్రం, వైద్యశాస్త్రాలలో ఎంతో మంది పరిశోధకులను ప్రోత్సహించాడు. మెసపోటేమియా, గ్రీకు ప్రాంతాల నుండి వచ్చిన పరిశోధనల సారాంశాన్ని అర్థం చేసుకుని, వాటిని మెరుగుపరిచాడు. ఆర్యభట్ట గణిత శాస్త్రంలో ముఖ్యంగా అర్థమెటిక్ (అంకగణితం) ఆల్‌జీబ్రా (బీజగణితం) ప్లేన్ ట్రిగనామెట్రీ, స్ఫెరికల్ ట్రిగనామెట్రీ, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, పవర్ సీరీస్, టేబుల్ ఆఫ్‌సైన్ వంటి వాటిని విస్తరించాడు.

బ్రాహ్మనిజం చేసిన ఘోరాలు విద్యారంగంలో, భాషా సాహిత్యాల విషయంలో కూడా ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవాలంటే ఈ ఉపోద్ఘాతం అవసరమనిపించింది. ఈ నేపథ్యంలోంచి ఆయా విషయాలు చూద్దాం! 'వేదగణితం' అని చెప్పబడుతున్నది అసలు వేదాలలో లేదు. మరి ఈవేదగణితం అనే రోగం ఎలా మొదల య్యిందీ? అంటే కొన్ని పూర్వాపరాలు తెలుసుకోవాలి! భారతదేశంలో సింధూ నాగరికత నాటి గణిత పరిజ్ఞానం కాలగర్భంలో కలిసిపోయింది. వేదకాలంలో గణితశాస్త్రం అభివృద్ధి కానేలేదు. గణితాన్ని అభివృద్ధి చేసినవారు. గణి తంలో సున్నాను (0) కనుగొన్న వారు- బౌద్ధులే! బౌద్ధుల గణిత పరిజ్ఞానమే అరబ్బులకు చేరింది. అతి పెద్ద సంఖ్యల వివరాలు, గణిత పరికర్మలు సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దం (BCE) నాటి బౌద్ధ గ్రంథం 'లలిత విస్తరం'లో విస్తారంగా ఉన్నాయి. ఆ తర్వాత సాధారణ శకంలో ఆర్యభట్ట (476-550 C.E) చేసిన కృషి ఎంతో విలువైనది.

అర్థం చేసుకోవల్సిన ముఖ్యమైన విషయమేమంటే, నాటి పరిశోధకులు, శాస్త్రవేత్తలు అందరూ బౌద్ధులే. వారి చిత్రపటాలకు నిలువుబొట్లు అడ్డంబొట్లు పెట్టి - వారు వైదిక మతస్థులయినట్లు ప్రచారం చేశారు. ఒక రకంగా వైజ్ఞానిక శాస్త్ర చరిత్రను కూడా బ్రాహ్మణీకరించిన ఘన చరిత్ర వైదిక మతస్థులదే - తర్వాత కాలంలో వచ్చిన బ్రహ్మ గుప్త (598 C.E) భాస్కర (1114 C.E) వంటి వారంతా ఈ కోవలోని వారే. భాస్కరుడు 'సిద్ధాంత శిరోమణి' (1150C.E)కరణ కుతూహలం (1177 - C.E) వంటి గ్రంథాలు రచించాడని తెలుస్తోంది. సిద్ధాంత శిరోమణి లోని తొలిభాగం "శుద్ధగణితం" - దీన్నే తర్వాత కాలంలో 'అంకగణితం' అని అన్నారు. అదే లీలావతి గణితంగా ప్రసిద్ధి పొందింది. అయితే అంతకు ముందే 814 C.Eలో కర్నాటకు చెందిన వీరాచార్యుడు 'గణిత సార సంగ్రహం' అనే గ్రంథం రచించాడు. కవి తిక్కన మిత్రుడైన పావులూరి మల్లన్న ఇదే గణితసార సంగ్రహాన్ని చక్కటి పద్య కావ్యంగా తెలుగులోకి అనువదించాడు. ఈ విధంగా బౌద్ధులతో ప్రారంభించబడ్డ గణిత శాస్త్రం - వారి తర్వాత అదే పేరుతో సామాన్య ప్రజలకు అందుబాటులో కొచ్చింది.1965లో భవతీ తీర్థ అనే అతను "వేదిక్ మేథమేటిక్స్" అనే గ్రంథం వెలువరించాడు. అబద్ధంతో సమాజాన్ని కలుషితం చేశాడు. ఆనాటి నుండి కొందరు 'కుహనా గణిత శాస్త్ర వేత్తలు వేదగణితం పేరుతో ఉన్నవీ లేనివీ కలిసి - వ్యాపారం చేసుకుంటున్నారు. అందుకే, విషయాలు మూలాల్లోకి వెళ్లి గ్రహించడం అవసరం!



ఆ కాలంలో దేశంలో ఉన్నవి మూడు భాషలు - పాలి, ప్రాకృతం, సంస్కృతం. పాలి భాషను బ్రహ్మీలిపిలో రాసేవారు. జైనులు ప్రాకృతాన్ని ఉపయోగించే వారు. ఆనాటి ప్రజల భాష అయిన పాలి భాషలో బుద్ధుడు బోధనలు చేసేవాడు. ఈ భాషల్ని సంస్కరించుకుని ఏర్పరుచుకున్నదే సంస్కృతం. దీన్ని బ్రాహ్మణులే ఎక్కువగా ఉపయోగించే వారు. పైగా అది ప్రజలకు అందకుండా అడ్డుకునేవారు. ఆ రకంగా తమ ఆధిపత్యం కొనసాగాలని తాపత్రయ పడ్డారు. కానీ, ఆ కారణంగానే అది ప్రజలకు చేరువ కాకుండా క్షీణిస్తూ వచ్చింది. మరో ముఖ్యమైన విషయమేమంటే సంస్కృతం మాట్లాడటానికి పనికొచ్చేది మాత్రమే! రాసుకోవడానికి వీలయ్యేది కాదు. ఎందుకంటే అది లిపిలేని భాష. అయితే వారు, భారతదేశంలో చలామణిలో ఉన్న 'నాగరి' భాషలో రాసుకుని కాపాడుకున్నారు. దాన్నే ఉన్నతీకరించి 'దేవనాగరి లిపి' అని చెప్పుకున్నారు. ఏకంగా ఆ భాషను 'దైవభాష' అని కూడా ప్రచారం చేసుకున్నారు.

మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించిన చంద్రగుప్త మౌర్యుడు. జైన మతాభిమాని. తరువాత వచ్చిన బిందు సాగుడూ అదే మతాన్ని అవలంభించాడు. ఆ తరువాత వచ్చిన అశోకుడే, బౌద్ధమతం స్వీకరించి - దాన్ని దేశంలో ఉధృతంగా ప్రచారం చేశాడు. తన కుమారుడు మహేంద్రను, కూతురు సంఘమిత్రలను శ్రీలంకకు పంపి, అక్కడ బౌద్ధం వ్యాపింపజేయడంలో చొరవ తీసుకున్నాడు. సర్వ మానవ సమానత్వ, సౌభ్రాతృత్వం, శాంతి, అహింస, వంటి బుద్ధుడి సూత్రాల్ని చక్రవర్తిగా అశోకుడు విస్తృతంగా ప్రచారం చేశాడు. ప్రపంచంలో భారతదేశానికి గౌరవ ప్రతిష్టలు పెరిగాయంటే ఈ సూత్రాల వల్లనే - సాధారణ శకానికి పూర్వం 3వ శతాబ్దం (దీజజు)లో సమ్రాట్ అశోక్ మౌర్య చేసిన ప్రకటన ఇలా ఉంది. "నా పుత్ర పౌత్రాదులు జీవించునంత కాలం, సూర్య చంద్రులు వెలుగొందునంత కాలం, బౌద్ధ ధమ్మం మహోజ్వలంగా భాసిల్లుతుంది బుద్ధుణ్ణీ, అతని ధమ్మ మార్గాన్నీ అనుసరించే ప్రజలు తమ జీవితాంతం సుఖశాంతులను పొందగలుగుతారు!!" యజ్ఞయాగాల వల్లగానీ, జంతుబలుల వల్లగానీ, వేద పురాణాల వల్ల గానీ, కల్పించుకున్న దేవీ దేవతల వల్లగానీ ఈ దేశప్రతిష్ట ప్రపంచంలో పెరగలేదు. పైగా అంధ విశ్వాసాలు మాత్రం విపరీతంగా పెరిగాయి. సమకాలీనంలో కూడా మన దేశ నాయకులు ఇతర దేశాలకు వెళ్లినప్పుడు తాము 'బుద్ధభూమి' నుండి వచ్చామని గర్వంగా చెప్పుకుంటున్నారు కదా? తాము యుద్ధభూమి నుండి రాలేదని తమ శాంతి కాము కత్వాన్ని ప్రకటిస్తున్నారు కదా? తప్పదు - వారికి మరో మార్గం లేదు.

ఆ కాలంలో దేశంలో ఉన్నవి మూడు భాషలు - పాలి, ప్రాకృతం, సంస్కృతం. పాలి భాషను బ్రహ్మీలిపిలో రాసేవారు. జైనులు ప్రాకృతాన్ని ఉపయోగించే వారు. ఆనాటి ప్రజల భాష అయిన పాలి భాషలో బుద్ధుడు బోధనలు చేసేవాడు. ఈ భాషల్ని సంస్కరించుకుని ఏర్పరుచుకున్నదే సంస్కృతం. దీన్ని బ్రాహ్మణులే ఎక్కువగా ఉపయోగించే వారు. పైగా అది ప్రజలకు అందకుండా అడ్డుకునేవారు. ఆ రకంగా తమ ఆధిపత్యం కొనసాగాలని తాపత్రయ పడ్డారు. కానీ, ఆ కారణంగానే అది ప్రజలకు చేరువ కాకుండా క్షీణిస్తూ వచ్చింది. మరో ముఖ్యమైన విషయమేమంటే సంస్కృతం మాట్లాడటానికి పనికొచ్చేది మాత్రమే! రాసుకోవడానికి వీలయ్యేది కాదు. ఎందుకంటే అది లిపిలేని భాష. అయితే వారు, భారతదేశంలో చలామణిలో ఉన్న 'నాగరి' భాషలో రాసుకుని కాపాడుకున్నారు. దాన్నే ఉన్నతీకరించి 'దేవనాగరి లిపి' అని చెప్పుకున్నారు. ఏకంగా ఆ భాషను 'దైవభాష' అని కూడా ప్రచారం చేసుకున్నారు.

నాగార్జునుడి 'శూన్యవాదం'లోని సారాన్ని పిండుకుని శంకరుడు అద్వైతాన్ని తయారు చేశాడంటారు. నిజం చెప్పాలంటే మహాయాన బౌద్ధం - మొదటి భాగమైతే, అద్వైతం- రెండవ భాగమవుతుంది! విశ్వంలో ప్రతిదీ పరస్పర ఆధారితం- ఏదీ స్వత సిద్ధం కాదు గనక, అంతా శూన్యమేననే నాగార్జునుడి వాదనను శమకరుడు 'జగన్మిథ్య'గా మార్చుకున్నాడు. బుద్ధుడు బోధించిన నిర్వాణంతో 'కార్యకారణ బంధ:' అంతమవుతుంది. నిర్వాణం వైదిక పరిభాషలో 'మోక్షం' అయ్యింది. బ్రహ్మ మొక్కటే- అని తెలుసుకోవడమే మోక్ష సాధనం అంటాడు. శంకరుడు. అందువల్ల ఎంత నిరాకరించినా శంకరుడి ఆలోచనలు బౌద్ధంలోంచి వెలువడినవే ! ఆయనను 'ప్రచ్ఛన్న బుద్ధ' డన్నది కూడా అందుకే!

"బౌద్ధాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసే, ఇది హేతువు (కారణం/రుజువు)పై ఆధారపడి ఉందని స్పష్టమౌతుంది. ఏ ఇతర మతాలలో లేని సరళత బౌద్ధ జీవన విధానంలో మాత్రమే ఉంది" అని అన్నారు డా. బి.ఆర్. అంబేద్కర్:

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త, (మెల్బోర్న్‌నుంచి)

లౌకికతత్వం-లౌకిక రాజ్యం



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

'తల్లి సత్యం..తండ్రి నమ్మకం' అన్నది పాత నానుడి. "పిల్లలు మన ద్వారా వస్తారు..మన కోసం రారు" అన్న లెబనీస్ అమెరికన్ కవి, రచయిత, దార్శనిక కళాకారుడు ఖలీల్ గిబ్రన్ అర్థతాత్వికతలను గ్రహించాలి. మతం, దేవుడు మనిషి సృష్టి. వ్యక్తిగతాలు. బాహ్య ప్రపంచంలో మనిషి లౌకిక మానవునిగా మారాలి. పూర్తిగా భౌతిక ప్రపంచంపై ఆధారపడిన అర్థసూత్రాలను ప్రకృతి, ప్రాణకోటి జీవితాలకు అన్వయించడం లౌకికతత్వం. ఇది దైవమతాల ఆశ్రయం, రక్షణ, సహాయం కోరదు. దైవమత విశ్వాసాల నుండి భౌతిక, ప్రాకృతిక, పాదార్థిక విషయాలపై ఆలో చనలను మరలిస్తుంది. మనిషి వ్యవహారాలు, జీవన విధానం విజ్ఞానశాస్త్రం, హేతువాదాల ఆధారంగా ఉంటాయంటుంది. లౌకికీకరణ మత విశ్వాసాలను, ఆచరణలను నిరాకరిస్తుంది. చారిత్రక సత్యాలను నమ్ముతుంది.మతరహిత పౌర, నైతిక భావంలో ఆంగ్లజ్ఞాన చింతకుడు, రచయిత జార్జ్ హోల్యోక్ 1851లో లౌకికత్వం పదాన్ని వాడారు. క్రీ.పూ.1200 నుండి ప్రాచీన గ్రీకు సామ్రాజ్యంలో, ఇండియాలో క్రీ.పూ.300 నాటి అశోక చక్రవర్తి, క్రీ.శ.1556-1605ల మధ్య అక్బర్ చక్రవర్తి కాలంలో, క్రీ.శ.1299-1922ల మధ్య ఇస్లామిక్ ఒట్టొమాన్ వ్యవస్థలో లౌకికరాజ్య పాలన సాగింది.

'బతుకు చావులిక్కడే. వీటి కోసం ఎక్కడికి వెళ్లాలి? స్వర్గమిదే నరకమిదే. వీటి కోసం ఎక్కడికి పోవాలి?' మేరా నామ్ జోకర్ సినిమా కోసం శైలేంద్ర రాసిన పాటలో ఒక చరణమిది. మన జీవన్మరణాలు ఈ భూమ్మీదే. స్వర్గనరకాలు పౌరాణిక కల్పనలలో కాదు కాని, సుఖ దు:ఖాలని అర్థం. రాజ్యం సుఖాలను సంపన్నులకే అందిస్తుంది. తొంభై శాతం మందికి దు:ఖాలను పంచుతుంది. పూర్వజన్మను ఎవరూ చూడలేదు. మరో జన్మ ఉందో లేదో తెలియదు. ఈ జన్మ సత్యం. కర్మ సిద్ధాంతం అబద్ధం. మోక్షం మోసం. ఈ జీవితంలోని ఆనందాన్ని, సంతోషాన్ని, మాధుర్యాన్ని క్రమశిక్షణతో, హక్కులు, బాధ్యతలతో, ఇతరులకు, సమాజానికి నష్టం కలిగించకుండా నిరాడంబరంగా అనుభవించడమే లౌకికత్వం.మతంతో సంబంధంలేని రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో జోక్యం లేని ప్రకృతిపై ఆధారపడి ఇహలోక అంశాలను మాత్రమే పట్టించుకునేదే లౌకికరాజ్యం. మతాన్ని రాజ్యం నుండి వేరుచేయడమే లౌకికత్వం. మతం, లౌకికత్వ ఆలోచనలు క్రైస్తవ గ్రంథం బైబిల్‌లో మత ప్రభావం నుండి పుట్టిన లాటిన్ భాషా మూలాల పాశ్చాత్య అవగాహనలు. భారతీయ భాషల లో వీటికి సమానాత్మక పదాలు లేవు. లౌకికత్వం దగ్గరి అర్థాన్నిచ్చే పదమే. లౌకికత్వం ఐరోపా భావమని దీని అర్థం కాదు. సమానార్థక పదం లేకపోయినా మనకు లౌకికత్వం ఉంది. పౌరాణిక సమాజాల చార్వాక, లోకాయత, ద్రౌపద ఆలోచనలు లౌకికత్వాలే. మతాలకు సమదూరం, సర్వధర్మతత్వం మోసాలు. ప్రజాస్థలాల్లో అన్ని మత దేవతల బొమ్మలు పెట్టడం కాక ఏ దేవుని బొమ్మనూ పెట్టకపోడం లౌకికత్వం. ఇది మత సంబంధమో మత వ్యతిరేకమో కాదు. భౌతికవాదానికి, మత రాహిత్యానికి దారితీసే బహుళస్థాయి ఆలోచన. మతభావాల తగ్గింపు, ప్రత్యామ్నాయ భావజాల నిర్మాణం, మతాన్ని వ్యక్తిగతం చేసి ఇంటికే పరిమితం చేయడం వంటి ప్రక్రియలతో లౌకికత్వాన్ని పెంచవచ్చు. జాతీయోద్యమంలో గాంధీ మతాలన్నిటిని కలుపుకున్నారు. నెహ్రూ, నేతాజీలు తప్ప గాంధీ, ఇతర స్వాతంత్రోద్యమ నాయకులు లౌకిక సమాజ నిర్మాణ అవసరాన్ని గుర్తించలేదు. అందుకే ఉద్యమ, దేశ విభజన సమయాలలోనే గాక నేటికీ మతోన్మాదాన్ని తప్పించుకోలేకున్నాము.



మతంతో సంబంధంలేని రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో జోక్యం లేని ప్రకృతిపై ఆధారపడి ఇహలోక అంశాలను మాత్రమే పట్టించుకునేదే లౌకికరాజ్యం. మతాన్ని రాజ్యం నుండి వేరుచేయడమే లౌకికత్వం. మతం, లౌకికత్వ ఆలోచనలు క్రైస్తవ గ్రంథం బైబిల్‌లో మత ప్రభావం నుండి పుట్టిన లాటిన్ భాషా మూలాల పాశ్చాత్య అవగాహనలు. భారతీయ భాషలలో వీటికి సమానాత్మక పదాలు లేవు. లౌకికత్వం దగ్గరి అర్థాన్నిచ్చే పదమే. లౌకికత్వం ఐరోపా భావమని దీని అర్థం కాదు. సమానార్థక పదం లేకపోయినా మనకు లౌకికత్వం ఉంది. పౌరాణిక సమాజాల చార్వాక, లోకాయత, ద్రౌపద ఆలోచనలు లౌకికత్వాలే.

రాజ్యాంగ నిర్మాతలలో వైదికవాదులు మన దేశాన్ని హిందుదేశంగా ప్రకటించాలన్నారు. ఆంబేడ్కర్, జవహర్‌లాల్ నెహ్రూల వాదనల ఫలితంగా అలా జరగలేదు. 'భారత దేశం మతాలను గుర్తించి, అంగీకరిస్తుంది. ఆచరణ, ప్రచార అవకాశాలను కల్పిస్తుంది. కానీ ఒక మతానికి అనుకూలంగా ఉండదు.' అని రాజ్యాంగం చెప్పింది. మత మైనారిటీలకు విద్య, సాంస్కృతిక హక్కులనిచ్చింది. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలందరూ పెంచాలని పేర్కొంది. మన పాలకులు ఓట్ల రాజకీయాలతో లౌకికత్వాన్ని తుంగలో తొక్కారు. ఫలితంగా లౌకికత్వమే మతాంతీకరణ చెందింది. భారత రాజ్యాంగం లౌకికత్వ అత్యుత్తమ భావాల ఆధారంగా రచించబడింది. ప్రజాజీవితంలో మతప్రభావం తగ్గాలని భావించింది. కుల, మత, వర్గ లింగాలతో సంబంధం లేకుండా అందరికీ పౌరసత్వం ఇచ్చింది. శతాబ్దాల తరబడి సామాజిక, ఆర్థిక సంబంధాలను నియం త్రించిన హిందూ చట్టాలు, ఆచార సాంప్రదాయాలు, దళిత నిషేధాలను తుడిచేసింది. జాతీయ లౌకికత్వాన్ని ఆవిర్భవించింది. మతాధార లౌకికత్వాన్ని ప్రతిపాదించలేదు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వ సూత్రాల నాస్తిక రాజ్యంగా అవతరించింది. వెంకట రెడ్డి, విష్ణు శర్మ, వీరయ్య చౌదరిల కులం చెప్పనవసరం లేదు. రాజ్యాంగ ప్రతి అధికరణలో లౌకికత్వం నిక్షిప్తమయింది. అందుకే రాజ్యాంగ రచయితలు దానికి లౌకిక పదాన్ని జోడించలేదు.

రాజ్యాంగం 3వ భాగంలో ప్రాథమిక హక్కులు, 4వ భాగం రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు వంటి నిబంధనలు లౌకికత్వ భావాలను ప్రతిబింబిస్తాయి. మతాతీత సమానత్వాన్ని, సమాన అవకాశాలను, మత స్వీకరణ, ఆచరణ, ప్రచార, విద్య, సాంస్కృతిక హక్కులను, సౌభ్రాతృత్వ, శాస్త్రీయ దృక్పథ బాధ్యతలను కల్పించాయి. సుప్రీంకోర్టు 1973లో కేశవానంద భారతి కేసులో రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో లౌకికత్వం భాగమని తీర్పిచ్చింది. 1994 బొమ్మై కేసులో లౌకికత్వ అర్థాన్ని విశదీకరించింది. పాశ్చాత్య లౌకికత్వం రాజ్యం నుండి మతాన్ని వేరుచేయాలని సూచించింది. మత విద్యా సంస్థలకు సాయం చేయదు. స్థానిక చట్టాల పరిధిలో తప్పితే మత కార్యాలను అడ్డుకోదు. మత సంస్కరణలకు రాజ్యం మద్దతివ్వదు. వ్యక్తుల హక్కులకు ముందంజ. భారత లౌకికత్వంలో రాజ్యాంగం అన్ని మతాలకు సమాన గౌరవా న్నిచ్చింది. మత పాఠశాలలకు, భవనాలకు, మౌలిక సౌకర్యాలకు పాక్షిక సహాయాన్ని అనుమతిచ్చింది. రాజ్య మద్దతు మత సంస్కరణలకు అనుకూలం. (దీని వల్ల అంటరానితనం, బాల్యవివాహాల వంటి సామాజిక దురాచారాల రద్దుకు అవకాశం కలిగింది. మత ప్రస్తావన లేకుండానే ఈ చట్టాలు చెయ్యచ్చు.)వ్యక్తుల మత స్వేచ్ఛకేగాక మైనార్టీ సమూహాల మత స్వేచ్ఛకూ అవకాశం ఇస్తుంది. అన్ని మతస్తుల, మైనార్టీ మతాల హక్కులను రక్షించినట్లు కనిపించినా ఇవి లౌకికత్వ వక్రీకరణలే. మైనారిటీల అభివృద్ధికి మతాతీతంగా సాయపడచ్చు.

1976 ఆత్యయిక పాలనలో ఇందిరాగాంధీ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 'లౌకిక' పదాన్ని పీఠికలో చేర్చారు. కాని లౌకికత్వ అమలు విధానాన్ని ప్రస్తావించలేదు. సంఘ్ భావజాలవాదులకు మన రాజ్యాంగం నచ్చదు. మనుస్మృతి విశ్వవ్యాపిత, సర్వజనామోదిత వైదిక రాజ్యాంగమని, అదే మన రాజ్యాంగమని వాదించారు.2013లో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుండి వచ్చిన వైదికులకు బీజేపీ పాలిత రాష్ట్రాలలో పౌరసత్వమే కాక ఓటు హక్కు కూడా ఇచ్చారు. దాంతో 2014లో పందొమ్మిది పార్లమెంటు సీట్లు పొందారు. ఈ అనుభవంతో లాభాపేక్షతతో అసాంలో జనాభా నమోదు జాబితా ప్రక్రియను మొదలు పెట్టారు. పాకిస్థాన్, బర్మా బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుండి వచ్చిన, రాబోయే ముస్లిమేతరులకు మాత్రమే పౌరసత్వం, ఓటు హక్కు ఇవ్వాలని 2019 రాజ్యాంగ వ్యతిరేక పౌరసత్వ సవరణ చట్టం చేశారు. మోడీ ప్రభుత్వం భారత్‌ను అప్రకటిత ఆచరణ హిందుదేశంగా మార్చింది.రాజ్యాన్ని, మతం, కార్పొరేట్లతో కలగాపులగం, దేశాన్ని అలౌకికం చేసింది.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం...

- మూడు నెలల్లో మార్కెట్ పనులు పూర్తిచేస్తాం
- మద్దులపల్లి మార్కెట్ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



మద్దులపల్లి మార్కెట్ పనులు రానున్న మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేసి అన్ని వసతులతో రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంరూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ స్థలంలో మార్కెట్ పాలకవర్గ ప్రమాణస్వీకరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పాలకవర్గ పాలనా కాలంలోనే మార్కెట్‌ను అభివృద్ధి చేసి, ఈ ప్రాంతంలో గోదాములు, కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసి జిల్లాలోనే ఎక్కువ మంది రైతులు ఈ మార్కెట్‌కు వచ్చేలా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల కోసం బడ్జెట్లో రూ.50వేల కోట్లు కేటాయించామని, రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామని, ఇంకో రూ.13వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేయాల్సి ఉందని, అవి కూడా త్వరలోనే చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. శుక్రవారం రాష్ట్రంలో 31 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఒకే చోట 25 ఎకరాల్లో కార్పొరేట్‌కి ధీటుగా సదుపాయాలను తీర్చిదిద్దుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లకి అధికారం కోల్పోయిన తరువాత పేదవారు గుర్తుకు వస్తున్నారని విమర్శించారు. ఆర్ఆర్ కొత్త చట్టం ద్వారా ధరణి ఇబ్బందులను తొలగిస్తామని, భూములు ఉన్నవారికి భరోసా కల్పిస్తామన్నారు. ప్రభుత్వ భూములు సాగుచేస్తున్న అర్హులైన పేదవారికి పట్టాలు ఇస్తామని వివరించారు. గతంలో పాలేరులో తాగునీటి సాగు ఇబ్బందులు ఉండేవని వాటిని పూర్తిగా పరిష్కరించినట్లు వివరించారు. పాలేరు నియోజకవర్గానికి జాతీయ రహదారులు జల్లెడ కట్టాయన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని, భూములకు నీళ్లు వచ్చాయని, రైతుల కోసం కష్టపడి పాలకవర్గం పనిచేయాలని, భవిష్యత్తులో ఎంత శక్తి ఉంటే అంత పనులు పూర్తి చేసి దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణాను చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కృష్ణా నీళ్ల రాకపోయినా గోదావరి నీళ్లతో సస్యశ్యామలం కాబోతుందన్నారు. పంట నష్టపోయిన అన్నదాతలకు బ్యాంకు ఖాతాలో పరిహారం జమచేస్తున్నట్లు వివరించారు. వరి పంటను ఎంఎస్పీకి మించి కొనుగోలు చేస్తున్నామన్నారు. పామాయిల్ సాగుకు అత్యంత అనుకూలం ఈ ప్రాంతం ఉంటుందని, త్వరగా తోటలు వేస్తే ఈ ప్రాంతంలోనే ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్‌కు హబ్‌గా ఉండాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బైరు హరినాథ్ బాబు, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, బాలసాని, స్వర్ణకుమారి, నరేష్, చరణ్ రెడ్డి, వెంకటరెడ్డి, మల్లారెడ్డి, కందుకూరి వెంకటనారాయణ, సీపీఐ నాయకులు మౌలానా, దండి సురేష్ , కాంగ్రెస్ నాయకులు సురేష్‌నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

సద్దులతో సెలవ్..

- ముగిసిన బతుకమ్మ వేడుకలు
- తొమ్మిది రోజుల శోభకు ముగింపు
- చివరి రోజు వేడుకలో మంత్రి పొంగులేటి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



పూలజాతర కోలాహలంగా సాగింది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడపడుచులు తొమ్మిది దినముల పాటు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను ఆరాధించారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుక శోభాయమానంగా సాగింది. 'పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా...మళ్లొచ్చే ఏడు మళ్లీ రావమ్మా...' అంటూ బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. వాడవాడల నుంచి బతుకమ్మలను చేతపట్టుకుని గుళ్లుగోపురాలు, మైదానాలు, నీటి వనరుల సమీపంలో ఆడిపాడిన ఆడపడుచులు దస్తీబిస్తీలు గీసి, వాయినాలు ఇచ్చుకొని సందడిగా కనిపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పల్లెపట్టణం తేడాలేకుండా సద్దుల బతుకమ్మ సంబురాలు చేశారు. ఖమ్మం గాంధీచౌక్, కమాన్‌బజార్ తదితర ప్రాంతాల నుంచి శోభాయాత్రగా గుంటు మల్లేశ్వర క్షేత్రం, నయాబజార్ కళాశాల గ్రౌండ్‌కు చేరారు. ప్రకాశ్‌నగర్, ఎన్నెస్పీ కెనాల్ సమీపంలోనూ...చెరువులు, వాగుల చెంత బతుకమ్మ సంబురాలు మిన్నంటాయి. బతుకమ్మ శిగన గౌరమ్మను ఉంచి..జ్యోతులు వెలిగించి గంగమ్మ ఒడికి చేర్చారు. నీటి అలలపై దీపపు మిరుమిట్ల మధ్య వేడుకలకు ముగింపు పలికారు. కూసుమంచి సంబురాల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోలాటమాడారు. మేయర్ పునుకొల్లు నీరజ, మహిళా కార్పొరేటర్లు, అధికారులు ఖమ్మంలోని వేడుకల్లో సందడి చేశారు.





నాగటి సేవలు చిరస్మరణీయం

- వర్ధంతి సభలో టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు జియావుద్దీన్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర పూర్వ అధ్యక్షులు అమరజీవి నాగటి నారాయణ ద్వితీయ వర్ధంతి సభ గురువారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో పారుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సభకు టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు జియావుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాగటి నారాయణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా 13 సంవత్సరాలు పనిచేసి ఉపాధ్యాయ రంగంలోని వివిధ సమస్యలను గుర్తించి అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ,ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం కోసం వారు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు చేయడం, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం గొప్ప విషయమన్నారు. టైం స్కేల్ సాధనలో వారు చేసిన ఉద్యమాలు ఉపాధ్యాయ రంగం మరువలేనిదని, పిఆర్సి కమిటీలతో అర్థవంతంగా చర్చించి మెరుగైన పిఆర్సి సాధించడం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయుల హెూదాని, ఔన్నత్యాన్ని నిలబెట్టుటకు కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రంలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మారుమూల గ్రామంలో పుట్టి మండల, జిల్లా, రాష్ట్ర ,అఖిల భారత స్థాయిలో నాయకుడిగా రాణించి, అనేక ఉద్యమాలు నిర్మించి ఉద్యోగుల, ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాల కల్పనలో అగ్రభాగాన ముందుండి పోరాడారని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే నారాయణ ఇచ్చే నివాళి అని వారు నారాయణ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహారావు, రాందాస్, గోపీచంద్, స్వామి, జిల్లా అధ్యక్షులు జి.వి.నాగమల్లేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, షేక్ రంజాన్, ఉద్దండ్ షరీఫ్, మహేష్, నాగేశ్వరరావు, నారాయణ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే

నష్టపరిహారం చెల్లించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల డిమాండ్

నవతెలంగాణ- ఖమ్మంకార్పొరేషన్

మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోతీ నగర్‌లోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోగినపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్‌జెసి కృష్ణ మాట్లాడారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలకు ఇచ్చే ప్రాముఖ్యత వరదల్లో నష్టపోయిన ప్రజలకి నష్ట పరిహారం ఇప్పించుటలో చొరవ చూపించడం లేదని అన్నారు. జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఎంతో నమ్మకంతో గెలిపిస్తే కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ప్రజలను పట్టించుకునే స్థితి లేదని విమర్శించారు. భారీ వర్షాల వల్ల ఖమ్మం మున్నేరు ప్రవాహంతో అనేక ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యాయని, నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంక్ అకౌంట్‌లో పడని వారికి 16,500 వెంటనే మంజూరు చేయాలని, వరదల వల్ల పూర్తిగా నష్టపోయిన వారిని ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని, వరద ముంపు పరిశీలనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బృందం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 16న ఖమ్మం తహశీల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు భూక్య రవీందర్, విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఝాన్సీ, సురేష్, అశోక్, మున్సిపల్ కార్పొరేటర్లు 35 డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, 47 డివిజన్ కార్పొరేటర్ మాటేటీ నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్ర గాని ఉపేందర్, ప్రసన్న కుమార్, సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, తమ్మినేని రంగారావు, సిద్దల రాజు, షేక్ అమీనా, రంగు హనుమంత చారి, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, ఎస్‌కే బాబు, సారంగి పాపారావు తదితరులు పాల్గొన్నారు.





మిషన్ భగీరథ కార్మికుల మెరుపు సమ్మె

- 12 మండలాలకు మంచినీరు బంద్

నవతెలంగాణ-వైరా

వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీరథ పథకం భవనం వద్ద కార్మికులు గురువారం సమావేశమై కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించని కారణంగా మిషన్ భగీరథ హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో 12 మండలాలకు తాగునీటి సరఫరా బంద్ అయింది. జిల్లా వ్యాప్తంగా 600 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో తాగునీటి కోసం 12 మండలాల ప్రజలు ఇబ్బందులు పడనున్నారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్అండ్‌టి కంపెనీలో 600 మంది కార్మికులు పనిచేస్తున్నారని, మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగకు సైతం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్, ఉబ్బన వేణుబాబు, నారాయణ, సిఐటియు కార్మిక సంఘం నాయకులు పాపకంటి రాంబాబు ప్రశ్నించారు అమరనేని కృష్ణ, అనుమోలు రామారావు, వెంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.



శ్రీ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం 60 డివిజన్‌లోని రామన్నపేటలో శ్రీ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం కార్యక్రమాన్ని అన్నదాతలు నాగేశ్వరరావు, బండి మనోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ కమిటీ సభ్యులు కట్ల నరసింహారావు, బరిగేలా శేఖర్, తురక అప్పారావు, చోడపు వెంకటేష్, రమణబోయిన సందీప్, కట్ల నరేష్, తురక మహేష్, రసమళ్ళ నవీన్, చోడపు రమేష్, నునవత్ శివ తదితరులు పాల్గొన్నారు.

బొప్పన గాంధీ మృతి తీరని లోటు

- పాడె మోసి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బొప్పన గాంధీ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిరకాల మిత్రుడిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధిలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని, పరిశ్రమను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం అమెరికాలో మృతి చెందిన బొప్పన గాంధీ భౌతికకాయాన్ని గురువారం ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీ సజన అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావుతో పాటు ఆయన సోదరుడు నామ శీతయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, ఆప్తమిత్రుడి పాడే మోసి తుది వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, నామ కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రానైట్ యజమానులు, బొప్పన గాంధీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

డీలర్ల సంఘం నాయకుడా మజాకా...!

- నెల మాముళ్లు ఇవ్వని డీలర్లపై అధికారులతో దాడులు...
- మహిళా డీలర్లకూ తప్పని బెదిరింపులు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ప్రతి నెలా అధికారుల పేరుతో వసూల్ దందా



"అటెండర్ నుండి కలెక్టర్ వరకు... సివిల్ సప్లయ్ శాఖ, విజిలెన్స్, రెవిన్యూ, విలేకరులు, ప్రజా సంఘాలు తదితర వారికి మామూళ్లు ఇవ్వాలి.. లేదంటే మీ షాపులు తనిఖీ చేసి మీ షాపులపై కేసులు నమోదు చేస్తారు. అంతేకాదు ఆరు నెలల పాటు షాపును రద్దు చేస్తారు...అందుకే ప్రతి నెల వారికి మామూళ్లు అందించాలి" అంటూ ప్రతి నెల డీలర్ల నుండి ఆ డీలర్ల సంఘం నాయకుడు పెద్ద మొత్తంలో వసూల్ చేసి తన జేబులో వేసుకుంటున్నాడు. డీలర్ల సమస్యలను పరిష్కరించాల్సిన సంఘ నాయకుడే డీలర్ల నుండి పెద్ద మొత్తంలో ప్రతినెలా చేస్తున్న వసూల్ దందాపై ప్రత్యేక కథనం......

వసూల్ దందా...?

డీలర్ల నుండి అధికారుల పేరుతో సంఘ నాయకుడు ప్రతి నెల పెద్ద మొత్తంలో వసూల్ చేస్తాడన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. డీలర్ షాప్‌కు 100 క్వింటాల బియ్యం వస్తే క్వింటాకు 140 రూపాయలు ప్రభుత్వం కమీషన్ అందిస్తుంది. అందులో కటింగ్‌లు 5 శాతం పోతే, సుమారు రూ.12 వేలు కమీషన్ డీలర్‌కు ప్రభుత్వం అందజేస్తుంది. ఇందులో క్వింటాకు 13 రూపాయలు చొప్పున 100 క్వింటాలకు నెలకు రూ.1300 మామూళ్లను ఇవ్వాల్సి ఉంటుంది. 300 క్వింటాల బియ్యం వచ్చే డీలర్ నెలకు సుమారు రూ.4 వేలు ముట్టచెప్పుకోవాలి. సివిల్ సప్లయ్ డీటీ, తహసీల్దార్, విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్, విలేకరులు, ప్రజాసంఘాలు తదితరుల పేరుతో సంఘ నాయకుడు ప్రతి నెలా మండలంలో సుమారు రెండు లక్షలు రూపాయలు వసూల్ చేస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా అధికారులే కాకుండా ఇటీవల ఖమ్మంలోని ఓ గ్రౌండ్‌లో జరిగిన ప్రభుత్వ కార్యక్రమానికి ఓ అధికారి ఇవ్వమన్నాడని చెప్పి నిర్దాక్షిణ్యంగా డీలర్ల నుండి రూ.50 వేలు వసూల్ చేసినట్లు తెలిసింది. ఖమ్మంలో జరిగే కార్యక్రమానికి ఖమ్మంరూరల్ డీలర్లకు ఎలాంటి సంబంధమూ ఉండదు. అయినా సరే సదరు సంఘ నాయకుడు డీలర్ల నుండి ఈ విధంగా వసూల్ చేసి వారిని మానసికంగా తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. సంఘ నాయకుడు పెట్టే ఇబ్బందులకు ఇటీవల ఓ డీలర్ అనారోగ్యం బారిన పడి మృతి చెందినట్లు మండలంలో ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెలా సదరు డీలర్‌కు ఫోన్ చేసి మీ షాపు తనిఖీకి అధికారులు వస్తున్నారు...షాపు తనిఖీ చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయి...కేసు అవుతుంది.. షాపు పోతుంది...అధికారి తనిఖీకి రాకుండా ఉండాలంటే డబ్బులు కొట్టు అంటూ సదరు డీలర్‌కు పదే పదే ఫోన్‌లు చేసి మానసికంగా వేధించినట్లు సమాచారం. సంఘ నాయకుడు పెట్టే భయానికి డీలర్ జ్వరం బారిన పడినా ఆసుపత్రికి వెళ్లకుండా లబ్దిదారులకు బియ్యం ఇవ్వడంతో జ్వరం తీవ్రరూపం దాల్చడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకవెళ్లగా చికిత్స పొందుతూ డీలర్ ఇటీవల మృతి చెందింది. ఆ డీలర్ కేవలం సంఘ నాయకుడు మూలంగానే మృతి చెందిందని సంఘ నాయకుడికి ముట్టచెప్పిన మామూళ్ల లిస్టుతో కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కలిసి సంఘ నాయకుడిపై ఫిర్యాదు చేయడానికి సిద్ధం అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా సంఘ నాయకుడు చేసే వసూల్ దందాకు సామాన్య డీలర్లు సంఘ నాయకుడి చేతిలో బలవుతున్నారు.అంతే కాకుండా ఓ డీలర్‌పై అధికారితో దాడులు చేయించి అట్టి షాపుపై కేసు పెట్టించి షాపును ఆరునెలల పాటు రద్దు చేయిస్తాడు. అనంతరం అట్టి షాపును సదరు సంఘ నాయకుడే ఇన్చార్జ్ గా తీసుకుంటాడు. అనంతరం అట్టి షాపును తిరిగి డీలర్‌కు ఇప్పించాలంటే సివిల్ సప్లయ్ శాఖలో ఫైల్ కదలాలంటే రూ.లక్ష ఖర్చు అవుతుందని కేసు అయిన డీలర్ నుండి లక్ష వసూల్ చేస్తాడు. డీలర్‌పై అధికారులతో తనిఖీ చేయించేది నాయకుడే. కేసు పెట్టించేది నాయకుడే, తిరిగి ఆ కేసును పరిష్కరించేది నాయకుడే అంటే... సమస్యను సృష్టించి అట్టి సమస్యను పరిష్కరించేందుకు లక్షల్లో వసూల్ చేస్తున్నాడంటే అతని వసూల్ దందా ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఇదంతా సివిల్ సప్లయ్ శాఖాధికారి, సంఘ నాయకుడు కలిసే చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి సంఘ నాయకుడి వసూల్ దందా నుండి రక్షించాలని డీలర్లు వేడుకుంటున్నారు.

డీలర్ల సంఘం నాయకుడు చేస్తున్న దందాపై సివిల్ సప్లయ్ డీటీ విజయ్ బాబును వివరణ కోరగా....ఏ డీలర్ దగ్గర డబ్బులు వసూలు చేయలేదని, తమ పేరు చెప్పి సంఘ నాయకుడు వసూలు చేస్తే విచారణ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు.



వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఖమ్మం 3 టౌన్‌లో ప్రకాష్‌నగర్ 28వ డివిజన్ పార్టీ శాఖల మహాసభలు యమ్మని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. మహాసభ కంటే ముందు యమ్మని వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం శాఖ మహాసభలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఈ రాష్ట్ర ప్రజలకి చాలా వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లను 2వేల నుండి 4వేల వరకు పెంచుతామని వాగ్దానం చేశారని, అలాగే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాల నుండి ఆపైన మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పారని, చదువుకునే పిల్లలకు స్కూటీ కూడా ఇస్తామని చెప్పారన్నారు. పది నెలలు పూర్తయినా వాటి అమలు కోసం కృషి చేయడం లేదన్నారు. కాబట్టి వెంటనే వాగ్దానాలు అమలు చేయాలని, చేయని పక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఒకటవశాఖ కార్యదర్శిగా పేరబోయిన విష్ణుమూర్తి, రెండవ శాఖ కార్యదర్శిగా నాయిని నరసింహారావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, పార్టీ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, పార్టీ మండల కమిటీ సభ్యులు రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, మద్ది శ్రీను, శాఖ సభ్యులు, కోటా ముత్తయ్య మొగిలి శెట్టి అప్పారావు, అంకతి జయమ్మ స్వరూప, చింతల సతీష్, తీగల ఉపేందర్, పోశాలు, గౌరవైన ఉప్పలయ్య, నాయిని రమాదేవి, దండ్యాల వెంకటేశ్వర్లు, రజిత, రామలక్ష్మమ్మ, జయమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

వండం సార్..! ఏం కాదులే వండండి...!!

- ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో హెచ్‌ఎం వంటల తయారు

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిలోని పాతసెంటరు ఎంపీపీఎస్‌లో గురువారం జరిగిన ఘటన ఇది. దసరా సెలవులు ముగియలేదు, మరో నాలుగు రోజుల వరకు పాఠశాలలకు సెలవులున్నాయి. పిల్లలు గాని, ఉపాధ్యాయులు గాని ఆ పాఠశాలలో లేరు. అయినా ముక్కు పుటాలదిరేలా ఘుమఘుమల వాసనలు పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాల నుంచి రావడంతో ఇదేందబ్బా అంటూ ఔత్సాహికులు కొందరు పసిగట్టి లోనికి వెళ్లి చూడగా పాఠశాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు చికెన్ బిర్యానీని తయారుచేసే పనిలో నిమగ్నమయ్యారు. పాఠశాలకు సెలవులు కదా ఇక్కడ ఎందుకు వంట చేస్తున్నారని అడగ్గా హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్‌గారు వండమన్నారు. అందుకే వండుతున్నామని పాపం అమాయకంగా సమాధానం చెప్పడం వాళ్ల వంతయింది. ఇక్కడ వంట వండ కూడదు కదా అని ఆ వెళ్లిన ఔత్సాహికులు ప్రశ్నించగా... మేము వండమనే చెప్పాం, కాని ఏం కాదులే వండండంటూ హెచ్‌ఎం బలవంతం చేయడంతో వండక తప్పలేదని వారు చెప్పారు. ఇంతకీ అక్కడ వంట ఎందుకు చేస్తున్నారంటే రెండు రోజుల క్రితం ఆ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్ తల్లి మరణించగా గురువారం చిన్నరోజు కార్యక్రమం కోసం భోజనాలను తయారుచేసే కార్యక్రమాన్ని పాఠశాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులకు సదరు హెచ్‌ఎం అప్పగించారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావును వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షో-కాజ్ నోటీసు ఇచ్చామని, విచారణ అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని ఎంఈవో స్పష్టం చేశారు. పాఠశాలలో వంటల తయారు ఉదంతం ప్రస్తుతం సత్తుపల్లిలో చర్చనీయాంశమైంది.



విద్యతో మంచి భవిష్యత్తు

- అనాథలనే భావన మనస్సు నుండి తీసివేయాలి
- జిల్లా యంత్రాంగం మీతో ఉన్నారనే ధైర్యంతో ముందుకు

సాగాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ-ఖమ్మం

మనం బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బతుకమ్మ సంబరాలలో అనంతరం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బాలసదనంలో ఉన్న 27 మంది పిల్లలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ఖమ్మం నగరంలో కావేరి రెస్టారెంట్‌లో డిన్నర్ కు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా పిల్లలతో కలెక్టర్ సరదాగా గడిపారు. అనాథ అనే భావన తొలగించుకోవాలని, ఇతర పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణించేందుకు అన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం విద్యపై శ్రద్ధ పెట్టాలని, మనం ఇప్పుడు బాగా చదువుకుంటే మంచి స్థాయికి చేరుకొని ఆనందమైన జీవితం గడపవచ్చుని, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని తెలిపారు. బాల సదనంలోని పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్రకలిగిన, విజ్ఞాన,పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహారయాత్రల సౌకర్యాలకు కల్పిస్తామని మీకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని పిల్లలకు కలెక్టర్ భరోసా కల్పించారు. అనంతరం రెస్టారెంట్ లో పిల్లలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ఎర్రజెండాలదే...

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ

నవతెలంగాణ-కొణిజర్ల

రాబోయే రోజుల్లో భారతదేశంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ అన్నారు. మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో పార్టీ శాఖ మహాసభ సమావేశం జోనేబోయిన నరసింహ రావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లపల్లి మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించడంలో అదేవిధంగా హామీలను అమలు చేయడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ యాస ప్రభాకర్, వెంకయ్య, పాపిట్ల ప్రసాద్, రామారావు, పాల్గొన్నారు. తనికెళ్ళ గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శిగా తిరిగి అన్నారపు వెంకటేశ్వర్లును శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా పార్టీ గ్రామ సహాయ కార్యదర్శిగా యాసా వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు.



అన్నదాన మండపానికి భూమి పూజ

నవతెలంగాణ-ఖమ్మం టౌన్

శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి జరుగు నిత్యాన్నదాన కార్యక్రమానికి భూమి పూజ గురుదేవులు పాకతిల్లం నారాయణన్, నంబూద్రి గురు స్వామి ఆశీస్సులతో వారి చేతుల మీదుగా గురువారం ఉదయం 09 :09 గంటలకు ముస్తఫా నగర్ పెట్రోల్ బంక్ పక్కన నిర్వహించారు. నవంబర్ 02 నుండి 12వ తేదీ వరకు 41 రోజులు (మండల) దీక్ష ఉన్న అయ్యప్ప స్వాములకు, భవానీలకు, మాల ధరించిన స్వామిలందరికీ మహాన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 03:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మెన్ చిర్రా రవి గురు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ గౌరవ సలహాదారులు టీ.వీ. పుల్లం రాజు, సెక్రటరీ పుట్ట మల్లికార్జున్, ట్రస్ట్ సభ్యులు మువ్వల కృష్ణమూర్తి, నిధిగొండ శేఖర్, కూరపాటి రవితేజ మైస వెంకటాచలం, చల్ల నందన్ రావు, అర్జున్ రాజు, కుమ్మరి సురేష్, పస్తం.సుబ్బు, సామినేని రవి, బత్తిని విజయ్, గరిషకోటి కిషన్, మాచర్ల నరేష్, గురువేందర్ రావు , గోకర గోపి, ఉదయ్, ఉపేందర్, ఉపేందర్, నరేష్, హరీష్, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు

మహా అన్న ప్రసాదాల వితరణ

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో కొత్తగూడెం సీపీఐ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గత అనేక సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి జీవించాలని ప్రజల మనోభావాలకు అనుగుణంగా సిపిఐ పార్టీ నడుచుకుంటుందని అందువలనే అనేక సంవత్సరాలుగా కొత్తగూడెంలో పార్టీ ఆధ్వర్యంలో ఈలాంటి కార్యకమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పోటు ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హనుమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామకృష్ణ, సిపిఐ శాఖ సభ్యులు అమరారపు యశ్వంత్, లక్కా రోహిత్, దంతాల శ్రీకాంత్, షేక్ మాబు, భూమా రాంమూర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ముద్ర బోయిన అప్పారావు. 15వ డివిజన్ శాఖ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

నవతెలంగాణ-నేలకొండపల్లి

మండల కేంద్రానికి సమీపంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం దసరా మహోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా నేలకొండపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్ రాయపూడి శ్రీనివాసరావు, ఉష దంపతులు పీటల మీద కూర్చున్నారు. అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యుల పూజలు చేశారు.

గ్రామ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కల్లూరు



గ్రామ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమావేశం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా జి మహేష్ (చిన్న కోరుకొండి), ఉపాధ్యక్షులు సిహెచ్ .నాగేశ్వరరావు(గోకవరం), ప్రధాన కార్యదర్శిగా భూక్య. సైదులు నాయక్ (ముగ్గు వెంకటాపురం), ట్రెజరర్ వై .శ్రీను(యజ్ఞ నారాయణపురం), జాయింట్ సెక్రెటరీ జె సుధారాణి (పోచారం), కార్యవర్గ సభ్యులుగా పి శ్రీనివాసరావు, జె లక్ష్మణరావు, కే .రమేష్ బాబు, యస్. రేవతి, ఏ.నర్మద, గౌరవ అధ్యక్షులుగా కే రాంప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రఘునాథపాలెంలో పర్యటించి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఖమ్మం

గ్రామాల్లో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి తుమ్మల, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్‌తో కలిసి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎస్ఆర్ ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.51.50 లక్షలతో వి.వి పాలెంలో చేపట్టిన అంతర్గత సీపీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.68 లక్షలతో చింతగుర్తి గ్రామంలో చేపట్టిన సీపీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ.45 లక్షల 50 వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, రూ. 12 లక్షలతో చెరువు కొమ్ము తండాలో చేపట్టిన (5) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3) సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ



వి.వి.పాలేం గ్రామంలో ఐడిసి కార్పొరేషన్ కింద ప్రాజెక్టులో ట్రాన్స్ ఫార్మర్ త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర విద్యుత్ స్తంభాలకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువు కొమ్ము గ్రామంలో పాత పైప్ లైన్ కు మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బూర్జువా పెట్టుబడి విధానాలపై మేధావులు, విద్యావంతులు పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఖమ్మం



కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మతోన్మాదులకు బూర్జువా పెట్టుబడిదారీ శక్తులకు కొమ్ముగాస్తుందని, ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతుందని, మరోవైపు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా దుర్మార్గమైన శక్తులు పాల్పడుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యత సమగ్రతలు సార్వభౌమధికారాన్ని కాపాడటంలో మేధావులు విద్యావంతులు రచయితలు కీలక పాత్ర వేయించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవనంలో సెంటర్ విద్యావంతుల శాఖ మహాసభ భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలను మతోన్మాద చర్యలను వ్యతిరేకిచ్చినందుకు గౌరీ లంకేష్, పనసరేను దబోల్కర్ అత్యంత దారుణంగా మతోన్మాద శక్తులు హత్య చేశారని, కేంద్రాలను ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, తప్పుడు విధానాల అవలంబిస్తూ ఆర్థిక సంక్షోభానికి ధరల పెరుగుదలకు నిరుద్యోగానికి పెరుగుదలకు ప్రభుత్వ విధానాలు దోహదపడుతున్నాయని, దేశ సమైక్యత సమగ్రతలు మతసామరస్యం కోసం అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా మేధావులు విద్యావంతులు రచయితలు కవులు కళాకారులు కృషి చేయాలని అన్నారు. అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా ఎల్.వి ఎన్నుకున్నారు. ఈ మహాసభలో రాజేశ్వరరావు, రాజా, లెక్చరర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తనికెళ్లలోలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-కొణిజర్ల



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో బతుకమ్మలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ హాజరై మాట్లాడుతూ మహిళలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు కారణమైన డ్రగ్స్, మద్యం, పబ్బులను, పాలకులు ఆదాయ వనరులుగా చూస్తున్నారని వాటిని నిషేధించినప్పుడే మహిళలకు సంపూర్ణ రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి విజయ, సీనియర్ నాయకురాలు పద్మ, తిలకం మండల నాయకురాలు మంగ, గూడూరు సత్యవతి, యాస లక్ష్మి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన

నేడు లక్ష్మీపురం రానున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూలో 25 ఎకరాల్లో నూతనంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సముదాయ భవనాలకు డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో మిట్టపల్లి రవికుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలని వారి కోరారు.

శంకుస్థాపనకు భారీగా తరలి రండి: కాంగ్రెస్

లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ భవనాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యావంతులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో HYSEA వరద బాధితుల కోసం నిత్యావసరాల కిట్లను తయారు చేయించి బాధితులకు పంపిణీ చేశారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్‌లోనే ఉమెన్స్ కాలేజీలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ కార్యక్రమంలో పాల్గొని నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు.

కాగ్నిజెంట్ ఫౌండేషన్ ఇండియా మద్దతు తో హైదరాబాద్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్, nir-maan.org సహకారంతో లక్షలాది రూపాయల విలువైన నిత్యావసర కిట్లను వరద బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని, సహకారం అందజేసిన సాఫ్ట్వేర్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులతో పాటు సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ - బోనకల్

దసరా నవరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. దసరా పండుగ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు బతుకమ్మ సంబరాలను మహిళలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 14 గ్రామాలలో 43 అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. బోనకల్లో అత్యధికంగా 11 అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రతిరోజు మహిళలు అమ్మవారి విగ్రహాల ముందు బతుకమ్మ పాటల పాడుతూ సంబరాలను నిర్వహించారు. రావినూతల గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 14 గ్రామాలలోనూ ప్రతిరోజు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాల వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై 9 గంటల వరకు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం నృత్యం చేస్తూ సంబరాలను నిర్వహించారు. గురువారం చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున బతుకమ్మలతో మహిళలు ఊరేగింపులు కూడా నిర్వహించారు అనేక గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువతి, యువకులు, నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ ఓ శకం

- ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటు - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భారత పారిశ్రామిక చరిత్రలో రతన్ టాటా ఓ శకం అని.... ఆయన మృతి ప్రపంచానికే తీరని లోటని గురువారం ఓ ప్రకటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికే కాకుండా ప్రపంచానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా వారు ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంఘాలను బలోపేతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి

నవతెలంగాణ-పెనుబల్లి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని కార్యకర్తలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మాచర్ల భారతి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం గురువారం విఎం బంజర్ చలమాల సూర్యనారాయణ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ కూలీ యువజన విద్యార్థి సంఘాలను బలోపేతం చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. మండలంలో పోడు సాగు చేసుకుంటున్న పేదలైన గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ పేర్కొన్నారు. మండలంలోని బ్రహ్మలకుంట లంకపల్లి పార్థసారధిపురం భవన పాలెం, గ్రామాల్లో గిరిజనేతర పేదలు పోడు సాగు చేస్తున్నారని ప్రభుత్వం వారికి పట్టాలు అందే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండి సత్యం, రాజినేని మంగమ్మ, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

చెరుకుమల్లి సీతయ్యకి నున్నా నాగేశ్వరరావు నివాళులు

నవతెలంగాణ-వైరాటౌన్



ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సీతయ్య వైరా ఐఎంఎల్ డిపోలో సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తూ వైరాలో స్థిరపడ్డారు. సెప్టెంబర్ 28న విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. గురువారం దిశ దిన కార్యక్రమం సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా టౌన్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు చెరుకుమల్లి సీతయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, గొల్లపూడి ప్రకాశరావు, డీవైఎఫ్ఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి వర్మ పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు నివాళులు అర్పించారు.

టెక్నికల్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ గత నెల 28న గుండె పోటుతో మతి చెందిన మందా నాగేశ్వర రావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల పరిధిలోని పెద్ద గోపవరం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు మధిర మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యా సయ్య, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చుంచు శ్రీనివాసరావు, మధిర మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి నాగేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తోటిసహోద్యోగులు 72 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే మంచి ఆలోచనతో సహాయం చేసిన ఉద్యోగులను డిఆర్డిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు పగిడిపల్లి మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్, గౌరవ సలహాదారులు గద్దల భాస్కర్,సహాయ కార్యదర్శి రేలచెర్ల అనిల్ కుమార్, ఉపాధి హామీ ఉద్యోగులు ఏపిఒ కె.నాగరాజు, ఇసిఎస్ వెంకటేశ్, కంప్యూటర్ ఆపరేటర్లు దారా సుధాకర్ పాల్గొన్నారు.

గోదాముల్లో వివిధ హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు మేనేజర్లుగా ప్రమోషన్

- నియామక పత్రాలను అందజేసిన

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం, నల్గొండ జిల్లాలో గిడ్డంగుల సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు 13 మందికి మేనేజర్లుగా ప్రమోషన్ వచ్చింది. ఈ సందర్భంగా వారిని గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు అభినందించి వారికి ర ష ు ు నా ఘ పా లె ం గోదాముల వద్ద ప్రమోషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మీరు మీ స్థానంలో పని చేశారు. ఇప్పుడు బాధ్యతా యుతమైన పదవిలోకి వచ్చారని, ఎక్కడ పని చేసినా ఉద్యోగానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నల్లగొండ ఆర్ఎం వీరమల్లు, ఖమ్మం మేనేజర్ సుందర్ లాల్, పాల్వంచ మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కటికి బాబురావుకు కాంగ్రెస్ నాయకుల నివాళి

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన ప్రయివేట్ సర్వేయర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం దశదినకర్మ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ హాజరై నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మట్టా దయానంద్

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాప సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, పగడాల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE : ATKHAMMAM
O.S N. 909/2024

Between:
1) Bandi Rachana, W/o. Late Bandi Suresh, age : 35 yrs, Occ : Government Servant, R/o. H.No. 11-6-158/2 Nehru Nagar, Khammam City and Dist.
...Plaintiff
And
To whom so ever concern
...Defendant

Where as the plaintiffs have filed the above suit to declare the plaintiffs as legel heirs of late Bandi Suresh and the General Public is here By called on to appear on **29th October 2024 at 10:30 AM** before the Hon'ble Prl. Junior Civil Judge Court at Khammam and file objections if any or else matter be decided on merits.

//By Order//
MOHD. ZAHEER ALI
MUDASSAR ALI,
Advocates Khammam.
Cell no.8317688360

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE : ATKHAMMAM
O.S N. 853 /2024

Between:
1) Pirangi Sowjanya W/o. Late Boddu Veeraiah, age : 45 yrs, Occ : Nill, R/o. H.No. 8-2-69, B.K. Bazar, Khammam City and Dist.
2. Boddu Ishwar (Minor)
3.Boddu Narashimha (Minor)
Both plaintiff No.2 and 3 are minors rep.by adopted mother i.e., Plaintiff No.1
...Plaintiff
And
To whom so ever concern
...Defendant

Where as the plaintiffs have filed the above suit to declare the plaintiffs as legel heirs of late Boddu Veeraiah and the General Public is here By called on to appear on **15th October 2024 at 10:30 AM** before the Hon'ble Prl. Junior Civil Judge Court at Khammam and file objections if any or else matter be decided on merits.

//By Order //
MOHD. ZAHEER ALI
MUDASSAR ALI,
Advocates Khammam.
Cell no.8317688360

మహారాజ శ్రీ గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు
ఓ.యస్.నెం 564/2024

బిట్వీన్ :
1) మంకెన చుడామణి.
2) మండడపు రోజా
3) మంకెన రజనీ
4) కెసాని రమణి
5) పద్మనాభుల రాధిక
నివాసము:ఇంటినెంబరు, 5-3-341/5, శాంతినగర్, ఖమ్మం టౌన్, ఖమ్మం జిల్లా.
....వాదులు
మరియు
1.తహసీల్దార్, ఖమ్మం అర్బన్ మండలం
2.ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి
......ప్రతివాదులు

టు,
ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి

నోటీసు

పైన తెలిపిన వాదులు మంకెన రామారావు గారి వారసులుగా ప్రకటించమని డిక్లరేషన్ దావా ఓ.యస్ నెం 564/2024 గౌరవ ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు ప్రతివాదులు అయిన మీ పైన దావా ధాఖలు చేసియున్నారు. అట్టి దావాలో మీ హాజరు కొరకు **ది. 15-10-2024న కోర్టు వాయిదా కలదు కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని , లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయు గలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో //
తాళ్ళూరి నాగార్జున
న్యాయవాది, ఖమ్మం
సెల్.:9440096406
ఖమ్మం
ది.10-10-2024

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | అక్టోబర్11, 2024 | www.navatelangana.com



హమాలీలకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-దమ్మపేట

దమ్మపేట జిసిసి ఆధ్వర్యంలో దసరా పర్వదినాన్ని పురష్కరించుకొని జిసిసి హమాలీ కార్మికులకు గురువారం ఏక దుస్తులు పంపిణీ చేశారు. జిసిసి మేనేజర్ పాపారావు ఆధ్వర్యంలో 16 జిసిసి కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ముందుగా అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సామయ్య, భద్రాద్రి కొత్తగూడెం డిఎం సామయ్య, జిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకు బార్ అసోసియేషన్ నివాళి

నవతెలంగాణ-దమ్మపేట

ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప మేధావి అయిన రతన్ టాటా మరణం మన భారతదేశానికి తీరనిలోటు అని దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ రతన్ టాటా భౌతికంగా దూరమయినా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దమ్మపేట బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మారం సతీష్‌కుమార్, లక్కినేని నరేంద్రబాబు, ఉడతనేని శ్రీనివాసరావు, న్యాయవాదులు సంజయ్, గొంది మురళీమోహన్, బాలరాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



వలస ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ

నవతెలంగాణ-కరకగూడెం

సేవతోనే మానవ జీవితం అర్థవంతం అవుతుందని మండల ఎస్ఐ రాజేందర్ అభిప్రాయపడ్డారు. గురు వారం 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్' సభ్యులు గ్రామీణ వైద్యులు 'షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన నీలాద్రిపేటలో సుమారు 70 దోమ తెరలను ఎస్ఐ రాజేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజ సేవ చేయడం ద్వార ప్రతీ ఒక్కరూ గొప్ప వ్యక్తులుగా మారే అవకాశం ఉందన్నారు. పేదలకు సేవ చేస్తే వారు చిరకాలం గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం గ్రామస్తులు పఠాన్ యాకుబ్ ఖాన్, ఈసం రాజబాబు, ఫౌండేషన్ సభ్యులు షేక్ వసీం అక్రం, సమీర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ పిల్లల ఔదార్యం

- అభినందించిన ఎస్ఐ రాజ్‌కుమార్

నవతెలంగాణ-పినపాక

పోలీస్‌లే కాదు వారి ఒంటిపై ఉన్న యూనిఫాం కూడ డ్యూటీ చేస్తుందని ఓ సినిమాలో చెప్పినట్లు అక్షరాల అలాంటి ఘటనే ఇక్కడ రుజువు అయింది. కాకపోతే ఇక్కడ డ్యూటీ చేసింది. పోలీసులు కాదు వారి యూనిఫాం కాదు, వారి ఆశయాలను, విలువలను పోలీసుల పిల్లలు పునికి పుచ్చుకున్నారు. వివరాల్లోకి వెళితే ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో వివిధ సమస్యలపై భాదితులు, ప్రజలు స్టేషన్‌కు వస్తుంటారు.అలా వచ్చిన వారిలో ఎవరో తమ పర్స్‌ను పోగొట్టుకున్నారు. అయితే ఆ సమీపంలోనే ఆడుకుంటున్న పోలీస్‌ల పిల్లలకు ఆ పర్స్ దొరకడంతో వెంటనే ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్‌కు అందజేసి, తమ తల్లిదండ్రులు తమకు ఎలాంటి విలువలు విద్య నేర్పుతున్నారో నిరూపించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజకుమార్ పిల్లలను అభినందించారు.

నేడు చండీ యాగం



నవతెలంగాణ-చర్ల

శర్నావరాత్రులలొ దుర్గామాతకు భక్తులు మండల వ్యాప్తంగా విశేష పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం పద్మశాలి బజారులో, మొగలపల్లి అమ్మవార్ల ఆలయంలో, చర్ల ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వార్ల భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండల పరిధిలో మొగలపల్లి కొత్తూరు, మండల కేంద్రంలో పద్మశాలి బజారులో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా చిన్న కీలాద్రి ఆలయంలో నేడు ఉదయం 9:50 నిమిషాలకు మహా చండీ హెూమం నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అన్నదానం

నవతెలంగాణ-చంద్రుగొండ

అయ్యన్నపాలెం గ్రామంలో వడ్డెర కాలనీలో దుర్గమ్మ తల్లి దేవి నవరాత్రుల్లో భాగంగా గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పతల ఏడుకొండలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు బొజ్జనాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కృష్ణవేణి, సాంబ, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

మెగా విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ఆహ్వానం



నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 2.5 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి రావల్సిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆహ్వానం అందజేశారు. గురువారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ అధికారులు, పామాయిల్ సంఘం నాయకులు మండలంలోని గండుగులపల్లిలో తుమ్మలకు ఆహ్వానం అందజేశారు. ఈనెల 12వ తేదీన అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మాణం పూర్తి అయ్యి విజయదశమి రోజున ప్రారంభం అయ్యే కార్యక్రమానికి హాజరుకావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, కొయ్యల అచ్యుతరావు, కెవి.సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ..

సంబురంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా... మళ్ళీ ఏడాదికి తిరిగి రావమ్మా అంటూ మహిళలు గౌరమ్మను భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేర్చారు....తొమ్మిది రోజులు పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి నైవేద్యాలు సమర్పించి ఆటపాటలతో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి.. మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి... ప్రధాన కూడలిలో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి.... ఆటపాటలతో సద్దుల బతుకమ్మను సాగనంపారు. కాగా కే.లక్ష్మీపురం, లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ సంబరాలు సాగుతున్న సమయంలో చిన్న బండి రేవు, సీతానగరం, పర్ణశాల తదితర గ్రామాలలో ఓ మోస్తరు భారీ వర్షం కురవడంతో మహిళలు కొంత నిరాశ చెందారు. ఏది ఏమైనా మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయనే చెప్పవచ్చు.



భద్రాచలం రూరల్ : దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏఎంసీ కాలనీలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర పెద్ద పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను ప్రతి సంవత్సరం దిశా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సమాజంలో ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదగాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం మానవైతిగా వస్తుందని ఆమె స్పష్టం చేశారు. దిశా ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు రక్షణ కోసం అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. జాతీయ అధ్యక్ష కార్యదర్శుల ఆదేశానుసారం దిశా ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తామని పూజల లక్ష్మీ హామీ ఇచ్చారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో వేడుకలు నిర్వహించగా బాగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు.

పినపాక : తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ, పూలనే దేవతలుగా



పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని మణుగూరు ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ రేపాక సాత్విక అన్నారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు దుర్గాభవాని ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రేవంత్, ఎంపీ బంజారా వైద్యురాలు సాహితి, అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సంకీర్తన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కరకగూడెం వైద్యులు మధు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమణ, ఉద్యోగులు బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా



కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో అలరించారు.

అన్నపురెడ్డిపల్లి : దసర సంబరాలను మహిళలు ఎంతో ఉత్సహంగా తీరొక్క పూలతో గత ఎనిమిది రోజులుగా రంరంగు పూలతో బతుకమ్మలు పేర్చుకొని ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండగను చేసుకొని చివరి రోజు 9 వ రోజు కావడంతో మండలంలో మహిళలు కొలాటలతో ఎంతో ఘనంగ నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో గల మెదర్ బజార్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపం దగ్గర చివరి రోజు బతుకమ్మ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మలను ఎక్కువ పూలతో పచ్చికతో పెర్చుకొని వచ్చిన మహిళలుకు పట్టుచీరలు పంపిణీ చేశారు.ప్రత్యేక గెస్ట్ గా పెంట్లం గ్రామానికి చెందిన వసంతీ అహహ్వానించి మహిళలుకు బతుకమ్మ పోటీలు పెట్టినారు. అదేవిధంగా ప్రతి వీధిలో ఒక బతుకమ్మను పెట్టుకొని ఎంతో ఉత్సాహంగా మహిళలు సాంప్రదాయ



నృత్యాలతో స్థానిక పెద్దమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి,శిరీష,సంధ్య,వెంకటలక్ష్మి,రమాదేవి, కంచు వెంకటకుమారి, సానిక నాగమణి, రేష్మ, పూజత, అనూష, భవాని, మౌనిక, నీల, మేఘన, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సదస్సుకు భారీగా రైతులను సమీకరించాలి

- కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

నవతెలంగాణ-అశ్వారావుపేట

పామాయిల్ పరిశ్రమలో అప్రెంటీస్ షిప్ట్ రాష్ట్రానికే వన్నె తెచ్చిన అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారంలో నిర్మించిన 2.5 మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా శనివారం ప్రారంభించనున్నారని అందుకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలసి పరిశీలించారు. అనంతరం ఫ్యాక్టరీ ప్రాంగణంలో నిర్వహించే పామాయిల్ సాగుపై అవగాహన సభ నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా రోజు మంచి శుభదినమని అదే రోజు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభించుకోవటం జిల్లా ప్రజల అదృష్టమని వ్యాఖ్యానించారు. పామాయిల్ సాగులో జిల్లా రాష్ట్రానికే తలమానికం అని ఈ ప్రాంత రైతులు చేసుకున్న అదృష్టంగా భావించాలని చెప్పారు.ఈ కార్యక్రమానికి రైతులు, ఇతర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని



జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులకు సూచన

వ్యవసాయంలో జిల్లా అగ్రభాగాన ఉన్నదని ముఖ్యంగా పామాయిల్ సాగు ఈ ప్రాంతంలో ప్రధాన పంటగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వ్యవసాయ, పామాయిల్‌శాఖ అధికారులతో అన్నారు. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రారంభం కానున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పామాయిల్ సాగులో మెళకువలను రైతులకు అవగాహన కల్పించటం ఎంతైనా అవసరమని ముఖ్యంగా పామాయిల్ సాగులో అంతర పంటగా మునగ, కోకో వంటి పంటలతో పాటు చేపల పెంపకం చేపట్టాలని తెలిపారు. ఈ ప్రాంత రైతులను నూతన పంటలు సాగుచేసే బాధ్యత సంభందిత అధికారులకు ఉందని అన్నారు. రైతులకు ఏ పంటలు సాగు చేస్తే లాభాలతో పాటు వాతావరణ పరిస్థితులను తట్టుకుంటాయో పూర్తిగా వివరించాల్సిన భాద్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫెడ్ పీ అండ్ పీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డివిజనల్ అధికారి ఆకుల బాలకృష్ణ, ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మహేందర్, పాల్వంచ డీఈ నందయ్య, ఏడీ జె.లక్ష్మణ్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి బి.బాబురావు, ఏవో పి.శివరామ్ ప్రసాద్, నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మొగళ్ళపు చెన్నకేశవరావు, బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వెదురు సాగుతో అద్భుతమైన ఆదాయం

రోజురోజుకూ వెదురుకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా వెదురు సాగుతో సుదీర్ఘకాలం పాటు అదనపు ఆదాయం పొందవచ్చని, ఇతర పంటలతో పోలిస్తే వెదురు పెంపకం చాలా సురక్షితమైనది అని, అంతే కాకుండా దీని ద్వారా అద్భుతమైన ఆదాయం కూడా పొందవచ్చని, ఏ సీజన్‌లో అయినా మంచి డిమాండ్ ఉంటుందని కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. గురువారం అశ్వారావుపేట పర్యటనలో



భాగంగా స్థానిక కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విత్తనోత్పత్తి క్షేత్రంలో 9000 బాంబుజాటుల్డా రకం మొక్కలు, 16 వేల బాంబుజా ట్రిక్ట్స్ రకం మొక్కలు మొత్తం 25 వేల వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయి అని, వెదురు పంటను ఒకసారి నాటడం ద్వారా మీరు దాని నుండి బహు వార్షిక లాభాన్ని పొందవచ్చు అన్నారు. దీనికిగాను ఆసక్తి గల రైతులు పట్టాదార్ పాస్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులకు అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో కొబ్బరి విత్తనోత్పత్తి కేంద్రం ఇంచార్జి, ఉద్యాన అధికారి జె.కిషోర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాల పంట

- సాధించిన పోలీస్‌లకు అభినందనలు
- రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలి : ఎస్పీ రోహిత్ రాజు

నవతెలంగాణ-కొత్తగూడెం

వరంగల్‌లో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసులు పలు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన పోలీస్‌లకు ఎస్పీ రోహిత్ రాజు గురువారం అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈనెల 3,4 తేదీల్లో జోనల్ స్థాయి పోటీలు వరంగల్‌లో నిర్వహించారు. భద్రాద్రి జోన్‌లోని నాలుగు జిల్లాలైన వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నుండి వివిధ విభాగాలలో పోటీలకు పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22 పతకాలు సాధించి జోనల్ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. 7 బంగారు పతకాలు, 7 వెండి పతకాలు, 8 కాంస్య పతకాలు సాధించి జిల్లాకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాను రెండో స్థానంలో నిలిపారు. ఈ నెల 8వ



తేదీన పోటీలకు సంభందించి ఫలితాలను విడుదల చేసి విజయం సాధించిన అధికారులు మరియు సిబ్బందికి వరంగల్ సీపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ఇట్టి మెడల్స్‌ను అందజేశారు. జోనల్ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 13వ తేదీ నుండి హైదరాబాదులో జరగబోయే రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు ఎక్కువ పతకాలు సాధించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామీ, కో-ఆర్డినేటర్స్‌గా వ్యవహరించిన క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డిలను ఎస్పీ అభినందించారు.

పతకాలు సాధించిన పోలీసులు....

జోనల్ స్థాయి పోటీల్లో పథకాలు సాధించిన అధికారులు అశ్వారావుపేట సీఐ టి.కరుణాకర్, రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక కాంస్యం పతకం సాధించారు. కొత్తగూడెం 1టౌన్ సీఐ ఎం.కరుణాకర్ ఒక గోల్డ్, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. కొత్తగూడెం 2టౌన్ ఇన్‌స్పెక్టర్ టి.రమేష్ ఒక సిల్వర్, ఒక కాంస్యం కైవసం చేసుకున్నారు. జూలూరుపాడు ఎస్ఐ రాణాప్రతాప్ బంగారు పతకం సాధించారు.చంద్రుగొండ ఎస్ఐ జి.స్వప్న రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఇల్లందు ఎస్ఐ పి.నాగుల్ మీరా ఒక వెండి సాధించారు. డి.శ్రీనివాస్, పిఆర్ఓ ఎస్పీ కార్యాలయం రెండు సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఎస్‌కె.హుస్సేన్ (పీసీ) ఎక్స్‌ప్లోజీవ్ డాగ్ హ్యాండ్లర్ ఒక గోల్డ్ మెడల్ దక్కించుకున్నారు. టి.వెంకటేష్, (పీసి) నార్కోటిక్స్ డాగ్ హ్యాండ్లర్ ఒక గోల్డ్ మెడల్, ఎం.మహేష్, (పీసీ) ట్రాకర్ డాగ్ హ్యాండ్లర్ ఒక గోల్డ్ మెడల్, జి.నరేష్ (పీసీ) రెండు కాంస్యం పతకాలు, ఆర్.ప్రశాంత్ ఒక కాంస్యం, ఎం.బాబురావు ఒక కాంస్యం, కే.నరేందర్ వీడియోగ్రఫీ ఒక కాంస్యం పతకాలు సాధించారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్

నవతెలంగాణ-దుమ్ముగూడెం



దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలు ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ అన్నారు. చిన్న బండిరేవు గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 8వ రోజు దుర్గాదేవి అవతారంలో దర్శనమిస్తున్న కనకదుర్గాదేవి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకుడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు భద్రాచల రామయ్య కండువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండల ప్రజలు పిల్లాపాపలతో సద్దుల బతుకమ్మతో పాటు, దసరా శరన్నవరాత్రులు, విజయదశమి పండుగలు సంతోషాలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్న బండిరవు గ్రామానికి చెందిన వర్మ రాజు అందజేసిన నిత్యావసరాలు, క్వింటా బియ్యంతో సుమారు 500ల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు బిల్లా చంద్రశేఖర్, తంతరపల్లి వెంకటేశ్వరరావు, పిట్ట శ్రీనివాసరావు, కొమ్ము నరేష్, నంద్యాల ప్రవీణ్, బన్నీ జస్వంత్, గోకుల్, సుమంత్, ముత్యాలు, రవి, నిఖిల్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఐశ్వర్య లక్ష్మీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

- నేడు వీరలక్ష్మి అవతారం
- సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మికంగా కొనసాగుతున్నాయి. సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో కొలువై ఉన్న వరలక్ష్మి అమ్మవారు శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు గురువారం ఐశ్వర్య లక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏ కోజామనే లక్ష్మీ తయారమ్మవారికి పంచామృతాలతో అభిషేకించిన ఆలయ అర్చకులు ఐశ్వర్య లక్ష్మి రూపంలో అమ్మవారి అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. తీరొక్క పువ్వుతో కోవెలను ఆధ్యాత్మికంగా అలంకరించగా ఐశ్వర్య లక్ష్మీ అవతరణ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో రోజా ఒక అవతారం లో దశమిస్తున్న అమ్మవారు ఐశ్వర్య లక్ష్మీ రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే సిరి సంపదలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శరన్నవరాత్రులలో భాగంగా మహిళా భక్తులకు ప్రత్యేకంగా సామూహిక కుంకుమ పూజ అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తుండగా రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న మహిళ భక్తులతో పాటు పట్టణంలోని మహిళల సైతం సామూహిక కుంకుమ పూజల పాల్గొని పారాయణం పట్టించారు. నేడు వీరలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇయ్యనున్నారు.



ఇండస్ట్రియల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఇంటి ఇండస్ట్రియల్ ఏరియాలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా ఇండస్ట్రీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించవచ్చు

- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

నవతెలంగాణ-మణుగూరు



సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సునాయాసంగా సాధించవచ్చు అని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. మణుగూరు ఏరియ జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో గురువారం ఏరియా వర్క్ షాప్‌లో ఉజ్వల సింగరేణి- ఉద్యోగుల పాత్ర అవగాహన కార్యక్రమం నిర్వహించి సింగరేణియులకు, ఒప్పంద కార్మికులకు ఆత్మీయ సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారులు సింగరేణియులకు ఇచ్చిన సందేశాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులందరికి తమ బాధ్యత పట్ల మరింత స్ఫూర్తి పెంచి సంస్థ పురోభివృద్ధికి చురుకైన పాత్ర పోషిస్తూ 2024-25 వార్షిక లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా సమిష్టి కృషితో, రక్షణతో ఛేదించి మరో కొత్త రికార్డుకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, డిజిఎం(పర్సనల్) ఎస్.రమేశ్, డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధ, డిజిఎం(స్టోర్స్) రామకృష్ణ, డివైఎస్ఈ(ఐఈడి) శ్రీనివాసు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ, అణిచి వేతలపై గళమెత్తిన వీరుడు చేగువేరా

నవతెలంగాణ-ఇల్లందు



క్యూబాలో అతిపిన్న వయసులో డాక్టరుగా సేవలందిచవల్సిన చేగువేరా విప్లవ బాట పట్టరాని, దోపిడీ, అణిచి వేతలకు వ్యతిరేకంగా గళమెత్తిన వీరుడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. స్థానిక దేవులపల్లి యాకయ్య నగర్, స్టేషన్ బస్తిలలో చేగువేరా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్‌రావు, వాసం రాము, దారవత్ రాందాస్, వాసం మాధవి, ఫూల్ కుమారి, పల్లి సుజాత, గడ్డం వెంకన్న, హసీనా, సంతోష, కమల, యాకూబ్ పాషా, కోటమ్మ, నీలరాణి, ఈశ్వర్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్, క్లీనర్ల సమ్మె నోటీసులు

నవతెలంగాణ-టేకులపల్లి

లారీ టిప్పర్ల డ్రైవర్ల వేతనాలు పెంచాలని, టిప్పర్ల ఓనర్లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన స్పందించనందున తెలంగాణ ప్రోగ్రెస్ యు ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నట్లు టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్‌కు సమ్మె గురించి వివరించి వినతి పత్రం అందజేసినట్లు నాయకులు గురువారం తెలిపారు. అనంతరం టిప్పర్ డ్రైవర్లతో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలెం వెంకన్న, ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జరుపుల సుందర్‌లు మాట్లాడారు. ఎనిమిది నెలల నుండి టిప్పర్ డ్రైవర్, క్లీనర్ లా వేతనాలు పెంచాలని, టిప్పర్ ఓనర్లకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడం లేదని, గత నెల 27న టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిత్య నరసింహారావు , కార్యదర్శి వెంకట్‌లకు సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ, నేటి వరకు ఎలాంటి సమాధానం ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్చలతో వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కమిటీ కార్యదర్శి గుగులోతు మదార్, జాటోత్ రవీందర్ ,బానోత్ అశోక్, తేజావత్ రాహుల్,అజ్మీర శంకర్, గుగులోతు రంజిత్, కె. సురేష్, రాజశేఖర్ రెడ్డి, రాజేష్, పవన్, రమేష్, శ్యామ్, సాయి, లిటిల్, ఎన్వీఆర్ తదితరులు పాల్గొన్నారు.



తండ్రికల నిజం చేసిన కూతురు

నవతెలంగాణ-మణుగూరు

ప్రభుత్వ ఉద్యోగం తన కూతురు పొందాలని కలగన్న తండ్రి కలను తన కుమార్తె హరిత నిజం చేశారు. మండల కేంద్రానికి చెందిన మారబోయిన లింగయ్య యాదవ్ ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్నారు. తన తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనే లక్ష్యంతో చదువుకున్న లింగయ్య డీఎస్సీ సాధించలేకపోయారు. చివరికి ఎల్ఐసి ఏజెంట్‌గా మిగిలిపోయారు. కానీ తండ్రి కలను కుమార్తె హరిత నిజం చేశారు. ఎస్‌జిటి కోసం సిద్ధమైన హరిత 43వ ర్యాంక్ సాధించి ఎస్‌జీటీగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి సమక్షంలో అన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఉండేటి ఆనంద్ చేతుల మీదుగా నియమకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలో పలువురు మేధావులు, ఉపాధ్యాయులు తదితరులు హరితను ప్రశంసించారు.

చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

నవతెలంగాణ-కొత్తగూడెం

చిరువ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న పెదలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా కోరారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియాలో సన టీ స్టాల్, పాన్ షాపును గురువారం అయన ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చాలామంది యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికి సరైన ఉద్యోగం రాకపోవడంతో స్వయం ఉపాధివైపు మొగ్గు చూపుతున్నారని, ఇలాంటి వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలన్నారు. వంద శాతం సబ్సిడీ రుణాలను, షాపుల సామాగ్రిని అందించాలని కోరారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, ధర్మరాజు, మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకటేశ్వర్లు, యూసుఫ్, నాయకులు అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివశక్తి యూత్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మెచ్చాను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్‌లో అమ్మవారిని దర్శించుకొని అన్నసమారాధన కార్యక్రమాన్ని మెచ్చా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, పసుమర్తి విశ్వేశ్వరరావు, భూక్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ-సుజాతనగర్



మండల పరిధిలోని సింగభూపాలెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు గురువారం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో ప్రజా సమస్యలపై పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని వీటికి ఆకర్షితులైన వారు పార్టీలో చేరారని అన్నారు. వీరికి ఎటువంటి సమస్యలు ఎదురైనా పార్టీ తరపున అండగా ఉంటామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో పగడాల లక్ష్మణ్, పగడాల సర్వయ, పగడాల కృష్ణారావు, ధూపాటి నర్సింహారావు, మాణిక్యం, లక్ష్మి కాంతయ్య, రాగ సర్వయ, రాగ నర్సింహారావు తదితరులు ఉన్నారు.

మార్క్స్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నేత పీ.సోమయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం

మానవ జాతిని దోపిడినుండి విముక్తిచేయగల కమ్యూనిస్టు సిద్ధాంతం సృష్టించి ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్ జీవిత చరిత్రను ప్రతి కమ్యూనిస్టు తప్పనిసరిగా అధ్యయనం చేయాలని సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెంలో మార్క్సిస్టు స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో మార్క్స్ జీతచరిత్రపై జరిపిన స్టడీ సర్కిల్‌లో సోమయ్య మాట్లాడారు. 1818లో జన్మించిన మార్క్స్ 65 సంవత్సరాల పాటు జీవించి 1883లో మరణించారని తన జీవితకాలంలో సుమారు 45 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రూపొందించడం, అప్పటికే అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలుగా ఉన్న జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాల్లో జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలను సమన్వయ పరచడం, వాటికి మార్గదర్శకత్వం వహించటం, పోరాటాలను రూపొందించడం వంటి వాటిలో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. శ్రమకి పెట్టుబడికి ఉన్న వైరుధ్యాన్ని బయటపెట్టి పెట్టుబడిదారులు లాభాలు కూడగట్టుకోవడం కోసం మానవ శ్రమను ఎలా దోపిడీ చేస్తున్నారు. అనేవాస్తవాన్ని, అదనపు విలువని ఎలా కొల్లగొడుతున్నారో మార్క్స్ పెట్టుబడి గ్రంథం ద్వారా ప్రపంచానికి వివరించారు. తద్వారా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ దోపిడీ రూపాలను సమాజానికి అర్థమయ్యేటట్టు వివరించిన గొప్ప తత్వవేత్త మార్క్స్ అని పేర్కొన్నారు. నేడు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలు తలెత్తి ఆర్థిక,



రాజకీయ అసమానతలు చెలరేగుతున్న తరుణంలో మార్క్స్ రూపొందించిన కమ్యూనిస్టు సిద్ధాంతమే ప్రత్యామ్నాయం అనే పరిస్థితి నేడు ప్రపంచవ్యాప్తంగా వచ్చిందన్నారు. తన కోసం తాను అనేది కాకుండా మార్క్స్, జెన్నీ, ఎంగెల్స్ తమ జీవితాలను ప్రపంచం కోసం అంకితం చేశారని అందుకే వారు ప్రపంచ పౌరులుగా, అంతర్జాతీయ కమ్యూనిస్టు యోధులుగా కీర్తించబడ్డారని పేర్కొన్నారు. మార్క్స్ జీవితాన్ని అధ్యయనం చేసి ఆయన జీవితంలోని అనేక అంశాలను నేటి తరం కమ్యూనిస్టు కార్యకర్తలు, సమాజ మార్పు కోసం ఆలోచించే, పని చేసే అభ్యుదయ వాదులు తప్పనిసరిగా అధ్యయనం చేయాలని పిలుపు నిచ్చారు. మార్క్సిస్టు స్టడీ సర్కిల్‌కు స్టడీ సర్కిల్ కన్వీనర్ ఏజే.రమేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సభ్యులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్ నాయకులు నందిపాటి రమేష్, వీరభద్రం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం రామచంద్రపురం గ్రామంలో అమరజీ సీతారాం ఏచూరి నగర్‌లో రామచంద్రపురం 7వ శాఖ మహాసభ కారం నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర



వస్తువుల ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొడుతూ ప్రజా పాలన అంటూ ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ, మనదేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు ఏమాత్రం తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు కోట్లాది రూపాయలు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా వాటి ఊసే ఎత్తకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రగులపల్లి జీపీ మాజీ సర్పంచ్ పాండ్రు అచ్చిరాజు, కారం బాబు, కారం కనక, ఇర్పా మల్లూరు, సోంది నాగేశ్వరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వేతనాలు ఇప్పించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు : సీఐటీయూ

నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పండుగ పూట పస్తులు లేకుండా వేతనాలు ఇప్పించాలని సీఐటీయూ ఇటీవల యాజమాన్యాన్ని కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన యజమాన్యం వేతనాలు, బోనస్‌లు చెల్లించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో సీఐటీయూ మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పద్ధతులలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి ముఖ్యంగా సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు నెల చివరలో వేతనాలు ఇస్తున్నారు. ఈ సమస్యపై ఆర్ఎల్సి వద్ద 6నెలలుగా సీఐటీయూ కేసు వేసినా గత నెల వేతనం 30వ తేదీన వేశారు. ఈ అంశం పై సీఐటీయూ ప్రతినెల జీఎంను కలిసి వినతి పత్రాలను ఇచ్చామని అయినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. పండుగ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికుల,సెక్యూరిటీ గార్డుల వేతనాలు పండుగ ముందు ఇవ్వాలని జీఎంని కలసి విజ్ఞప్తి చేశామన్నారు. ప్రతీ నెలా ఇదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇచ్చారు. అదే విధంగా సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, సుల్తానా, మరియా, వెంకటమ్మ నాగరాజు, మహమూద్ లక్ష్మణ్ రాము తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే ఆయిల్ పామ్‌కు మహర్దశ

- నాటి కేటాయింపే నేడు ప్రారంభించబోయే పవర్ ప్లాంట్
- అధికారం కాదు అభివృద్ధి శాశ్వతం
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-అశ్వారావుపేట

తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వం ఏర్పడిన ప్రభుత్వ హయాంలోనే ఆయిల్ ఫాం సాగుకు మహర్దశ వచ్చిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేటలోని ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫాం పరిశ్రమను, అందులో నూతనంగా నిర్మించి శనివారం ప్రారంభించబోయే 2.5 మెగా వాట్ ఉత్పత్తి కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌కు అశ్వారావుపేట నియోజకవర్గం అంటే అమితమైన అభిమానం అని, అభివృద్ధి కోసం ఏది అడిగినా కాదనకుండా తన హయాంలో మంజూరు చేశారని తెలిపారు. శనివారం ప్రారంభించబోయే 2.5 మెగా వాట్ పవర్ ప్లాంట్ పనులకు 19 జూన్ 2023 న రూ.36 కోట్లతో నాటి ఆయిల్ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామక్రిష్ణారెడ్డితో శ్రీకారం చుట్టింది నేనేనని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని, అధికారం ఎవరికైనా తాత్కాలికమేనని కాని అధికారం ఉండగా చేసిన అభివృద్ధి శాస్వతంగా ఉంటుందని అతెలిపారు. అదే సమయానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశ్రమకు రావడంతో ఆయనతో మర్యాదపూర్వకంగా మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, తాళం సూరి బాబు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోహన్, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, భూక్యా రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగులు ఆదర్శంగా ఉండాలి

నవతెలంగాణ-మణుగూరు

జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులకు ఆదర్శంగా ఉండాలని టీబీజీకేస్ నాయకులు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఏరియా పురోభివృద్ధిలో పరోక్షంగా భాగస్వామ్యం వహిస్తున్న జియం అఫీస్ ఉద్యోగుల సమయ వేళల మార్పును యాజమాన్యం నిర్లక్ష్యం గురిచేస్తుందని, ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని అన్నారు. కార్యాలయ ఉద్యోగులను సమన్వయం చేసి సమయ వేళలో మార్పులు తెచ్చే భాధ్యత యాజమాన్యంపైనే ఉందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న జియం కార్యాలయాలు, కార్పోరేట్ అఫీస్ బోజన సమయ వేళలు ఉద్యోగులను ఉత్తేజ పరిచే విధంగా ఉంటే మణుగూరు ఏరియా జియం కార్యాలయంలో బోజన సమయ వేళలు ఉద్యోగులను నిరాశ నిస్పృహలకు గురి చేసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. పేడే, పిహెచ్‌డిలు లేనప్పటికీ సంస్థ ప్రగతి కోసమే అంకితభావంతో పని చెసే జియం కార్యాలయ ఉద్యోగుల సమయవేళలో మార్పుపై జియం పునరాలోచన చేయాలన్నారు. ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వారికి ఆమోద యోగ్యమైన సమయం కేటాయించి ఆ సమయ మార్పు సంస్థ ప్రగతికి మరింత దోహదపడే విధంగా అలోచన చేయాలన్నారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం..

- ఎస్సై విజయలక్ష్మి
- ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



గంజాయి వంటి మత్తు పదార్థాలను నిర్మూలించి ఆడపిల్లలను సమాజంలో స్వేచ్ఛగా ఎదగనివ్వాలని భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒకటో వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోవటమే కాక ఆడపిల్లలపై అగత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల రక్షణ కొరకు అనేక చట్టాలు రూపొందించబడ్డాయిఅని వాటిని సద్వినియోగం చేసుకొని ఆడపిల్లలు స్వేచ్ఛగా జీవించాలని కోరారు.

ఐద్వా రాష్ట్ర మహాసభల జయప్రదాన్ని కోరుతూ బతుకమ్మ సంబరాలు

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డీ. సీతలక్ష్మి

ఈనెల 20, 21వ తేదీలల్లో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న రాష్ట్ర మహాసభల విజయవంతం కోరుతూ భద్రాచలం పట్టణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి తెలిపారు. ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్ధం... ఎదగనిద్దాం అనే నినాదంతో గత పది సంవత్సరాలుగా ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల రూపొందించుకోబోతున్నామని ఆమె తెలిపారు. రోజురోజుకి పెరిగిపోతున్న నిత్యవసర ధరలతో సామాన్యుడు ఇంటిలో దసరా పండుగ వాతావరణ కనబడటం లేదని సీతాలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం బతుకమ్మ పేరు ఇచ్చిన మహిళలకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు ప్రధానంణ చేయగా స్థానిక యువతులతో కలిసి పట్టణ ఎస్సై విజయలక్ష్మి ఆడి పాడి యువతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ఐదవ పట్టణ కమిటీ సభ్యురాలు సుధా అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నాదెండ్ల లీలావతి, ఏజై గౌతమి, మచ్చా రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, స్థానిక ఐద్వా సభ్యులు కుమారి, గంగ భవాని, సంధ్య, సిఐటియు నాయకులు ఎంబి. నర్సారెడ్డి గడ్డం స్వామి, బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-అశ్వపల్లి



మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం విద్యార్థులు కలిసి ఘనంగా నిర్వహించారు. 2013-14 విద్యా సంవత్సరంలో మర్కోడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి కలిసి చదువుకున్నారు. కలిసి చదివి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో.. ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న రోజుల్లో తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముప్పారపు రాము, కాసబోయిన ఉదయ్, ముప్పిడి విజయ్, చామకూరి అరవింద్, కుర్ర శ్రీనాథ్, కీసరి అశోక్, పోతురాజుల సత్యనారాయణ, దొడ్డి సందీప్, కోతి ప్రవళిక, అనిత, కవిత, షేక్ రేష్మ పాల్గొన్నారు.

అంకంపాలెం సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శిగా పెనుబల్లి నానారావు

నవతెలంగాణ-దమ్మపేట

సీపీఐ(ఎం) అంకంపాలెం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా పెనుబల్లి నానారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని సీపీఐ(ఎం) అంకంపాలెం గ్రామ శాఖ మహాసభ గురువారం నానారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అంకంపాలెం ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం శాఖ మహాసభలో సీతారాం ఏచూరి చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు తదితరులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మొత్తం తుంగలో తొక్కి పాలన సాగిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని లేనియెడల ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ శాఖ మహాసభలో కొరసా పుల్లారావు, ఎర్రప్ప



భుజంగరావు, కోరం లక్ష్మణరావు కన్నారావు, గంగులు, చంద్రమ్మ, పార్వతమ్మ, వెంకటమ్మ, మహాలక్ష్మి, నాగేశ్వరరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

- మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్

నవతెలంగాణ-బూర్గంపాడు



మండల కేంద్రంలోని గౌతమిపురం కాలనికి చెందిన నిరుపేద పున్నమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గురువారం విషయం తెలుసుకున్న బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆమె కుటుంబానికి రూ.4వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో చేయూత ట్రస్ట్ సభ్యుడు రిటైర్డ్ ఏఎస్ఐ సత్యనారాయణ మూడు వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఆర్థిక సహాయాన్ని అందించిన వారికి పున్నమ్మ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ చైర్మెన్ కె.నాగిరెడ్డి, సెక్రటరీ జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, సభ్యులు బీజ్జం వెంకట రామిరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-మణుగూరు



ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో అదనపు కాంట్రాక్ట్ కార్మికులుగా సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గురువారం జిఎం కార్యాలయం వద్ద సామాజిక సేవకులు కర్నె బాబూరావు కాంట్రాక్టర్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ ఓసి గనుల బ్లాస్టింగ్ మెటీరియల్ మిక్సింగ్ ట్రాన్స్ పోర్ట్, బ్లాస్టింగ్ నిర్వహణ పనులకు సంబంధించి ప్రస్తుతం ఉన్నవారు. తోపాటు టన్నేజి పెరిగితే మరి కొంతమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని, తరువాయి ఉపాధి అవకాశాలు సుప్రీంకోర్టు తీర్పు మరియు నిర్వాసితుల హక్కుల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కోసం భూములు కోల్పోయినటువంటి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాల్సి ఉంటుందని దయచేసి ఆ దిశగా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు.

లేళ్ల వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-జూలూరుపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు గురువారం మండల కేంద్రం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, జిల్లా యువజన నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు), అల్లాడి లింగారావు, వందనపు సత్యనారాయణ, ముత్తినేని గోపి, పాతర్లపాటి సతీష్, కొక్కుల వెంకన్న, మిరియాల కిరణ్ కుమార్, మెంతులు కష్ణ, నర్వనేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు పార్టీ ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

మానసిక దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియిడ్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రావు పోలేపల్లిలోని మదర్ థిరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సంధర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు సరైన సౌఖర్యాలు అందించాలని, వారికి సకాలంలో మందులను వాడి వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఆశ్రమ నిర్వాహకులదే అని అన్నారు. మానసిక వికలాంగుల హక్కులను కాపాడానికి న్యాయ సేవాధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లిబోయిన వలరాజు, ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ చార్మిల్ రోస్ పాల్గొన్నారు.

టేకులపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నవ తెలంగాణ- టేకులపల్లి



ఆకేసి, ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాములై సందమామ.. చూడ జాములై సందమామ.. శివుడు రాకపై సందమామ.. తెలంగాణ ప్రత్యేక పండుగైనా బతుకమ్మ పండుగ వేడుకలు గురువారం టేకులపల్లి మండల వ్యాప్తంగా పరిసర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చి బస్టాండ్ సెంటర్, బొడ్రాయి సెంటర్, బోడురోడ్ సెంటర్ ల నుంచి మండల కేంద్రమైన టేకులపల్లి లోని శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్ద, బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఇనుప మోరి వాగు కాస్త పూల వాగుగా మారింది. ఈసారి వేడుకల్లో నృత్యాలు, మహిళా కళాకారునిల కోలాటం ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులు కోలాటం ఆటలతో కాసేపు సందడి చేశారు. పోలీస్ సిబ్బంది, సింగరేణి అధికారులతో పాటు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకల్లో జోష్ నింపారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దిగ్గజ పారిశ్రామిక వేత్తకి ఘన నివాళి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

విలువలతో కూడిన వ్యాపారవేత్తగా దేశం మొత్తం అభిమానించే పద్మవిభూషణ్ రతన్ టాటా మృతి పట్ల జేడీ ఫౌండేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సెంటర్ నందు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ చైర్మన్ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశం ఒక లెజెండ్ ని కోల్పోయిందని, వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఫౌండేషన్ కన్వీనర్ మురళీ మోహన్ మాట్లాడుతూ దేశానికి రతన్ టాటా చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు హన్సి, కడాలి నాగరాజు, యూసుఫ్.మియా, భద్రాచలం ప్రముఖులు ముని కేశవరావు, అకోజు సునీల్, కోల రాజు, విశ్వనాథం, అయినాల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

ఐద్వా రాష్ట్ర 4 మహాసభలు విజయవంతం చేయాలని ఐద్వా పట్టణ కార్యదర్శి సందకూరి లక్ష్మి అన్నారు. మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె కొత్తగూడెం రైటర్స్ బస్తీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకూడదన్నారు. ప్రతి మహిళ ఒక రాజకీయ వెత్తగా ఎదగాలన్నారు. సమాజంలో మహిళ బాగుంటేనే ఆ సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈనెల 21,22, 23 తేదీలలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగే రాష్ట్ర మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు శ్యామల, రమ, విజయలక్ష్మీ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియాలో విందుల పేరుతో సింగరేణి సొమ్ము వృథా చేయొద్దు : సీఐటీయూ

నవతెలంగాణ-కొత్తగూడెం

దసరా పండుగ సందర్భంగా సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో మైన్స్, డిపార్ట్మెంటులలో విందు భోజనాలు ఏర్పాటు చేయాలని కార్మిక కుటుంబాలలో సంతోషాన్ని చూడాలని మంచి ఉద్దేశంతో అన్ని ఏరియా జీఎంలకు ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ తెలిపారు. యాజమాన్యం మంచి ఉద్దేశంతో చేసిన ఈ కార్యక్రమానికి కార్మిక కుటుంబాలలో సంస్థ పై చులకన భావం ఏర్పడుతుందని దీనివల్ల సంస్థ అవమానం ఎదుర్కోనే పరిస్థితి ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ సొమ్ము వృథా కాకుండా రూ.1కోటి ఖర్చుతో అనేక అనుమానాలు, అవమానాలు కోరి తెచ్చుకున్నట్లు అవుతుందని సూచించారు. సింగరేణి యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ పై పునరాలోచించి కార్మిక కుటుంబాలకు చేరువ కావాలంటే ప్రతి కుటుంబంలో సంతోషాన్ని చూడాలనుకుంటే ప్రతి ఉద్యోగికి దసరా పండుగ సందర్భంగా కేజీ స్వీట్ బాక్స్ అందజేసి కార్మిక కుటుంబాల మన్నలను పొందాలన్నారు. దీనికి నిదర్శనం "ఒకే కుటుంబం...ఒకే లక్ష్యం... ఒకే గమ్యం" దీనికి చేరువతుందని అని అన్నారు. దసరా పండుగ సందర్భంగా కార్మికు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేయాలని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కొత్తగూడెం

బతుకమ్మ.. దసరా పండుగ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించి, వారికి నూతన వస్త్రాలు అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు కూలీ లైన్లో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్‌కు వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వై.ఇందిర దంపతులు మున్సిపల్ వర్కర్స్‌ను వారి ఇంటికి ఆహ్వానించారు. కార్మికులకు బట్టలను పెట్టి, పండగ రోజు ఖర్చుకు ఆర్థిక సహాయాన్ని అందించి మున్సిపల్ కార్మికులకు, వార్డ్ ప్రజలకు పెద్దలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టేకులపల్లిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

నవతెలంగాణ- టేకులపల్లి



మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా పర్యటించారు. మండలంలో పాడి పరిశ్రమతో పాటు, మునగ సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్న లక్ష్యంతో పర్యటించి, రైతులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా తొమ్మిదోమైలుతండా పంచాయతీ తంగెళ్లకండా గ్రామంలో మొక్కజొన్న సాగును పరిశీలించి, రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం బేతంపూడి పంచాయతీలో పర్యటించి పాడి పరిశ్రమ, చేపల చెరువు నిర్వహిస్తున్న బేతంపూడికి చెందిన రైతు అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు మునగ సాగుకు రైతులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్పత్తితో పాటు ఆదాయం కూడా వస్తుందని సూచించారు. జిల్లాలో లక్ష 50 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్ రావు, మండల వ్యవసాయాధికారి అన్నపూర్ణ, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, ఏఈవో రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

పాటలు పాడి...ఆడిన ఆడబిడ్డలు..

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు గురువారం సాయంత్రం అట్టహాసంగా నిర్వహించనున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండగను కొత్తగూడెం పట్టణంలో తొమ్మిది రోజులపాటు కనుల పండుగగా జరుపుకున్నారు. మహిళలు రోజుకో తీరుగా బతుకమ్మను ఆడారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేస్తారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. పోయిరావమ్మ...పోయిరా అంటు పాటలు పాడుతూ బతుకమ్మను సాగ నంపారు. జిల్లాలో పల్లె ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో ధనిక,పేద తారతమ్యం, పేద, ధనిక తేడాలేకుండా ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన తర్వాత అందరూ ఒక దగ్గర చేరి గౌరమ్మకు పూజ చేశారు. పాటలు పాడారు. చివరి రోజు రాత్రి ఆడపడుచులంతా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఊరేగింపుగా సమీపంలోని చెరువులు, వాగులు, కుంటల వద్దకు చేరుకొని వెళ్లిరా బతుకమ్మ అంటు ఆట పాటలతో మహిళలు అమ్మవారిని కొలుచుకొని సాగనంపారు.



సింగరేణిలో....

కొత్తగూడెం ఏరియాలో ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎం.షాలేం రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు, సింగరేణి కార్మిక సంఘ నాయకులకు, మహిళలకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సతీమణి జి.మధురవాణి శాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు పాల్గొన్నారు.

తీరొక్క పూలతో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-ఆళ్లపల్లి

సద్దుల బతుకమ్మ వేడుకలు మండల కేంద్రంతో పాటు అనంతోగు, మర్కోడు, తదితర గ్రామాల్లో ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రకరకాల పూలతో మహిళలు బతుకమ్మలను పేర్చారు. గౌరమ్మకు నువ్వులు, పెసర్లు, వేరుశనగలు, బియ్యంతో చేసిన సత్తు పిండి, పెరుగన్నం, పులిహోరాలను భక్తి శ్రద్ధలతో ఒక్క పొద్దు ఉండి అమ్మవారికి సమర్పించారు. మహిళలంతా ఆడి, పాడిన తర్వాత బతుకమ్మను సమీపంలోని కిన్నెరసాని, జల్లేరు వాగులు, కాలువలు, చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు. దీనికి ముందు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఘాట్ల వద్ద లైట్లను ఏర్పాటు చేశారు. అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మ ఆట పాటలు



వివిధ గ్రామాల్లో తిలకించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం రామనర్సయ్య, పడిగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్, ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, తాళ్లపల్లి రామ్మూర్తి, అనుమోల వెంకటేశ్వర్లు (మర్కోడు), బూరుగడ్డ రాములు, అక్షర సమిధ వ్యవస్థాపకుడు వూకె కిశోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ముదిగొండ

బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలని, మతోన్మాద బిజెపికి ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడే సత్తా కమ్యూనిస్టులకు ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో యంద్రపల్లి రవికుమార్ అధ్యక్షతన గురువారం పార్టీ మండల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన మిత్రులను తృప్తి పరచటం కొరకు ఇతర రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. ప్రజల మధ్య అంతరాలు పెంచి మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కార్పొరేట్లకు తాయిలాలు ఇస్తూ, ప్రజలపై భారాలు మోపుతుందని ఆయన విమర్శించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశంలో హిందుత్వాన్ని పెంచి పోసే విధంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల, బాధలు ఉన్నంతవరకు ఎర్రజెండా ఎగురుతూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 18న అమ్మపేటలో జరిగే మండల 18వ మహాసభను



జయప్రదం చేయాలని నున్నా నాగేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, కోలేటి ఉపేందర్, కందిమల్ల తిరుపతి, మరికంటి వెంకన్న, చెన్ను అంజయ్య, పంద్రకోల రాంబాబు, రాయల శ్రీనివాసరావు, మందరపు పద్మావతి, పయ్యావుల ప్రభావతి, కొలేటి అరుణ, పోలూరి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

మండల వైద్యాధికారి వేముల స్రవంతి

నవతెలంగాణ - బోనకల్

మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి వేముల స్రవంతి ప్రజలను కోరారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు మానసిక రోగులకు అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఓపీ నందు మానసిక రుగ్మతల కొరకు స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారిని ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేసి వారికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా టెలి మానస్ -14416 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ ఏఎన్ఎం శివరాణి పలువురు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గోవిందాపురం, ఆళ్లపాడు, చిరునోముల, జానకిపురం గ్రామాలలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ పెద్దినేని శ్రీనివాసరావు ఎం ఎల్ హెచ్ పి కావ్య సింధు ప్రియాంక సాయి లక్ష్మి ఏఎన్ఎం మేరీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది రతన్ టాటా

మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి

దిగ్గజ పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాది రతన్ టాటా మతి దేశానికి తీరని లోటు అని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు . భారతదేశ పారిశ్రామిక రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని, సామాజిక సేవలోనూ ఆయనే యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, మానవతామూర్తులకు స్ఫూర్తిగా నిలిచారని అభిప్రాయపడ్డారు. పేద, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కషి అమూల్యమని, ఆయనకు ఉన్న నిబద్ధత భారతీయ యువతకు ఓ పాఠమని పేర్కొన్నారు.

బిల్డింగ్ వర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కారేపల్లి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు ఉండం సూర్యనారాయణ-సుగుణ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు డిమాండ్ చేశారు. గుట్టకిందిగుంపులో మృతుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, ఉండం కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఉండం ఈశ్వరమ్మ, చేల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలి : ఎంఏఓ

నవతెలంగాణ-బోనకల్

ధాన్యం కొనుగోలుకు అవసరమైన స్థానాలను వెంటనే గుర్తించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొండూరు విజయభాస్కర్‌రెడ్డి, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ సహకార సంఘాల సీఈఓ లను కోరారు. మండల కేంద్రంలో రైతు వేదిక నందు వానకాలం వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి సహకార సంఘాల కార్యదర్శులకు, ఐకేపీ సెంటర్ ఇంచార్జ్‌లకు ధాన్యం కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ మిట్టపల్లి రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని నాగసాయి, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేకు హుస్సేన్ సాహెబ్, బంధం రజిత, బద్దుల కార్తీక్, వివిధ సహకార సంఘాల సీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థిని శ్రీ హర్షితకు ఆర్థికసాయం

నవతెలంగాణ-వైరా



వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దేపూడి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థిని పానెం శ్రీహర్షిత మెడిసిన్ సీటు సాధించింది. తాత అమ్మమ్మ కొనకంచి జోజి, ప్రకాశమ్మల సంరక్షణలో పెరుగుతూ పట్టుదలతో చదువుతూ పానెం శ్రీహర్షితకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కళాశాల హాస్టల్ ఫీజుతో పాటు ఇతర ఖర్చుల నిమిత్తం డబ్బు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా పట్టణానికి చెందిన అయిలూరి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమార్తె శీలం కిరణ్మయి (యుఎస్ఏ) రూ.10వేలు అయిలూరి జగన్మోహన్ రెడ్డి ద్వారా గురువారం అందజేశారు. వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్ ఆధ్వర్యంలో పానెం శ్రీహర్షితను శాలువాతో సత్కరించి అనంతరం బొర్రా యూత్ సభ్యులు 22,500/- మొత్తం కలిపి రూ.32,500 అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్‌లి, మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు ఎస్కే రహీం, నాళ్ళ రమేష్, ఊరుకొండ శ్రీను, జాలాది రామకృష్ణ, ముత్యాల కోటి, నంద్రు నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, గుగులోత్ వెంకట్, మోరు శ్రీకాంత్, గరిడేపల్లి సాయి కిరణ్, దంతాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేటలో ఆర్‌కే యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

ఉప్పు భాస్కర్‌ను పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ- ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త ఉప్పు భాస్కర్ పెద్ద కుమారుడు నాగప్రణీత్ అకాల దుర్మరణం చెందిన విషయం విదితమే. సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్ భాస్కర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు మంకెన దామోదర్, మందరపు వెంకన్న, పయ్యావుల ప్రభావతి, పయ్యావుల రామనాథం, బట్టు రాజు, ఇరుకు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన దొడ్డపునేని సత్యనారాయణ ఇటీవల మృతిచెందారు. గురువారం దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, రాము, ఆలకుంట నరసింహారావు, భాగం ప్రభాకర్ చౌదరి, గ్రామ నాయకులు పాల్గొన్నారు

సామూహిక చండీ హెూమం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నందు శ్రీదేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఎనిమిదవ రోజు నిత్య పూజ కార్యక్రమములు, దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో అంగరంగ వైభోవపేతంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తుల చేత సామూహిక చండీ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు మహా అన్న ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, ముఖ్య అర్చకులు మురళీ మోహన్ శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం వద్ద బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని బీమవరం గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రం వద్ద ఐసిడిఎస్ సూపర్వైజర్ టి.సరిత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు, ఆటల పోటీలు గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలాడారు. కిషోర బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చిన్నారులకు 1098 మరియు 181 హెల్ప్ లైన్స్ నెంబర్లపై అవగాహన కార్యక్రమం సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. చెడు స్పర్శ, మంచి స్పర్శలపై, బాల్య వివాహాలు, రక్తహీనత, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. దసరా పండుగ సందర్భంగా తల్లులకు, బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మాధవి, ఆశ కార్యకర్తలు, చిన్నారులు, తల్లి దండ్రులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-సత్తుపల్లి

గౌరిగూడెం 33/11కేవీ ఫీడర్‌కు మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు సత్తుపల్లి పట్టణ విద్యుత్తుశాఖ ఏఈఈ ఉబ్బన శరత్‌బాబు తెలిపారు. దీంతో కొత్తూరు, రేజర్ల, గౌరిగూడెం ప్రాంతాలతో పాటు సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ ఫీడరు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. అలాగే సదాశివునిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని నారాయణపురం, తుంబూరు, సదాశివునిపాలెం, సిద్ధారం ఫీడర్లకు విద్యుత్తు సరఫరా ఉండదని, అలాగే తుంబూరు అగ్రికల్చర్ ఫీడర్‌కు కూడా పైన తెలిపిన సమయాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నామన్నారు. ఈ అసౌకర్యానికి ఆయా ప్రాంతాలకు చెందిన విద్యుత్తు వినియోగదారులు సహకరించాల్సిందిగా ఏఈఈ శరత్‌బాబు కోరారు.

పలు కుటుంబాలకు రాయల పరామర్శ

నవతెలంగాణ-నేలకొండపల్లి

నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు వాళ్ళ దుర్గ ప్రసాదులు గురువారం పరామర్శించారు. మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన పసుపులేటి వెంకమ్మ కుటుంబాన్ని, మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వడ్డే లక్ష్మయ్య కుటుంబాన్ని వారు పరామర్శించారు. మరణించిన వారి చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలంలోని మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్యను పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రీ పోతుల అంజని, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయినవేణు, కొత్తపల్లి సుబ్బయ్య, వడ్డే జగన్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ - బోనకల్

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా అర్హులైన పేదలను ఎంపిక చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు అధికారులను కోరారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ మిట్టపల్లి రవికుమార్, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని తహసీల్దార్ కార్యాలయ యుడిసి బొడ్డుపల్లి ఉపేందరరావులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ సహయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి పూర్ణచంద్రరావు, యంగల పెద్ద రమేష్, తోటపల్లి ఆనందరావు పాల్గొన్నారు.



మద్యం విక్రయిస్తే జరిమానా

- సంగారెడ్డి జిల్లా బొబ్బిలి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బొబ్బిలి గ్రామంలో ఎవరైన మద్యం అమ్మినా, కొన్నా జరిమానా విధించనున్నట్టు బుధవారం గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధించినా మద్యం తాగడం మాత్రం ఆపడం లేదని, ఈ క్రమంలో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ఈ మేరకు మద్యం అమ్మకూడదని గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. గ్రామంలో మద్యం అమ్మితే రూ. 10 వేలు, మద్యం కొన్న వారికి రూ.5 వేల జరిమానా విధిస్తూ గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

ధరణిలో నిర్లక్ష్యం (మొదటిపేజీ తరువాయి)

693 దరఖాస్తులు ఈ రకంగా అపరిష్కృతంగా ఉన్నాయి. నిషేధిత జాబితా (పీవోబీ) దరఖాస్తులు సైతం భారీగానే ఉన్నాయి. మ్యుటేషన్ కావాల్సిన భూములు కూడా వందల సంఖ్యలోనే పెండింగ్‌లో ఉంటున్నాయి. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కొణిజర్ల, కూసుమంచి, తిరుమలాయపాలెంలో వందల సంఖ్యలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉంటున్నాయి. రాష్ట్రవ్యాప్తం గా 18 లక్షలకుపైగా దరఖాస్తులు రాగా ఇంకా లక్షలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉంటున్నట్టు సమాచారం. ప్రభుత్వం వైపు నుంచి నిర్లక్ష్యం లేకున్నా కొందరు ఆఫీసర్లు అప్లికేషన్‌ల విషయంలో పట్టనట్టే వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మండలస్థాయి అధికారులకు అధికారం కట్టబెట్టినా కొత్త ఆర్ఓఆర్ 2024 చట్టం వస్తుందని కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

నెలల తరబడి అదనపు కలెక్టర్ల లాగిన్‌లు పెండింగ్

రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారానికి పడుతున్న సమయం, దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్న తీరుపై జనం విసిగిపోయారు. ఇప్పటికీ కొన్ని దరఖాస్తుల విషయంలో సరైన కారణాల ను చూపట్లేదు. అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ లాగిన్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఫైల్స్‌ను ఆ తర్వాత రిజెక్ట్ చేస్తున్నారు. తిరస్కరణకు తగిన కారణాలను కూడా ధరణి పోర్టల్‌లో పొందుపరచడం లేదు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో టోటల్ ఫైల్ పంపించినా ఫిజికల్ ఫైల్ రాలేదన్న కారణంతో కొన్నింటిని రిజెక్ట్ చేస్తున్నారు. లేదంటే పెండింగ్‌లో ఉంచు తున్నారు. దరఖాస్తుదారుడు పదేపదే అడిగితేనో.. అంతో ఇంతో ముట్టజెప్పితేనో ఆ ఫైల్ ముందుకు కదులుతోంది. లేదంటే నెలల తరబడి అదనపు కలెక్టర్, కలెక్టర్ లాగిన్‌లలో పెండింగ్‌లోనే ఉంటోంది. ఒక్కో జిల్లాలో ఇలా వందలాది ఫైల్స్ పెండింగ్‌లో ఉంటున్నట్టు సమాచారం. తహసీల్దార్ ఆఫీసుల్లో అధికారులకు అంతో ఇంతో ఇస్తేనే చొరవ తీసుకుని ఫైల్స్ ఆర్డీవో, కలెక్టరేట్లకు పంపుతున్నారు. లేదంటే పైరవీలు ఉంటేనే ఆ ఫైల్‌కు మోక్షం లభిస్తోంది.

కొత్త ఆర్వోఆర్ చట్టంతోనైనా సమస్య పరిష్కారమయ్యేనా..?

కొత్త ఆర్వోఆర్‌తోనైనా సమస్యలు పరిష్కారం అవుతాయా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయి. నిజానికి ఇది కేవలం రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం మాత్రమే. అంటే రికార్డులను సవరించే సౌకర్యం మాత్రమే దీనిలో ఉంటుంది. కానీ దీని ద్వారా హక్కుల కల్పన సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు. అయితే ఈ చట్టంలో సమూల మార్పులు తెచ్చి దేశానికే రోల్‌మోడల్‌గా ఉండేలా ఆర్వోఆర్ చట్టం 2024ను రూపొందిస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇప్పటికే కొత్త చట్టం డ్రాఫ్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి అభిప్రాయాలు సేకరించా మన్నారు. 2000 ఎకరాలకు పైగా ఉన్న పెద్ద సర్వే నంబర్లను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సర్వే చేయాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. ఇవన్నీ పూర్తి చేసి కొద్దిరోజుల్లోనే కొత్త ఆర్వోఆర్ 2024 చట్టాన్ని తీసుకొస్తామన్నారు. ధరణి సమస్యల పరిష్కారంతో పాటు రిజెక్ట్ కారణాలను కూడా తెలపాల్సిందేనని చెప్పారు.

కారణం లేకుండా రిజెక్ట్ (మొదటిపేజీ తరువాయి)

చేసుకుంటున్నాడు. కాగా ఆగస్టు నెలలో కలెక్టర్ రిజెక్ట్ చేసినట్టు ధరణి పోర్టల్ స్టేటస్‌లో కనిపించింది. దీనికి కారణాలేంటి.. అనేది మాత్రం అందులో లేదు. దరఖాస్తుదారుడు దీనిపై అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌ను సంప్రదిస్తే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లమన్నారు. అక్కడికి వెళ్తే 'మీరు ఏ మీసేవలో అప్లై చేశారో అక్కడికి వెళ్తే దానిలో రిజెక్ట్ కారణాలు ఉంటాయి' అని అన్నారు. అక్కడికి వెళ్తే కూడా కారణాలు చూపట్లేదు. ఇదేంటని మళ్లీ అదనపు కలెక్టర్‌ను సంప్రదిస్తే 'కలెక్టర్ గారు ఎందుకు రిజెక్ట్ చేశారో మాకు తెలియదు. ఆ వివరాలు ఏవైనా ఉంటే కలెక్టర్ లాగిన్‌లోనే ఉంటాయి' అంటూ దాటవేసే సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు ఆ దరఖాస్తుదారుడు మళ్లీ అప్లై చేయాలా? పాత అప్లికేషన్‌తోనే సమస్య పరిష్కారం అవుతుందా? అన్ని ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినా అసలు రిజెక్ట్ ఎందుకు చేసినట్టు? వీటిలో ఏ ఒక్క దానికీ అధికారుల నుంచి సమాధానం లేదు. ఇలా అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. కొందరికి మాత్రమే కారణాలను చూపుతున్నారు.

ఏఎంవీఐ పోస్టులకు 113 మంది ఎంపిక

- టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పోస్టులకు 113 మంది అభ్యర్థులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఎంపిక చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారి వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. రవాణా శాఖలో 113 ఏఎంవీఐ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 31న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

చెరుపల్లి సీతారాములుకు మాతృ వియోగం

- లక్ష్మమ్మకు ప్రముఖుల నివాళులు
- పలువురు నేతల సంతాపం
- చిట్యాలలో ముగిసిన అంత్యక్రియలు

నవతెలంగాణ - హయత్ నగర్/నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి చెరుపల్లి లక్ష్మమ్మ (97) హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సహారా ఎస్టేట్‌లో గురువారం ఉదయం మృతిచెందారు. లక్ష్మమ్మ కొంతకాలంగా సీతారాములు ఇంటి వద్ద ఉంటున్నారు. లక్ష్మమ్మకు ఆరుగురు సంతానం. ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. చెరుపల్లి సీతారాములు రెండవ సంతానం. ఆమె భౌతికకాయాన్ని వారి స్వస్థలమైన నల్లగొండ జిల్లా చిట్యాలకు తరలించారు. సాయంత్రం చెరుపల్లి లక్ష్మమ్మ అంత్యక్రియలు ముగిశాయి. కుమారులు చెరుపల్లి సీతారాములు, రామచంద్రు, లింగయ్య, నరేందర్, జానకి రాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు ప్రముఖుల నివాళులు

చెరుపల్లి లక్ష్మమ్మను కడసారి చూసేందుకు ప్రముఖులు తరలివచ్చారు.



హైదరాబాద్, చిట్యాలకు పలువురు చేరుకుని నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, లక్ష్మమ్మ భౌతికకాయాన్ని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, నవతెలంగాణ దినపత్రిక సీజీఎం ప్రభాకర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జాన్‌వెస్లీ, ఆ పార్టీ నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ జహంగీర్, మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, కొండమడుగు నర్సింహ, ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గంజి మురళీధర్, వనం శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు గణేష్, హయత్ నగర్, సరూర్‌నగర్, ఎల్బీ నగర్ సర్కిల్ కార్యదర్శులు కీసరి నర్సి రెడ్డి, వెంకన్న, ఎల్లయ్య సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిబ్బంది కృష్ణ ప్రసాద్, వెంకన్న, నవతెలంగాణ హైదరాబాద్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి, ఎల్బీ నగర్ జోన్ ఇన్‌చార్జి శేఖర్, ఏడీవీటీ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, సహారా ఎస్టేట్స్ అధ్యక్షులు జానీ, సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి ఐలయ్య, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, బట్టుపల్లి అనురాధ, మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, ఇతర పార్టీ నాయకులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఐటీయూ సంతాపం

లక్ష్మమ్మ మృతి పట్ల సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్‌లు సంతాపం తెలియజేస్తున్నట్టు ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ భౌతికకాయాన్ని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

తమ్మినేని సంతాపం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ మరణం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం తెలిపారు. నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం

నేడు కొందుర్గ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

- మధిరలో భట్టి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలని సర్కారు నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు శంకు స్థాపనలు జరగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుంటున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలియజేశారు. వివిధ జిల్లాల్లోని 28 ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేయనున్నట్టు ప్రకటించారు.

తొలిదశలో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో గురువారం సాయంత్రం సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, సీఎం కార్యాలయ కార్యదర్శి అజిత్‌రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మధిర నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్కూలు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రుల ఆమోదం పొందిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని వేడుకలా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ చేపడుతుందన్నారు. గురువారం సాయంత్రమే సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో శంకుస్థాపన జరిగే ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం భూమి అందుబాటులో ఉన్న ఈ 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. రెండో దశలో ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని సీఎస్ వివరించారు.

28 నియోజకవర్గాల్లో శంకుస్థాపన

రాష్ట్రంలోని కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, పర్కాల, నారాయణ్‌ఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూల్, మానకొండూర్, నర్సంపేట తదితర నియోజకవర్గాల్లో స్కూళ్లకు శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే సింగరేణికి నష్టం

- విద్యుత్ అమ్మకాలు, ఆర్థిక నిర్వహణతోనే లాభాలు
- భూగర్భ బొగ్గు టన్నుకు రూ.6000 నష్టం
- ప్రయివేటుకు దీటుగా పోటీ పడాలి: సింగరేణి ఎండీ బలరామ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితిగతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని ఆ సంస్థ ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా 'ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర' అన్న అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ సీఎండీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కంపెనీ ఆర్థిక పరిస్థితులు, పనితీరును ఉద్యోగులకు వివరించారు. సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమన్నారు. పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లేనని చాలామంది భావిస్తున్నారనీ, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్రా ఆర్థిక నిర్వహణతో సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయని గుర్తు చేశారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేండ్లల్లో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక పరపతి గతంలో ఉండేదని, దీనిని చక్కదిద్దడం కోసం చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు సింగరేణి అగ్రస్థానానికి చేరిందన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదనీ, ఇప్పుడు ఆర్థిక పరపతి పెరిగినందున బ్యాంకులే స్వయానా సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడంతో వడ్డీ భారం తగ్గిందన్నారు. సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు రూ. 20 వేల కోట్లు వసూలు అయ్యాయని వివరించారు. కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటుందన్నారు. అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు రూ. 500 కోట్ల మేర లాభం సమకూరుతుందన్నారు. భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ. 10 వేలు ఖర్చవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం రూ.5000 లోపే ఉందన్నారు. టన్నుకు సుమారు రూ. 5000 నుంచి రూ. 6000 రూపాయల నష్టం వస్తున్నదని చెప్పారు. సింగరేణి ఉద్యోగులంతా డ్యూటీ సమయం 8 గంటలు సద్వినియోగం చేసుకోవాలనీ, యంత్రాలను పూర్తిగా వినియోగిస్తూ ఉత్పత్తులతోపాటు ఉత్పాదకత పెంచాలని కోరారు. కంపెనీని కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్తు సింగరేణి కార్మికులు, అధికారులపైనా ఉందన్నారు. కార్మికులు కష్టపడటానికి సిద్ధంగా ఉంటారనీ, వారిని నడిపించాల్సిన బాధ్యత అధికారులదేనని అభిప్రాయపడ్డారు. చాలామంది అధికారులు టీమ్‌వర్క్‌గా పనిచేయటంలేదన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్‌డి ఎం.సుభానీ అధ్యక్షత వహించగా కనీస వేతనాల సలహామండలి చైర్మెన్ జనక్‌ప్రసాద్, జీఎం(మార్కెటింగ్) రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో అపశృతి

- ఓ వ్యక్తికి విద్యుద్ఘాతం
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

నవతెలంగాణ - నెక్కొండ



సద్దుల బతుకమ్మ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. విద్యుద్ఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఓ చిన్నారి తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన హన్మకొండ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అలంకానిపేటకు చెందిన చీకటి యాకయ్య(40) తన కూతురి కొడుకును తీసుకొని బతుకమ్మ వేడుకలను చూసేందుకు వెళ్లాడు. వీరు వేడుకలు చూస్తున్న క్రమంలో.. ఓ వాహనం అటువైపు రాగా వెనక్కి జరిగిన క్రమంలో కాలు జారి పక్కనే ఉన్న సీరియల్ బల్బుల వైర్లను పట్టుకున్నారు. దాంతో యాకయ్యకు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరూ పడిపోయారు. పక్కనే ఉన్న గ్రామస్తులు గమనించి ఏడాదిన్నర వయసున్న ఆ బాలుడిని తీసుకోగా యాకయ్య అపస్మారక స్థితిలోకి పోయాడు. వెంటనే ఆయనను నెక్కొండలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య లలిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మల్ల యోధురాలు వినేశ్ ఫోగట్‌కు ఐద్వా శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన మల్ల యోధురాలు వినేశ్ ఫోగట్‌కు ఐద్వా రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు గురువారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఒక ప్రకటన విడుదల చేశారు. తనను అవమానాలకు గురిచేసిన బీజేపీని ఆమె ప్రజాక్షేత్రంలో ఓడించటం అభినందనీయమని తెలిపారు.

ఎడ్‌సెట్ ప్రత్యేకవిడతలో 3,222 మందికి సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఎడ్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 5,114 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు. బీఎడ్ కోర్సుల్లో కన్వీనర్ కోటాలో 5,439 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎడ్‌సెట్ ప్రత్యేక విడతలో 3,222 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఇంకా 2,217 సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

11 నవతెలంగాణ మానవి
శుక్రవారం 11 అక్టోబరు 2024
www.navatelangana.com
ఖమ్మం

కాన్పు తర్వాత...

ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

విశ్రాంతిని మించింది లేదు!

సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుంనొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడొచ్చట!

పాలిస్తే కోలుకుంటారు!

ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం



ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్‌ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడొచ్చు!

పోషకాహారం కావాల్సిందే!

సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు, అది తాగకూడదు.. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పత్యాలూ అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి, పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

బహుముఖ కళల్లో రాణించే మహిళలు చాలా అరుదుగా ఉంటారు. కుటుంబం, పిల్లల బాధ్యతల్లో చాలా వరకు ఏదో ఒక రంగానికే పరిమితమ వుతుంటారు. అయితే దీప అలా కాదు. అన్ని రంగాల్లోనూ తన సత్తాను చాటుతున్నారు. ఇటు చదువు, అటు సంగీత సాహిత్యాల్లో తన చిన్నారి కవల పిల్లల్ని చూసుకుంటూనే ముందుకు దూసుకుపోతున్నారు. ఆకాశవాణిలో ఆర్.జెగా రాణిస్తూనే నిదానం కవిగానూ పేరుతెచ్చుకున్నారు. ఇలా ఆల్ రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ఆల్ రౌండర్ ఆర్‌జె దీప

దీప హైదరాబాద్‌లోని జంగమ్‌మెట్‌లో పుట్టి పెరిగారు. తండ్రి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఆర్.వెంకటేశం, ఉస్మానియా యూనివర్శిటీలో ఆచార్యులుగా పనిచేశారు. తల్లి లలిత తన ఆరుగురు ఆడపిల్లలను అత్యున్నతంగా తీర్చిదిద్దారు. చదువుతో పాటు వారంతా ఏదో ఒక కళారంగంలో రాణించేందుకు ఎంతో ప్రోత్సహించారు. ఏడవ తరగతిలో దీప అన్నాజీరావు వద్ద సంగీతం నేర్చుకున్నారు. బడిలో విద్యార్థినిగా అనేక బహుమతులు అందుకున్నారు. ఇక ఇంజనీరింగ్ చదివేటప్పుడు కూడా పాటల్లో ఎన్నో బహుమతులు పొందారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పి.హెచ్.డి.చేయడంలో భర్త వేణుగోపాల్ ఆమెకు ఎంతో సహకరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి హెచ్‌ఓడీ వరకు ఎదిగిన ఆమె ప్రస్తుతం ఆర్.జెగా కొనసాగుతున్నారు.





విభిన్న కళల్లో...

కళారంగంపై ఉన్న అభిరుచితో 2007లోనే ఆకాశవాణితో కలిసి పని చయడం మొదలుపెట్టారు. అక్కడ యువవాణి కార్యక్రమంతో తన ప్రయాణం కొనసాగించారు. తర్వాత జ్ఞానవాణి అనే కార్యక్రమం కూడా చేశారు. ఆకాశవాణిలో యువవాణితో ఆరంభమై నేడు ఎఫ్.ఎం.రేడియో జాకీగా 16 ఏండ్లుగా కొనసాగడ మంటే చెప్పుకోదగ్గ విశేషం. అలాగే ఫ్రీలాన్స్ యాంకర్‌గా, బుక్ రిలీజ్ ఫంక్షన్స్‌లో, ఫ్యామిలీ కౌన్సిలర్‌గా, మోటి వేషన్ స్పీకర్‌గా, పలు విద్యా సంస్థల్లో ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతుల్లో జనాల్లో చైతన్యం తెస్తున్నారు. బెస్ట్ ఆర్.జె. అవార్డులు, బెస్ట్ టీచర్ అవార్డులు సైతం అందుకున్న దీప కవిత్వం కూడా రాస్తున్నారు. ఆమె కవితలు వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. డిప్లొమా లెవల్ బేసిక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పుస్తకం రాయటంతో పాటు చాలా పుస్తకాల్లో చాప్టర్స్ కూడా రాశారు.



రేడియో జాకీగా ప్రయాణం

దీప రేడియో జాకీగా ఎంతో మంది అంతరంగాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా ఎంతోమంది డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, మాటల రచయితలు, మ్యూజిక్ డైరెక్టర్లు, పాటల రచయితలు, సాహితీవేత్తలు, సంఘసంస్కర్తలు, సామాజికవేత్తలు, సింగర్లు, డాన్సర్లు, యాక్టర్లు, విద్యాసంస్థల అధినేతలు, రకరకాల విభాగాలకు సంబంధించిన డాక్టర్లు ఇంతమందిని కలిసి వాళ్ల అనుభవాలను ప్రపంచానికి పరిచయం చేసి, తనూ ఎంతో స్ఫూర్తి పొందారు. వీరిలో కొందరి జీవితాల్లోని సంఘటనలు ఆమెను కదిలించాయి. 'మనం ఎలా కనబడుతున్నాం, ఎలా వినపడుతున్నాం అన్నది కాదు. వ్యక్తిగా సమాజానికి మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యం. మన వల్ల సమాజంలో మంచి జరగకపోయినా పర్వాలేదు, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులుగా మసులుకుంటే బాగుంటుంది అనేదాన్ని నేను నమ్ముతాను. దాన్నే ఓ వ్యక్తిగా నేను ఆచరిస్తాను. మంచిని మన పెదవుల ద్వారా పదిమందికి పంచుదాం, చెడుకి చెవిని దూరంగా ఉంచుదాం' అంటారు దీప.

బాధ బయటకు కనబడకుండా...

'రేడియో జాకీ అనగానే ఏముంది వాళ్ళు ఏదో ఒకటి మాట్లాడేస్తూ ఉంటారు, మనం వింటాం అని అనుకుంటారు చాలా మంది. కానీ ఈ వృత్తిలో ప్రెజెన్స్ ఆఫ్ మైండ్ అన్నది చాలా చాలా ఇంపార్టెంట్. కొన్ని సందర్భాల్లో మనం ఊహించని సంఘటనలు మనకు ఎదురవుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో టెక్నికల్ ఇష్యూస్ వస్తూ ఉంటాయి. సిస్టమ్స్ పని చేయకపోవడం లాంటివి, సడన్‌గా అప్పటికప్పుడు ఏదో ఒక ఇంపార్టెన్స్ ప్రోగ్రాం వచ్చినప్పుడు, ముఖ్యంగా కాలర్స్‌తో సంభాషించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. మరీ ఇబ్బంది పడాల్సిన విషయం ఏమిటంటే మా ఆరోగ్యం బాలేకున్నా లేదా ఇంట్లో ఏదైనా బాధాకర సంఘటన జరిగినా, పర్సనల్ లైఫ్‌లో సమస్యలు ఉన్నా, పై అధికారుల వల్ల ఇబ్బందులకు గురవుతున్న ఏవేవీ మా గొంతులో వినిపించకూడదు. ఆ బాధలన్నీ దిగమింగి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రేక్షకులతో మాట్లాడా ల్సిందే. ఇలాంటి సంఘటనలు నా ఆర్.జె ప్రయాణంలో ఎన్నో వచ్చాయి. ఏం జరిగినా సరే ప్రజలను ఎంటర్టైన్ చేయగలిగే శక్తి మన లోపల ఉండాలి. ఒక్క మాటలో చెప్పాలంటే క్రియేటివ్ స్కిల్స్ అనేవి చాలా ఇంపార్టెంట్. ప్రతి సవాల్‌ని చిరునవ్వుతో ఎదుర్కొని కష్టపడి ఈ ప్రయాణంలో కొనసాగుతున్నం దుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అంటూ ఆమె తన మాటలు ముగించారు.

- అచ్యుతుని రాజ్యశ్రీ



ప్రజా గొంతుకగా పనిచేస్తా

(మొదటిపేజి తరువాయి)

రకాల గురుకుల ఉపాధ్యాయ సంఘాలు మైనార్టీ, ట్రైబల్, బీసీ, సోషల్ వెల్ఫేర్ సంఘాల నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఈ నాగమణి, రాజశేఖర్ రెడ్డి, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ గురుకులాల రాష్ట్ర కన్వీనర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సొసైటీ గురుకుల జిల్లా బాధ్యులు, పాలిటెక్నిక్ కళాశాల సంఘం బాధ్యులు, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పండుగవేళ పస్తులే..!

(మొదటిపేజి తరువాయి)

పడుతున్నారు.

ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు : గోపాల్‌నాయక్, టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

నెల నెలా క్రమం తప్పకుండా వేతనాలు వస్తేనే ఉపాధ్యాయ కుటుంబాల జీవనం సాఫీగా సాగుతుంది. ఏ ఒక్క నెల జీతం వెనకాముందు అయినా ఉపాధ్యాయుల జీవనచక్రం ఆగిపోయినట్టే అవుతుంది. జులై నెలలో రావాల్సిన వేతనం సాంకేతిక సమస్యలతో పెండింగ్‌లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే వేతనం చెల్లించాలి.

ఈ- కుబేరులో పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి : వెంకటప్ప, టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి

రంగారెడ్డి జిల్లాలో పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జులై వేతనం ఈ-కుబేరులో పెండింగ్‌లో ఉంది. ఉపాధ్యాయులు నెలసరి చెల్లించాల్సిన పిల్లల స్కూల్ ఫీజులు, ఈఎమ్‌ఐలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాలు దృష్టిలో పెట్టుకుని వేతనాలు చెల్లించాలి.

మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు

(మొదటిపేజి తరువాయి)

చెప్పాలని తన లీగల్ నోటీసులలో పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీస్ గడువు తీరిన నేపథ్యంలో చట్ట ప్రకారం సురేఖపై కేటీఆర్ కేసు నమోదు చేశారు.మంత్రి కొండా సురేఖ గతంలో కూడా అసత్య ఆరోపణలు, అడ్డగోలు వ్యాఖ్యలు చేసినప్పుడు భారత ఎన్నికల సంఘం ఆమెకు చివాట్లు పెట్టి, మొట్టికాయలు వేసిన విషయాన్ని కేటీఆర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయపరమైన వ్యాఖ్యలు మాత్రమే కావనీ, తన పరువుకు భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన కుట్రగా చూడాలని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాలను పరిగణనలోకి తీసుకుని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కేటీఆర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ గతంలో చేసిన వ్యాఖ్యల చరిత్రను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. త్వరలోనే వీటితోపాటు పరువు నష్టం తాలూకు సివిల్ దావాను కూడా కేటీఆర్ నమోదు చేసే అవకాశం ఉన్నది.

సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు :కేటీఆర్

రాష్ట్రంలోని మహిళలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని తెలిపారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుతమైన పండుగని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తు చేసుకున్నారు. చిన్నా పెద్దా అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఎన్సీకి స్వతంత్రుల మద్దతు

ఎన్సీ ఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)కి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో ఈ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో మెజారిటీ పార్టీగా రాణించింది. బ్లాక్‌లో భాగమైన కాంగ్రెస్ పార్టీపై ఆధారపడకుండా సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్సీ 42 సీట్లు, బ్లాక్‌లో భాగమైన కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు గెలుచుకున్నాయి. దీంతో కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లా సన్నద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్యారే లాల్ శర్మ సతీష్ శర్మ, చౌదరి మహ్మద్ అక్రమ్, డాక్టర్ రామేశ్వర్ సింగ్ తాజాగా ఎన్సీకి తమ మద్దతు ప్రకటించారు. దీంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ అయిన 46 స్థానాలకు ఎన్సీ బలం పెరిగింది. ఈ నేపథ్యంలో కేవలం ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యుల సపోర్ట్ లేకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్సీకి వీలుంది. బీజేపీ 29 సీట్లు గెలుచుకున్నది. ముగ్గురు స్వతంత్రుల మద్దతుతో ఆ పార్టీ సంఖ్యా బలం 32కు చేరింది. అయితే మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) ఈ ఎన్నికల్లో కుప్పకూలింది. 2014లో 28 స్థానాలు గెలిచిన ఆ పార్టీ ఈసారి దారుణంగా మూడు సీట్లలో మాత్రమే గెలిచింది. దీంతో జమ్మూకాశ్మీర్‌లో హంగ్ ఏర్పడితే కింగ్‌మేకర్ కావాలని భావించిన మెహబూబా ముఫ్తీ ఆశలు ఆవిరయ్యాయి.

ఎన్సీ ఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం

నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) లెజిస్లేచర్ పార్టీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవాయ్ సుబహ్ పార్టీ కార్యాలయంలో గురువారం గుఫ్వారా బిజ్‌బెహర్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే బషీర్ వీరే ఈ విషయాన్ని వెల్లడించారు. ఒమర్ అబ్దుల్లాను సీఎం పదవికి ఎన్నుకోవడం తమకు ఎమోషనల్ మూమెంట్ అని మరో నేత సల్మాన్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు బలమైన, శక్తివంతమైన నాయకత్వం అవసరమని.. ఒమర్ అబ్దుల్లా కంటే గొప్పవారు ఎవరూ ఉండరని తాననుకోవడం లేదని హస్నైన్ మసూది పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కృషి చేస్తామన్నారు. ఎన్సీ తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేస్తామన్నారు. ఫరూక్ అహ్మద్ షా మాట్లాడుతూ ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్‌పై విశ్వాసం చూపించారన్నారు. 2019 ఆగస్టులో తొలగించిన హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ద ృష్టి పెడతామని జావేద్ బేగ్ పేర్కొన్నారు.

అమ్మకానికి డేటా

(మొదటిపేజి తరువాయి)

ఉంది. కొందరు పాలసీదారుల సమాచారాన్ని హ్యాకర్ శాంపిల్‌గా ప్రదర్శించాడు కూడా. సమాచారాన్ని విక్రయించేందుకు ఓ ఛాట్‌బాట్‌ను ఏర్పాటు చేశాడు. మొత్తం సమాచారాన్ని గంపగుత్తగా లక్షన్నర డాలర్లకు అమ్మేస్తానని బేరం పెట్టాడు.

ఆ వివరాలు వాస్తవమే

పార్కర్‌కు హ్యాకర్ అందించిన పాలసీదారుల సమాచారం వాస్తవమా కాదా అని తెలుసుకునేందుకు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక వారిలో కొందరిని సంప్రదించింది. వీరిలో ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు. వారంతా ఆ వివరాలు వాస్తవమైనవేనని ధృవీకరించారు. ఓ సంస్థకు చెందిన ఐటీ బృందంలో పనిచేస్తున్న వెంకటరాఘవన్ ఈ ఉదంతంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'మేము మా వ్యక్తిగత సమాచారాన్ని స్నేహితులతో కూడా పంచుకోము. కానీ ఈ కంపెనీపై నమ్మకం ఉంచి ఇచ్చాము. నా గుర్తింపును రుణ మోసం కోసమో లేదా ఇతర క్రిమినల్ చర్యల కోసమో దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. దీనిపై కంపెనీ తక్షణమే స్పందించి, ఆ వెబ్‌సైట్లను బ్లాక్ చేసే ప్రయత్నం చేయాలి. అత్యవసర బృందాలను రంగంలోకి దింపి పబ్లిక్ డొమైన్ నుండి ఆ డేటాను తీసుకోవాలి. ఎందుకంటే వ్యక్తులుగా ఎవరూ ఈ పని చేయలేరు' అని ఆయన చెప్పారు.

స్టార్ హెల్త్ ఏమన్నదంటే...

ఈ ఉదంతంపై స్టార్ హెల్త్ స్పందించింది. కొంత సమాచారం సేకరించి ఉండవచ్చునని అంటూ దీనిపై కూలంకషంగా, క్షుణ్ణంగా ఫోరెన్సిక్ దర్యాప్తు జరుపుతున్నామని తెలిపింది. విచారణకు స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ నిపుణులు నేతృత్వం వహిస్తున్నారని చెప్పింది. జరిగిన మోసాన్ని ఇన్స్యూరెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ రెగ్యులేటరీ అధికారుల దృష్టికి తీసికెళ్లామని తెలియజేసింది. కాగా స్టార్ హెల్త్ సంస్థ తన సీఐఎస్‌ఓని వెనకేసుకొచ్చింది. విచారణలో ఆయన సహకరిస్తున్నారని, ఆయన తప్పు చేసినట్లు ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ధారణకు రాలేదని చెప్పింది. తన పాలసీదారుల సమాచారాన్ని ప్రచురించకుండా, అందించకుండా మెసేజింగ్ ప్లాట్‌ఫారం టెలిగ్రామ్‌ను, ఐటీ మేనేజ్‌మెంట్ సర్వీస్ కంపెనీ క్లౌడ్‌ఫేర్‌ను నిరోధించాలంటూ స్టార్ హెల్త్ కంపెనీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేసింది.

కొండా సురేఖకు కోర్టు నోటీసులు

23కు విచారణ వాయిదా

నాగచైతన్య-సమంత విడాకులపై వ్యాఖ్యల నేపథ్యంలో

హైదరాబాద్: తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారమే రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

జమిలీకి నో

(మొదటిపేజి తరువాయి)

'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అమలును కేంద్రం ఉపసంహరించుకోవాలని అసెంబ్లీ తీర్మానంతో ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలన్న అత్యున్నత స్థాయి కమిటీ సూచన దేశ వైవిధ్యానికి తావు లేకుండా చేస్తుందని తీర్మానం ప్రవేశపెడుతూ మంత్రి ఎంబి రాజేష్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఐదేండ్లు పూర్తికాని శాసనసభల కాలపరిమితిని తగ్గించాలని అత్యున్నత కమిటీ ప్రతిపాదించిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, ఎన్నుకున్న ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. దీంతో ప్రజాస్వామ్య హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తుందని ధ్వజమెత్తారు. ఇది ప్రజల సార్వభౌమాధి కారాన్ని సవాలు చేస్తోందని అన్నారు. స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో దేశ సమాఖ్య నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ కర్తవ్యాన్ని అతిక్రమించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అవిశ్వాస తీర్మానంతో ప్రభుత్వాన్ని గద్దె దించి, అసెంబ్లీని రద్దు చేస్తే, ఉప ఎన్నికల ద్వారా ఏర్పడే అసెంబ్లీకి గత ప్రభుత్వ పదవీకాలం మాత్రమే మిగిలి ఉంటుందని కమిటీ సిఫారసు చేస్తోందని విమర్శించారు. ఇది ఖర్చు తగ్గించే చర్య అనే వాదనకు విరుద్ధంగా ఉందని, ఎన్నికలను కేవలం ఖర్చుగా చూడడం అప్రజాస్వామికమని అన్నారు. ఇది సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే, రాష్ట్రాల హక్కులను హరించి, ప్రజల సార్వభౌమాధికారాన్ని సవాలు చేసే చర్య అని మండిపడ్డారు. కేంద్రీకృత ప్రభుత్వ వ్యవస్థను సాకారం చేయాలన్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఎజెండాను అమలు చేసే ప్రయత్నమని విమర్శించారు. ఇది శాసనసభ అధికారాలను, హక్కులను నిర్వీర్యం చేస్తుందని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు నోబెల్

(మొదటిపేజి తరువాయి)

ఆమె తన గద్య కవిత్వంతో కండ్లకు కట్టారని స్వీడిష్ అకాడమీ పేర్కొంది. అంతకుముందు ఏడాది (2023) నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసె అవార్డును అందుకున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14 వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించారు. గురువారం సాహిత్యంలో విజేతను ప్రకటించగా 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డు ప్రదానం చేస్తున్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది. వీటిని డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు అందజేస్తారు.

అల్విదా

రతన్ టాటాకు కడసారి వీడ్కోలు


ముంబయి : దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ చైర్మెన్ రతన్ టాటా అంత్యక్రియలు ప్రభుత్వలాంఛనాలతో ముగిశాయి. గురువారం ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్ నుంచి వర్లి స్మశాన వాటిక వరకు రతన్ టాటా అంతిమయాత్ర జరిగింది. అంతకు ముందు రాజకీయ, పారిశ్రామిక వేత్తలు, క్రీడాకారులు సహచరులు పలువురు ఆయన్ను చివరి సారిగా చూసేందుకు తరలి వచ్చారు. వేలాది ప్రజలు, అభిమానులు కడసారి వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. కేంద్రం తరపున హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు.

పారిశ్రామిక సంఘాల నివాళ్లు

వ్యాపార సామ్రాజ్యానికి రతన్ టాటా రోల్ మోడల్ (మార్గదర్శి) అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) పేర్కొంది. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొంది. రతన్ టాటా భారత దేశంపైనే చెరగని ముద్ర వేశారని ఫిక్కీ ప్రెసిడెంట్ అనీష్ షా పేర్కొన్నారు. రతన్ టాటా భారత పరిశ్రమకు లెజెండ్ అని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఛైర్మన్ సంజీవ్ పూరి పేర్కొన్నారు. ఆయన నుంచి తాము ఎన్నో నేర్చుకున్నామని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలోనూ రతన్ టాటా చెరగని ముద్ర వేశారన్నారు.

పాక్‌లోనే అత్యధిక 'మరణశిక్షలు'

ప్రపంచవ్యాప్తంగా 26 శాతం ఇక్కడే



ఇస్లామాబాద్: మరణశిక్షలు విధించడంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ అగ్రగామిగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు ఎదుర్కొంటున్న వారిలో 26శాతం ఇక్కడే ఉన్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. మొత్తంగా 2024 నాటికి పాకిస్థాన్‌లో 6161 మంది దోషులు మరణశిక్షను ఎదుర్కొంటున్నారని తెలిపింది. 'పాకిస్థాన్‌లో మరణశిక్షలు' పేరుతో లాహోర్ కేంద్రంగా పనిచేసే జస్టిస్ ప్రాజెక్ట్ పాకిస్థాన్ (జేపీపీ) అనే న్యాయసేవల స్వచ్ఛంద సంస్థ వార్షిక నివేదికను విడుదల చేసింది. గతేడాది వరకు ఉన్న మరణశిక్షల సంఖ్య 2024 నాటికి 6161కి పెరిగిందని తెలిపింది. ఇటువంటి ఖైదీలు అత్యధికంగా పంజాబ్ ప్రావిన్సులోనే అత్యధికంగా 2505 మంది ఖైదీలు మరణశిక్ష ఎదుర్కొంటుండగా.. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో 2,311 మంది మరణశయ్యపై ఉన్నట్టు తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా విధిస్తోన్న మరణశిక్షల్లో ఇది 26శాతమని, ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు అమలవుతున్న వాటిలో 13శాతం ఇక్కడేనని తాజా నివేదిక పేర్కొంది. 2004 నుంచి ఇప్పటివరకు 4,500 మందికి మరణశిక్ష విధించిందని, కనీసం రోజుకు ఒకరికి ఈ శిక్ష పడుతుందని తెలిపింది.



గాజా స్కూలుపై ఇజ్రాయిల్ దాష్టీకం

- 28మంది మృతి, 54 మందికి తీవ్రగాయాలు
- సైనిక కాన్వాయ్‌పై దాడి చేశామన్న హమాస్
- లెబనాన్‌లో ఐరాస స్థావరాలపై దాడులు

దేర్ అల్ బాలాహ్, గాజా, బీరుట్ : గాజాపై ఇజ్రాయిల్ కర్కశ దాడులు కొనసాగుతున్నాయి. నిర్వాసితులైనవారు తలదాచుకున్న స్కూలుపై ఇజ్రాయిల్ ఆర్మీ దాడులు చేయడంతో 28మంది ప్రాణాలు కోల్పోగా, మరో 54మంది తీవ్రంగా గాయపడ్డారు. దాడి చేయడానికి ముందు ఇజ్రాయిల్ ఆర్మీ ఎటువంటి హెచ్చరికలు చేయలేదు. బాంబు దాడుల ధాటికి పిల్లలు, మహిళల శరీరాలు ఛిద్రమై రోడ్లపై చెల్లాచెదురుగా పడివున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దుస్తులను బట్టి అందులో తమవారెవరో గుర్తించడానికి కుటుంబ సభ్యులు తంటాలు పడుతున్నారు. క్షతగాత్రులను, మృతదేహాలను అంబులెన్సుల్లో దేర్ అల్ బాలాహ్‌లోని అల్ అక్సా ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఖాన్ యూనిస్ నగరంలో నలుగురు పాలస్తీనియన్లను, జబాలియా శరణార్థ శిబిరంలో ముగ్గురిని ఇజ్రాయిల్ బలగాలు హత్య చేశాయి. వరుస దాడులతో పరిస్థితులు భయానకంగా మారడంతో ఉత్తర గాజాలో ఐక్యరాజ్య సమితి స్కూళ్లు, ఆస్పత్రులను మూసివేశారు. ఏడాది కాలంగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు గాజాలో 42,065మంది మరణించగా, 97,886మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ సాయుధ వాహనాలు, సైనికులు వున్న ప్రాంతంపై తాము దాడి జరిపినట్లు హమాస్ తెలిపింది.

లెబనాన్‌లో యుఎన్ బలగాలపై దాడులు

మరోవైపు లెబనాన్ దక్షిణ సరిహద్దుల్లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక బలగాలు వున్న స్థావరాలపై ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడిలో ఇద్దరు శాంతి పరిరక్షకులు గాయపడ్డారు. సరిహద్దుకు దగ్గరగా వున్న స్థావరాల నుండి ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ కోరినప్పటికీ యుఎన్ఐఎఫ్ఐఎల్ తిరస్కరించింది.

నెతన్యాహుకు బైడెన్ ఫోన్ కాల్

మరోవైపు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్ చేశారు. ఇజ్రాయిల్‌కు పూర్తి స్థాయిలో తమ మద్దతుందని బైడెన్ హామీ ఇచ్చారు. కమలా హారిస్ కూడా ఈ చర్చలో పాల్గొన్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇరాన్‌పై దాడి చేసే అంశంపై ఇరువురు నేతలు దాదాపు 30 నిముషాలు చర్చించినట్లు అధ్యక్ష భవనం వర్గాలు పేర్కొన్నాయి.పశ్చిమాసియాలో పరిణామాలపై కతార్ విదేశాంగ మంత్రితో కీలకమైన చర్చలు జరిపినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ భాగే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయని లెబనాన్ తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాతి చెప్పారు. అమెరికా, ఫ్రాన్స్ నేతల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు.

ఢిల్లీలో మళ్లీ కొకైన్ స్వాధీనం

- పట్టుబడిన రూ.2వేలకోట్ల విలువైన సరుకు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు భారీ మొత్తంలో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం రమేశ్‌నగర్‌లో దాదాపు 200 కిలోల కొకైన్ పట్టుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దాని ధర రూ.2వేలకోట్లకుపైగా ఉంటుందని అంచనా. నైరుతి ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లో రూ.5వేలకోట్లపైగా విలువైన 562 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశారు. పశ్చిమ ఢిల్లీలోని రమేశ్‌నగర్ ప్రాంతంలో దాడులు కొనసాగుతున్నాయని ఓ అధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం ఒకరిని అరెస్టు చేశామని.. నిందితుడిని మహ్మద్ షఫీగా గుర్తించారు. రమేశ్ నగర్‌లో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న గోదాములో డ్రగ్స్‌ను ఉంచిన వ్యక్తి బ్రిటిష్ పౌరుడు కాగా.. కొకైన్‌ను అక్కడే ఉంచి అతను పరారయ్యాడు. ఇంతకు ముందు అక్టోబర్ 2న మహిపాల్‌పూర్ ప్రాంతంలోని ఓ గోదాం నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ జోరు సాగేనా?

గుజరాత్‌తో రంజీ పోరు నేటి నుంచి

నవతెలంగాణ-హైదరాబాద్



అపెక్స్ కౌన్సిల్‌లో అంతర్గత కుమ్ములాటలు, జట్టు సెలక్షన్స్‌లో అవినీతి మరకలతో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఇంతకాలం వార్తల్లో నిలిచింది. సుదీర్ఘ విరామం అనంతరం క్రికెట్‌లో ప్రతిభ, విజయాలతో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోంది. గత సీజన్లో రంజీ ప్లేట్ చాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్.. ఇటీవల ఆల్ ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతగా అవతరించింది. దీంతో, హైదరాబాద్ రంజీ జట్టుపై అంచనాలు ఏర్పడటం మొదలైంది. గత సీజన్ నుంచి రెడ్‌బాల్ ఫార్మాట్‌లో అజేయంగా నిలిచిన హైదరాబాద్ ఈ ఏడాది రంజీ ట్రోఫీపై కన్నేసింది. స్టార్ ఆటగాడు తిలక్ వర్మ సారథ్యంలో హైదరాబాద్ బరిలోకి దిగుతుంది. భారత్, బంగ్లాదేశ్ టీ20 సిరీస్ జట్టులో ఉన్న తిలక్ వర్మ.. తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. దీంతో రాహుల్ సింగ్ సారథ్య బాధ్యతలు తీసుకోనున్నాడు.

అందరూ ఫామ్‌లోనే.. : హైదరాబాద్ జట్టులో అందరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. రాహుల్ సింగ్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు బ్యాటింగ్ బాధ్యతలను మోయనున్నారు. కార్తికేయ కక్, సి.వి మిలింద్‌లతో కలిసి రవితేజ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. అతడి మాయ ముంగిట ప్రత్యర్థి బ్యాటర్లు నిలువటం లేదు. నేడు గుజరాత్‌తో మ్యాచ్‌లో త్యాగరాజన్ స్పిన్ మాయజాలం జట్టు విజయావకాశాలను ప్రభావితం చేయనుంది. మరోవైపు, గుజరాత్ సైతం బలమైన జట్టు. యువ ఆటగాళ్లతో ఉత్సాహం మీదున్న గుజరాత్‌ను సొంతగడ్డపై హైదరాబాద్ ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి. హైదరాబాద్, గుజరాత్ రంజీ మ్యాచ్ నేడు ఉదయం 9.30 గంటలకు సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఆరంభం కానుంది.

ఇదిలా ఉండగా, రంజీ ట్రోఫీ ఈ సీజన్‌లో కొత్తగా కనువిందు చేయనుంది. గతంలో ఒకే షెడ్యూల్‌లో టోర్నమెంట్ పూర్తయ్యేది. ఈ సీజన్ నుంచి టోర్నమెంట్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేశారు. ప్రతి జట్టు గ్రూప్ దశలో తొలి విడతలో ఐదు మ్యాచులు ఆడనుంది. ఆ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ టీ20, విజయ్ హజారే 50 ఓవర్ల టోర్నమెంట్‌లు జరుగుతాయి. అనంతరం మళ్లీ రెండో విడతలో రంజీ ట్రోఫీ షురూ అవుతుంది. టోర్నమెంట్‌ను రెండు దశల్లో నిర్వహించటం ఆటగాళ్లకు ఉపయుక్తంగా ఉంటుందని అనుకున్నా...ఆ ప్రభావం ఏ విధంగా ఉండేది టోర్నమెంట్ ఫలితంపైనే ఆధారపడి ఉంటుంది.

దసరాకు క్రికెట్ ధమాకా

ఉప్పల్‌లో రేపు భారత్, బంగ్లా టీ20
తెలుగు అభిమానుల్లో కనిపిస్తున్న జోష్

నవతెలంగాణ-హైదరాబాద్



తెలంగాణ క్రికెట్ అభిమానులకు పూల పండుగ, పరుగుల పండుగ ఒకే రోజు వచ్చింది. తెలంగాణలో అతిపెద్ద పండుగ దసరా. హైదరాబాద్ అంటే బిర్యాని, చాయ్‌తో పాటు క్రికెట్ కూడా గుర్తుకొచ్చేలా ఇక్కడి అభిమానులు స్టేడియానికి పోటెత్తుతారు. ఇప్పుడు ఈ రెండు పండుగలు ఈ శనివారం ఉప్పల్ స్టేడియంలో జరుగనున్నాయి. దసరా రోజే భారత్, బంగ్లాదేశ్ టీ20 మ్యాచ్ జరుగనుంది. దీంతో అభిమానులు దసరా ధమాకా మ్యాచ్ పట్ల సూపర్ క్రేజ్‌తో ఉన్నారు. తొలి రెండు మ్యాచుల్లో ఏకపక్ష విజయాలు సాధించిన టీమ్ ఇండియా 2-0తో ఇప్పటికే సిరీస్‌ను సొంతం చేసుకుంది. మూడో మ్యాచ్‌లోనూ నెగ్గి క్లీన్‌స్వీప్ విజయంపై సూర్యసేన కన్నేసింది.

నగరంలో క్రికెటర్లు : మూడో టీ20 మ్యాచ్ కోసం భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లు హైదరాబాద్‌కు చేరుకున్నారు. న్యూఢిల్లీలో రెండో టీ20 మ్యాచ్‌లో గెలుపొందిన భారత జట్టు గురువారం హైదరాబాద్‌లో అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, అభిమానులు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా హోటల్‌కు చేరుకున్న క్రికెటర్లు శుక్రవారం ప్రాక్టీస్ సెషన్లో పాల్గొననున్నారు.

టీమ్ ఇండియా తీన్‌మార్

ఆసియా టీటీలో వరుసగా మూడో కాంస్యం



న్యూఢిల్లీ : భారత టేబుల్ టెన్నిస్ మెన్స్ జట్టు ఆసియా చాంపియన్‌షిప్స్‌లో హ్యాట్రిక్ పతకాలు సాధించింది. వరుసగా మూడోసారి కాంస్య పతకం సొంతం చేసుకుంది. గురువారం జరిగిన మెన్స్ సెమీఫైనల్లో అగ్రజట్టు చైనా చేతిలో భారత్ పరాజయం పాలైంది. అచంట శరత్ కమల్, మానవ్ ఠాకర్, హర్మీత్ దేశాయ్‌లు తమకంటే మెరుగైన ర్యాంకర్ల చేతిలో పరాజయం పాలయ్యారు. చైనాతో సెమీస్ సమరంలో పరాజయం పాలైనా.. టీమ్ ఇండియా పతకం ఖాయం చేసుకుంది. సెమీస్‌కు చేరుకుని కనీసం కాంస్య పతకం సొంతం చేసుకుంది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ఇది ఓవరాల్‌గా ఏడో పతకం. భారత మహిళల జట్టు తొలిసారి ఆసియా పోటీల్లో కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వరల్డ్ నం.11 యున్ జు చేతిలో శరత్ కమల్ 7-11, 10-12, 9-11తో ఓటమి చెందగా..వరల్డ్ నం.22 చేతిలో మానవ్ 9-11, 11-8, 3-11, 11-13తో పోరాడి ఓడాడు. దేశాయ్ 6-11, 7-11, 7-11తో వరల్డ్ నం.70 హుయాంగ్ చేతిలో ఓటమి చెందాడు. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పతకాలు సాధించిన టేబుల్ టెన్నిస్.. అదే జోరు ఆసియా క్రీడల్లో చూపించకపోవటం గమనార్హం. 2018 ఆసియా క్రీడల్లో మాత్రమే భారత టేబుల్ టెన్నిస్ పతకం సాధించగలిగింది.

స్పెయిన్ బుల్ అల్విదా

రిటైర్మెంట్ ప్రకటించిన నాదల్



న్యూఢిల్లీ : ప్రపంచ టెన్నిస్ దిగ్గజం, స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ ప్రొఫెషనల్ టెన్నిస్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. నవంబర్‌లో జరిగే డెవిస్ కప్ ఫైనల్స్ తన కెరీర్‌కు ఆఖరు అని నాదల్ ఓ వీడియో సందేశంలో వెల్లడించాడు. ' ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి వీడ్కోలు తీసుకుంటున్నానని మీకు చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. గత కొన్నేండ్లు కఠినంగా సాగాయి. ముఖ్యంగా గత రెండేండ్లుగా ఇబ్బంది పడ్డాను. గతంలో అవధుల్లేని ఆట ఆడలేనని అర్థం చేసుకున్నాను. డెవిస్ కప్ ఫైనల్స్ నా కెరీర్‌లో ఆఖరు పోరు కానుంది' అని నాదల్ తెలిపాడు. టెన్నిస్ ఓపెన్ శకంలో అత్యధికంగా 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ సాధించిన రఫెల్ నాదల్.. ఓవరాల్‌గా 22 గ్రాండ్‌స్లామ్ విజయాలు సాధించాడు. రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లతో సుదర్ఘ కాలం పోటీపడిన రఫెల్ నాదల్ 92 ఏటీపీ టైటిల్స్ సైతం సాధించాడు.

బ్రూక్ ట్రిపుల్, రూట్ డబుల్

ఇంగ్లాండ్ బ్యాటర్ల శతకాల మోత



ముల్తాన్ (పాకిస్థాన్) : ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (317, 322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్సులు) ట్రిపుల్ సెంచరీతో చెలరేగగా.. స్టార్ ఆటగాడు జో రూట్ (262, 375 బంతుల్లో 17 ఫోర్లు) డబుల్ సెంచరీతో కదంతొక్కాడు. జీవం లేని ముల్తాన్ పిచ్‌పై బ్రూక్, రూట్‌లు శతకాల మోత మోగించటంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. జాక్ క్రాలీ (78, 85 బంతుల్లో 13 ఫోర్లు), బెన్ డకెట్ (84, 75 బంతుల్లో 11 ఫోర్లు) సైతం రాణించగా 150 ఓవర్లలో 823/7 పరుగులకు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 152/6తో ఎదురీదుతోంది. మరో 115 పరుగుల వెనుకంజలో నిలిచిన పాకిస్థాన్.. బ్యాటింగ్ లైనప్‌ను కోల్పోయింది. తొలి టెస్టులో నేడు ఆఖరు రోజు. ఉదయం సెషన్లోనే చివరి నాలుగు వికెట్లు పడగొట్టి మరోసారి బ్యాట్ పట్టే అవసరం లేకుండా విజయం సాధించాలని ఇంగ్లాండ్ భావిస్తోంది.



ఆద్యంతం నవ్వుతూనే ఉంటారు

సుహాస్, సంగీర్తన హీరో, హీరోయిన్లుగా 'జనక అయితే గనక' చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. దసరా సందర్భంగా ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గురువారం మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు డైరెక్టర్ బలగం వేణు, వశిష్టలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

దిల్ రాజు మాట్లాడుతూ, 'దసరా సందర్భంగా చాలా చిత్రాలు వస్తున్నాయి. వస్తున్న ఆరేడు చిత్రాల్లో ఇలాంటి మంచి చిత్రం వచ్చినప్పుడు.. మీడియానే ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి చిన్న చిత్రాలు తీయాలనే ఆత్రుత, భయం రెండూ ఉంటాయి. చిన్న చిత్రాలతోనే ఎక్కువ టాలెంట్ బయటకు వస్తుంది. ఈ చిత్రం బాగా ఆడితేనే టెక్నీషియన్లు, ఆర్టిస్టులకు మంచి పేరు, ఆఫర్లు వస్తాయి. ఆద్యంతం నవ్వించేలా ఉందని అందరూ చెబుతున్నారు' అని అన్నారు.

'మా మూవీని చాలా చోట్ల ప్రదర్శించాం. మీడియా కూడా మా సినిమాను చూసింది. అందరూ మంచి ప్రశంసలు కురిపించారు. నాకు ఇంత మంచి టీం ఇచ్చిన దిల్ రాజుకి థ్యాంక్స్. సుహాస్ వల్లే ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లింది. మలయాళీ అయినా సంగీర్తన తెలుగులో డబ్బింగ్ చెప్పారు. ఈ మూవీలో చేసిన ఆర్టిస్టులందరికీ, టెక్నికల్ టీంకు థ్యాంక్స్' అని సందీప్ రెడ్డి బండ్ల చెప్పారు.

సుహాస్ మాట్లాడుతూ, 'మా చిత్రానికి అన్ని చోట్లా మంచి రెస్పాన్స్ వచ్చింది. మీడియా కూడా మా చిత్రంపై ప్రశంసలు కురిపిస్తోంది. ఇంత మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్' అని తెలిపారు. 'నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన మా దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. సినిమా చూసిన వారంతా కూడా ఎంతో సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తున్నారు. వారి ప్రేమను కురిపిస్తున్నారు' అని సంగీర్తన అన్నారు.

ఒకేసారి 5 సినిమాలు



మహేష్‌రెడ్డి, రామ్ నందా, హిమనందా

కొత్త కంటెంట్‌తో సినిమాలను అందించేందుకు టాలీవుడ్ మేకర్లు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో హెచ్‌ఎస్ క్యూబ్ ప్రొడక్షన్ అనే కొత్త సంస్థ టాలీవుడ్‌లోకి అడుగిడింది. హెచ్‌ఎస్ క్యూబ్ ప్రొడక్షన్ లోగో, మోషన్ పోస్టర్‌ను గురువారం వ్యాపారవేత్త మహేష్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేయించారు. ఈ ప్రొడక్షన్ హౌస్‌లో ప్రస్తుతం ఐదు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నాయి. హిమ నందా గజా సమర్పణలో రామ్ నందా దర్శక, నిర్మాతగా హెచ్‌ఎస్ క్యూబ్ ప్రొడక్షన్‌లో వరుసగా ఐదు చిత్రాలు రాబోతోన్నాయి.

దర్శక, నిర్మాత రామ్ నందా మాట్లాడుతూ, 'రియల్‌ఎస్టేట్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చాను.2002 నుంచి సినిమా ఫీల్డ్‌లో ఉన్నాను. నాకంటూ ఓ మూవీ ఆఫీస్ 2002 నుంచే ఉండేది. 'ప్రాణం' సినిమాని నా ఫ్రెండ్ మల్లి చేసినప్పుడు ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు ప్రయాణించాను. సినిమాల మీద నాకు చాలా పట్టు ఉంది. హెచ్‌ఎస్ క్యూబ్ లోగోలో నా ఫ్యామిలీ మొత్తాన్ని సూచించేలా లోగోను నేనే రూపొందించాను. ప్రస్తుతం మా ప్రొడక్షన్ నుంచి ఐదు చిత్రాలు 'ప్రేమలు- పెళ్లిళ్లు', 'మనసు', 'ఎల్‌ఎస్‌ఎల్‌ఎమ్', 'గతి', 'రామున్ని నేనే- రావణున్ని నేనే' రాబోతోన్నాయి. అన్ని చిత్రాలకు సంబంధించిన కథలు, స్క్రిప్టులు రెడీగా ఉన్నాయి. ఇప్పుడు ఒక దాని తరువాత ఒక చిత్రాన్ని చేస్తాను. ప్రేమలు, పెళ్లిళ్ల మూవీని ముందుగా సెట్స్ మీదకు తీసుకొస్తాను. ఇందులో కొత్త వారినే తీసుకోవాలని అనుకుంటున్నాను. ఆల్రెడీ ప్రేమలు,పెళ్లిళ్ల సాంగ్స్ అన్నీ కంప్లీట్ చేశాను' అని తెలిపారు.

'రామ్ నందాతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. ఆయన సినిమాల్లోకి రావడం, ఒకేసారి ఐదు చిత్రాలు నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. ఆయనకు మంచి సక్సెస్ దక్కాలి' అని వ్యాపార వేత్త మహేష్ రెడ్డి అన్నారు.

పక్కా మాస్ బీట్‌తో గుంగురు..



గోపీచంద్, కావ్యాథాపర్

గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. దసరా కానుకగా నేడు (శుక్రవారం) గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినియా టీజర్, ట్రైలర్, సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలని మరింతగా పెంచాయి.

మేకర్స్ గురువారం 'గుంగురు గుంగురు..' సాంగ్‌ని రిలీజ్ చేశారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మాస్ బీట్స్‌తో పెర్ఫెక్ట్ ఫెస్టివల్ నెంబర్‌గా కంపోజ్ చేసిన ఈ సాంగ్ అదిరిపోయింది. సురేష్ గంగుల రాసిన మ్యాసీ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. భీమ్స్ సిసిరోలియో, 'మాయిపిలో రోహిణి సోరట్ తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో అదరగొట్టారు. ఈ సాంగ్‌లో గోపీచంద్, కావ్యా థాపర్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అదరగొట్టారు. వైబ్రెంట్ సెట్స్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లోని విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. థియేటర్స్‌లో ఈ సాంగ్ పండగలా ఉండబోతోంది అని చిత్ర బృందం తెలిపింది.

శ్రీనువైట్ల సినిమా అంటే ఎమోషన్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ సినిమా కూడా ఆయన మార్క్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో గోపీచంద్ విశ్వంగా భిన్న క్యారెక్టర్ చేశారు. గతంలో ఆయన ఇలాంటి పాత్రను చేయలేదు. ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న ఓ బర్నింగ్ ఇష్యూని కూడా ఈ సినిమాలో చూపించబోతున్నాం. ఈ పాయింట్ అందరికీ కచ్చితంగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఇందులో ఫాదర్, డాటర్ ఎమోషన్ కూడా అందరిని భావోద్వేగానికి గురి చేస్తుంది. దసరా పండగ నేపథ్యంలో వస్తున్న మా సినిమా కచ్చితంగా బిగ్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాం అని మేకర్స్ తెలిపారు. ఈచిత్రానికి దర్శకత్వం: శ్రీను వైట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, డీవోపీ: గుహన్, సంగీతం: చైతన్ భరద్వాజ్, రైటర్స్: గోపీ మోహన్, భాను-నందు, ప్రవీణ్ వర్మ, ఎడిటర్: అమర్ రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె, ఫైట్ మాస్టర్: రవి వర్మ దినేష్ సుబ్బరాయన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కొల్లి సుజిత్ కుమార్, ఆదిత్య చెంబోలు.

నవచిత్రం

ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో



రానా, శ్రావ్య, తిరువీర్

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో వెర్సటైల్ యాక్టర్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు తిరవీర్. ఆయన హీరోగా కొత్త సినిమా 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది.

బై 7పి.ఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలో సందీప్ అగరం, అష్మితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రోళ్ళు' ఫేమ్ టీనా శ్రావ్య కథానాయిక. ముహూర్తం సన్నివేశానికి రానా దగ్గుబాటి క్లాప్ కొట్టగా, సందీప్ అగరం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రాహుల్ శ్రీనివాస్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాతలు సందీప్ అగరం, అష్మితా రెడ్డి మాట్లాడుతూ, 'మా సినిమాను సపోర్ట్ చేయటానికి వచ్చిన రానాకి, ఇతర సినీ పెద్దలు, ప్రముఖులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలలు. కామెడీ డ్రామా జోనర్‌లో సినిమాను రూపొందిస్తున్నాం. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ కొత్త పాయింట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కథని అంగీకరించి, మా బ్యానర్‌లో నటిస్తున్న హీరో తిరువీర్‌కి థ్యాంక్స్' అని అన్నారు. 'ఈ సినిమా కామెడీ డ్రామా మూవీగా అలరించనుంది. నవంబర్ 7 నుంచి ఎస్.కోట, వైజాగ్ ప్రాంతాల్లో చిత్రీకరణను జరుపబోతున్నాం. అవకాశం ఇచ్చిన హీరో తిరువీర్‌కి, నిర్మాతలు సందీప్ అగరం, అష్మితారెడ్డికి ధన్యవాదాలు' అని దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ చెప్పారు. తిరువీర్, టీనా శ్రావ్య, రోహన్ రాయ్, నరేంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: రాహుల్ శ్రీనివాస్, కో ప్రొడ్యూసర్: కల్పనా రావ్, సినిమాటోగ్రఫీ: ఎస్.సోమశేఖర్, మ్యూజిక్: కళ్యాణ్ నాయక్, ఎడిటర్: నరేష్ అడుప, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పజ్జయ్ కొనిగారి, ప్రొడక్షన్ డిజైనర్: ఫణి తేజ ముసి.

ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్

'డియర్ మేఘ', 'భాగ్ సాలే' వంటి డిఫరెంట్ మూవీస్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్. అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం తమ ప్రొడక్షన్ నెం.4గా 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్‌ను హీరో రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందన్న ఆయన మూవీ టీమ్‌కు బెస్ట్ విషెస్ అందించారు. ఈ సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కాస్ట్యూమ్స్ - స్ఫూర్తి రావు, ఆర్ట్ డైరెక్టర్ - మోహన్ జి, కొరియోగ్రఫీ - ఈశ్వర్ పెంటి, ఎడిటర్ - ఉదయ్ కుమార్ డి, క్రియేటివ్ హెడ్ - బాబ్ సునీల్, డీవోపీ - కార్తీక్ కొప్పెర, మ్యూజిక్ డైరెక్టర్ - సురేష్ బొబ్బిలి.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886



20 స్థానాల్లో ఈవీఎంలకు

సీల్ వేయండి

ఈసీని కోరిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు హర్యానాలోని 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)ను సీల్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కోరింది. హర్యానాలో 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 37 సీట్లు గెలుచుకున్న విషయం విదితమే. మంగళవారం వెలువడిన ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా, జైరాం రమేష్ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అనేక జిల్లాల్లో ఈవీఎంల పనితీరుకు సంబంధించిన 'తీవ్రమైన సమస్యలను' ఉటంకిస్తూ.. ఫలితాలు దానికి ఆమోదయోగ్యం కాదన్నారు. బీజేపీ గెలిచిన హిసార్, మహేంద్రగఢ్, పానిపట్ నియోజకవర్గాల నుంచి 99 శాతం బ్యాటరీ లెవెల్స్ ఉన్న ఈవీఎంలపై పార్టీకి ఫిర్యాదులు అందాయని ఖేరా ఆరోపించారు. యూనిట్లు 60 శాతం నుంచి 70 శాతం వరకు బ్యాటరీ స్థాయిలను కలిగి ఉన్న చోట కాంగ్రెస్ గెలిచిందని ఆయన వివరించారు.

అయితే, ఎన్నికల సంఘం కాంగ్రెస్ ప్రకటనలను తోసిపుచ్చింది. దేశ ప్రజాస్వామ్య వారసత్వంలో ఇది ఎన్నడూ వినలేదని పేర్కొన్నది. ఈ మేరకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాసింది. అనంతరం బుధవారం ఖేరా, రమేష్, కేసీ వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడాలతో కూడిన కాంగ్రెస్ నేతల బృందం న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమై అక్రమాలపై మెమోరాండం సమర్పించింది. రాబోయే 48 గంటల్లో మేము ఈసీకి మరికొన్ని ఫిర్యాదులను అందిస్తామని ఆయన అన్నారు.

ధరిత్రి మనుగడకే ముప్పు

అంతరించిపోతున్న వన్యప్రాణులు

- అర్ధ శతాబ్దిలో 73 శాతం తగ్గుదల
- ధ్వంసమవుతున్న సహజ సంపద
- వాతావరణంలో అనూహ్య మార్పులు
- ఆవాసాలు, ఆహారానికీ ఇబ్బందే



న్యూఢిల్లీ : ప్రపంచంలో వన్యప్రాణుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే చాలా జాతులు కనుమరుగయ్యాయి. మరికొన్ని జాతులు అక్కడక్కడా కన్పిస్తూ తామూ ఉన్నామని గుర్తు చేస్తున్నాయి. గత అర్థ శతాబ్ద కాలంలో వన్యప్రాణుల సంఖ్య 73 శాతం తగ్గిపోయిందంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థమవుతుంది. రెండు సంవత్సరాల క్రితం వన్యప్రాణుల సంఖ్యలో 69 శాతం తగ్గుదల నమోదు కాగా ఇప్పుడది 73 శాతానికి చేరింది. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ద్వైవార్షిక నివేదిక ప్రకారం మంచినీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న వన్యప్రాణుల సంఖ్య అత్యధికంగా 85 శాతం తగ్గిపోయింది. భూమి పైన 69 శాతం, సముద్రాలలో 56 శాతం మేర వన్యప్రాణుల సంఖ్య పడిపోయింది. వన్యప్రాణులు నివసించడానికి అనువైన స్థలాలు లభించకపోవడం, పలు జాతులు అంతరించిపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కన్పిస్తోంది. ఆహార లభ్యత నానాటికీ తగ్గిపోవడం వన్యప్రాణుల పాలిట పెద్ద శాపంగా మారుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల ప్రభావం సరేసరి. ఇవన్నీ వన్యప్రాణుల జీవనానికి, పర్యావరణానికి పెను సవాలుగా మారాయి.

డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ కిర్‌స్టెన్ ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రకృతి ప్రసాదించిన సహజ సంపద ధ్వంసం కావడం, వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా వన్యప్రాణుల జీవనం దుర్భరంగా మారిందని, దానితో పాటు పర్యావరణ వ్యవస్థ కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం ధరిత్రి ఉనికిని పరిరక్షించే వ్యవస్థలను నష్టపరిచి, సమాజాలను అస్థిరపరుస్తుందని చెప్పారు.

మన దేశంలో...

నివేదికలో మన దేశానికి సంబంధించి ప్రత్యేకంగా సమాచారమేదీ లేదు. అయితే దేశంలో క్షీరదాలు (పాలిచ్చే జంతువులు), పక్షులు, తేనెటీగలు, ఉభయచరాలు (నీటిలోనూ, నేల పైన జీవించగలిగేవి), తాబేళ్ల సంఖ్య వేగంగా పడిపోతోందని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా మన దేశంలో రాబందులకు చెందిన మూడు జాతుల ఉనికి ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది. తెలుపు రాబందులు, భారతీయ రాబందులు, భారతీయ రాబందులను పోలి ఉండే హిమాలయన్ సన్నముక్కున్న రాబందులు... ఈ మూడు జాతులు ఇప్పుడు చాలా అరుదుగా కన్పిస్తుంటాయి. ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం, వివిధ జాతుల వన్యప్రాణులు వేగంగా కనుమరుగు కావడం వంటి పరిణామాలను ముందస్తు హెచ్చరిక సంకేతాలుగా భావించవచ్చు.

పీఠభూమిని కాపాడుకునేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని నివేదిక అభిప్రాయపడింది. ఆ విషయంలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. దేశంలో పెద్ద పులుల సంఖ్యను ఉదాహరణగా ప్రస్తావించింది. 2022 నాటికి దేశంలో 3,682 పులులు ఉన్నాయి. 2018లో నమోదైన సంఖ్య 2,967తో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదలే. పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇటీవలే మంచు ప్రాంతాలలో చిరుతపులుల సంఖ్యను లెక్కించేందుకు ఓ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచ దేశాలు కూడా వన్యప్రాణుల సంరక్షణ కోసం చర్యలు చేపట్టాలని నివేదిక కోరింది. 2030 నాటికి ప్రకృతిలోని సహజ సంపదలను సాధారణ స్థాయికి తెచ్చేందుకు అవసరమైన అంతర్జాతీయ ఒప్పందాలు, పరిష్కారాలు మన వద్ద ఉన్నాయని గుర్తు చేసింది. అయితే ఆ దిశగా పెద్దగా పురోగతి మాత్రం కన్పించడం లేదని పెదవి విరిచింది.

వేర్వేరు ప్రాంతాలు... వేర్వేరు కారణాలు

మన దేశం సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కాలుష్య భూతం వన్యప్రాణుల సంఖ్య తగ్గడానికి కారణమవుతోంది. ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య సగటున 60 శాతం తగ్గిపోతోంది. జూలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ అందజేసిన లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ) ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఎల్‌పీఐలో ప్రపంచంలోని 5,230 జాతులకు చెందిన 32 వేల వన్యప్రాణుల సమాచారం ఉంది. వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడానికి కారణాలు అన్ని ప్రాంతాలలో ఒకేలా లేవు. ప్రకృతిలో ఎదురవుతున్న వేర్వేరు ఒత్తిడుల దృష్ట్యా అవి కూడా భిన్నంగా ఉంటున్నాయి. దక్షిణ అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో వన్యప్రాణుల సంఖ్య వేగంగా తగ్గిపోతోంది. యూరప్, ఉత్తర అమెరికాలో 1970కి ముందే సహజ వనరులపై పెద్ద ఎత్తున ప్రభావం కన్పించింది. అందువల్ల ఈ ప్రాంతాలలో వన్యప్రాణుల సంఖ్యలో పెద్దగా తగ్గుదల కన్పించడం లేదు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో వైఫల్యం

ఎస్‌డీజీల సాధనలో 30 శాతం లక్ష్యాలకు సంబంధించి 2015 నుండే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వాతావరణంపై జాతీయ స్థాయిలో నిర్దేశించుకున్న కట్టుబాట్ల కారణంగా ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ సగటు ఉష్ణోగ్రత దాదాపు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. వచ్చే నెలలో జరగనున్న కాప్29 సదస్సు, ఆ తర్వాత జరిగే ఐరాస జీవ వైవిధ్య సదస్సు నేపథ్యంలో విడుదలైన ఈ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాబోయే ఐదు సంవత్సరాల కోసం తీసుకునే కార్యాచరణలు భూగోళం మనుగడకు ఎంతో కీలకమని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా సీఈఓ, సెక్రెటరీ జనరల్ రవి సింగ్ చెప్పారు.



ఎందుకు ఓడాం?

హర్యానాపై కాంగ్రెస్ పెద్దల సమీక్ష

డుమ్మా కొట్టిన హుడా, పీసీసీ చీఫ్

న్యూఢిల్లీ : హర్యానాలో ఎదురైన పరాజయంపై కాంగ్రెస్ పెద్దలు గురువారం సమీక్ష నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో ఆయన నివాసంలో జరిగిన ఈ సమావేశానికి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎన్నికల పరిశీలకులు అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, రాష్ట్రానికి చెందిన ఏఐసీసీ కార్యదర్శులు హాజరయ్యారు. అయితే మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడా, పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఫలితాలు అనూహ్యంగా వచ్చాయని, ఎగ్జిట్-ఎగ్జాట్ పోల్స్ మధ్య చాలా తేడా ఉన్నదని, దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని సమావేశం అనంతరం మాకెన్ తెలిపారు.

అంతర్గత కుమ్ములాటలే పార్టీ ఓటమికి కారణమా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు మాకెన్ బదులిస్తూ 'చాలా అంశాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ నుంచి అంతర్గత విభేదాల వరకూ.. వీటన్నింటిపైన చర్చించాం. భవిష్యత్తులో కూడా చర్చిస్తాం. ఎందుకంటే ఇది అతి పెద్ద కుదుపు. ఓ గంటలోనో, గంటన్నరలోనో అన్ని విషయాలు చర్చించలేం' అని తెలిపారు.

కేంద్ర పన్నుల్లో వాటా కింద

తెలంగాణకు రూ.3,745 కోట్లు

- ఏపీకి రూ.7,211 కోట్లు
- దేశంలోని 28 రాష్ట్రాలకుగానూ రూ.1,78,173 కోట్లు విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర పన్నుల్లో వాటా కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 7,211 కోట్లు విడుదల చేసింది. అక్టోబర్ నెలకుగానూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాను గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులో భాగంగా దేశంలోని 28 రాష్ట్రాలకుగానూ రూ.1,78,173 కోట్లను విడుదల చేసినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అక్టోబర్ నెల పన్నుల వాటా కింద రాష్ట్రాలకు కేంద్రం రూ.89,087కోట్లు, దసరా, దీపావళి నేపథ్యంలో మూలధన వ్యయాన్ని వేగవంతం చేసే ఉద్దేశంతోనే అడ్వాన్స్ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.89,086 కోట్లను కలిపి విడుదల చేసినట్టు పేర్కొంది. కాగా పన్నుల వాటాలో ఉత్తరప్రదేశ్‌కు అత్యధికంగా రూ.31,962 కోట్లు విడుదలయ్యాయి. ఆ తరువాత స్థానంలో బీహార్ రూ.17,921కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ. 13,987 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ. 13,404 కోట్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అత్యల్పంగా గోవాకు రూ.688 కోట్లు, సిక్కింకు రూ.691 కోట్లు, మిజోరానికి రూ.891 కోట్లను పన్నుల వాటా కింద విడుదల చేసింది. ఈ మూడు రాష్ట్రాలకు మాత్రమే రూ.1,000 కోట్ల లోపు విడుదల చేసింది. నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో 14 వాయిదాల్లో కేంద్ర పన్నుల వాటాను రాష్ట్రాలకు పంపిణీ చేయొచ్చని తెలిపింది. ఇందుకు భిన్నంగా 11 నెలల్లో పదకొండు వాయిదాలతో పాటు మార్చిలో మూడు సార్లు పన్నుల వాటాను విడుదల చేసినట్టు వెల్లడించింది. కాగా పండగల సీజన్‌లో అభివృద్ధి, సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సాయం చేసే ఉద్దేశంతోనే తాజాగా అడ్వాన్స్ ఇన్‌స్టాల్‌మెంట్‌ను పంపిణీ చేసినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

భారత్-ఆసియాన్ స్నేహ బంధం విలువైనది

లావోస్ సదస్సులో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



వియాంటియాన్ : ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో సతమతమవుతున్న సమయంలో భారత్-ఆసియాన్ స్నేహ బంధం చాలా ముఖ్యమైనదని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రారంభమైన 21వ భారత్-ఆసియాన్ సదస్సు నుద్దేశించి ఆయన ప్రసంగించారు. పదేళ్ళ క్రితం తాను ప్రాచ్య దేశాల విధానాన్ని ప్రకటించానని, దీనివల్ల ఈ దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య చారిత్రక సంబంధాలకు కొత్త శక్తి సామర్థ్యాలు, దిశా నిర్దేశం అందాయని చెప్పారు. భారత్-ఆసియాన్ సదస్సు, తూర్పు ఆసియా దేశాల సదస్సులకు హాజరయ్యేందుకు మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం లావోస్ వచ్చారు. గత దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య వాణిజ్యం రెట్టింపు అయిందని, ప్రస్తుతం 13వేల కోట్ల డాలర్లకు పైగానే వుందన్నారు. 21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాల శతాబ్దమని తాను నమ్ముతున్నానని చెప్పారు. భారత్-ఆసియాన్ దేశాల మధ్య స్నేహం, సమన్వయం, చర్చలు, సహకార ప్రక్రియ అనేది చాలా కీలకమైనదన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో కునారిల్లుతున్న తరుణంలో ఈ స్నేహ, సహకారాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని మోడీ పేర్కొన్నారు.



జీతం అడిగినందుకు

దళితుడిపై దాడి

ముఖంపై ఉమ్మి.. ఆపై మూత్ర విసర్జన

బీహార్‌లో ఆగని ఆగడాలు

పాట్నా: బీహార్‌లో దళితులపై ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జీతం అడిగినందుకు ఓ దళితుడిపై యజమాని, అతడి కుమారుడు, మరో వ్యక్తి కలిసి దాడి చేశారు. నేలపైకి తోసి కొట్టడంతో పాటు కులం పేరుతో దూషించారు. ముఖంపై ఉమ్మి ఆపై మూత్ర విసర్జన చేశారని బాధితుడు ఆరోపించాడు. ఈ సంఘటన బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో జరిగింది. చౌపర్ మదన్ గ్రామానికి చెందిన రమేష్ పటేల్ కోళ్ల ఫారంలో దళితుడైన రింకూ మాంఝీ కొన్ని రోజులు పని చేశాడు.

ఇటీవల రోడ్డుపై కనిపించిన యజమానిని తన జీతం డబ్బులు ఇవ్వాలని అడిగాడు. దీంతో ఆగ్రహించిన రమేష్ పటేల్, అతడి కొడుకు రింకూ మాంఝీపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించినట్టు బాధితుడు తెలిపాడు. గాయపడిన రింకూ మాంఝీ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దళితుడిపై దాడి జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారి వెల్లడించారు.

భారత్‌లో హైస్పీడ్ రైళ్లు సురక్షితమేనా?

వందే భారత్ రైళ్లతో కేంద్రం హడావుడి

- పార్లమెంటరీ ప్యానెల్, కమిటీల నివేదికలు
- పట్టించుకోని మోడీ సర్కారు
- భద్రతా ప్రమాణాలు పాటించటంలో నిర్లక్ష్యం
- దడ పుట్టిస్తున్న రైలు ప్రమాదాలు
- నిపుణులు, విశ్లేషకుల ఆందోళన



న్యూఢిల్లీ : భారత్‌లో చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలు తీవ్ర ఆందోళనలను కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైస్పీడ్ రైళ్ల భద్రత పైనా అనుమానాలు కలగక మానవు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాలను కలుపుతూ నడిచే వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ హడావుడిని ప్రదర్శిస్తున్నదని కొందరు విశ్లేషకులు అంటున్నారు. గతేడాది 16 నాటికి దేశవ్యాప్తంగా 66 వందేభారత్ రైళ్లు సేవలను అందిస్తున్నాయి. వీటి వేగం గంటకు 160 కిలోమీటర్లు (గంటకు 99 మైళ్లు)గా ఉన్నది. ట్రయల్స్‌లో చూపినవిధంగా ఇవి గంటకు 180 కిలో మీటర్ల వేగాన్ని అందుకోగలవు.

వాస్తవానికి వందే భారత్ ప్రాజెక్ట్ గణనీయమైన మార్పులకు గురైంది. 120 ట్రైన్ సెట్‌లను ఉత్పత్తి చేసే అసలు ప్రణాళిక నుంచి అది 16కు తగ్గింది. ఒక్కో రైలు సెట్‌కు దాదాపు రూ.120 కోట్లు ఖర్చు అవుతాయని ఇటీవలి నివేదికలు చెప్తున్నాయి. దేశీయ ఉత్పత్తిపై ప్రణాళికలు చేస్తున్నప్పటికీ.. ప్రాజెక్ట్ ఇప్పటికీ చాలా ఎక్కువ విదేశీ, దిగుమతి చేయబడిన భాగాలను కలిగి ఉండటం గమనార్హం.

ప్రపంచంలోనే అతి పురాతనమైన, అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో భారత్ ఒకటిగా ఉన్నది. 67,956 రూట్ కిలోమీటర్ల ట్రాక్‌లను కలిగి ఉన్న ఒకే నెట్‌వర్క్.. దేశం మొత్తం ప్రయాణిస్తుంది.

భారతీయ రైల్వే ట్రాక్‌లపై రోజూ 21,648 కంటే ఎక్కువ రైళ్లు తిరుగుతున్నాయని అధికారిక సమాచారం. అలాగే, రికార్డు స్థాయిలో 2.21 కోట్ల మంది ప్రయాణికులను 3.32 లక్షల టన్నుల సరుకును రవాణా చేస్తుంది. ఈ భారీ వ్యవస్థలో నమోదవుతున్న ప్రమాదాల సంఖ్య భద్రత, పని విధానాలపై ప్రశ్నలను లేవనెత్తుతున్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. ప్రమాదాల తీరు అనేక రకాలుగా ఉన్నది. రైళ్లు పట్టాలు తప్పటం, నడుస్తున్న రైళ్లలో మంటలు, లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రమాదాలు, అత్యంత వేగంగా వస్తున్న రైళ్లు ఢీకొనటం వంటివి ఇందులో ఉన్నాయి.

అయితే, ఈ ప్రమాదాలన్నీ మానవ తప్పిదాలు, కొన్ని రూల్స్ అతిక్రమించడం, సురక్షిత పద్ధతులను పాటించకపోవటం ద్వారా జరుగుతున్నాయని పలు పరిశోధన నివేదికలు చూపిస్తున్నాయి. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రైల్వే ట్రాక్‌ల సరైన నిర్వహణ చాలా ముఖ్యమని నిపుణులు చెప్తున్నారు. సాధ్యమైనంతవరకు యాంత్రిక నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, మానవ జోక్యాన్ని తగ్గించటానికి పార్లమెంటరీ ప్యానెల్ ఇప్పటికే అనేక సిఫారసులను చేసింది. దేశంలో రైళ్ల పట్టాలు తప్పటాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) తన 132వ నివేదికలో ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయంలో తీసుకున్న చర్యల గురించి ఆరు నెలల్లోగా తెలియజేయాలని ఆదేశించింది. వచ్చే సమావేశాల్లో ఈ నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశమున్నదని అధికారిక వర్గాలు అంటున్నాయి.

పరికరాల సేకరణలో జాప్యం జరిగిన సందర్భాలు, వివిధ రకాల నిర్వహణ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం కలిగిన సిబ్బంది సంఖ్యలో ఖాళీలు, ఈ ఖాళీలను భర్తీ చేయటానికి రిక్రూట్‌మెంట్ లేకపోవటం వంటి అనేక లోపాలను ప్యానెల్ తన వివరణాత్మక నివేదికలో పేర్కొన్నది. అలాగే, ట్రాక్ రికార్డింగ్ కార్లు (టీఆర్సీ) వంటి అత్యాధునిక పరికరాల విస్తరణ, ఇతర విషయాలతో పాటు రైళ్లలో కవచ్ వంటి 'యాంటీ-కొలిజన్' (ఎదురెదురుగా గుద్దుకోవడం) పరికరాలను బిగించడం వంటివి సైతం అందులో పేర్కొన్నది. రైలు ప్రమాదాలకు దారి తీసే పరిస్థితులను గుర్తించటంలో టీఆర్సీ తనిఖీలు కీలకం. తూర్పు మధ్య రైల్వే జోన్‌లో 2019, ఫిబ్రవరిలో సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనపై వచ్చిన నివేదిక ప్రకారం.. టీఆర్సీ తనిఖీకి నాలుగు నెలల గడువు మించిపోయింది.

తాజా నివేదికల ప్రకారం.. ఆగస్టు ప్రారంభం నాటికి దేశంలోని 68 వేల కిలోమీటర్ల రైలు నెట్‌వర్క్‌లో కేవలం 1465 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది 144 లోకోమోటివ్‌లతో పాటు జాతీయ రైలు నెట్‌వర్క్‌లో కేవలం 3 శాతం మాత్రమే. మరో మూడువేల కిలోమీటర్ల మేర పనులు కొనసాగుతుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో 7,228 కిలోమీటర్లకు కవరేజ్‌ను విస్తరించేందుకు అనుమతి లభించింది.

కీలక స్థానాల్లో ఖాళీలు నింపడానికి సంబంధించి రైల్వేల్లో 9 నుంచి 36 శాతం వరకు ఉన్నాయని, మరీ ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ శాఖలో ఉన్నాయని ఆడిట్ రిపోర్టు పేర్కొంది. సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరిగిన తూర్పు మధ్య రైల్వేలో పనులు ఔట్‌సోర్సింగ్‌కూ ఇవ్వలేదు. శాశ్వత రిక్రూట్‌మెంట్ చేయలేదు. ఇక కార్మికుల కొరత తీరేదెలాగ? రైల్వే మంత్రిత్వ శాఖ ప్రమాదాలపై నిర్వహించిన నివేదికల్లో మొత్తం ఈసీఆర్‌లో పట్టాలు తప్పిన ఘటనల్లో 23 శాతం ట్రాక్ మెయింటెనెన్స్ లేకపోవడం వల్లేనన్న సత్యం వెల్లడైంది.

60 శాతం రైలు పెట్టెల్లో అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు అమర్చి లేవని ఆడిట్ నివేదిక పేర్కొంది.

రైలు ప్రమాదాల్లో కవచ్ పనితీరుపై కూడా చర్చ నడుస్తున్నది. అది విస్తరించి ఉన్న దూరం కూడా పలు అనుమానాలకు తావిస్తున్నది. కవచ్ గురించి రైల్వే మంత్రి గొప్పలు చెప్పినప్పటికీ.. అది వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నది. రైలును నియంత్రించటంలో లోకోపైలట్ విఫలమైతే కవచ్ రైలు బ్రేకింగ్ సిస్టమ్‌ను ఆటోమేటిక్‌గా యాక్టివేట్ చేస్తుంది. అయితే, కొన్ని ప్రమాదాల్లో కవచ్ ప్రభావవంతంగా పని చేయలేదనీ, మరికొన్ని చోట్ల అసలు కవచ్ వ్యవస్థే లేదని నిపుణులు ఉదహరిస్తున్నారు. కవచ్ వ్యవస్థను సమర్థవంతమైన భద్రతా సాధనంగా మార్చటానికి అన్ని రైళ్లలో దీన్ని అమలు చేయాలని ప్యానెల్ తెలిపింది. అన్ని డివిజన్లు, రూట్లలో కవచ్ వ్యవస్థాపనకు కాలపరిమితితో కూడిన కార్యక్రమాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని సిఫారసు చేసింది. అయితే, అది కార్యరూపందాల్చకపోవటం గమనార్హం.

విక్టరీ ప్లాన్‌పై బ్రిటన్ ప్రధాని, నాటో నేతలతో

జెలెన్‌స్కీ చర్చలు

వచ్చేవారంలో నాటో విన్యాసాలు



లండన్, బ్రస్సెల్స్ : ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ గురువారం లండన్‌లోని బ్రిటన్ ప్రధాని నివాసానికి చేరుకున్నారు. రష్యాపై జరుగుతున్న యుద్ధంలో తన విజయోత్సవ ప్రణాళికపై బ్రిటన్, నాటో నేతలతో చర్చలు జరిపారు. ప్రధాని కెయిర్ స్టార్మర్‌తో, నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూట్‌లతో సమావేశమైన తర్వాత ఆయన పారిస్ వెళ్ళి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో చర్చలు జరపనున్నారు. విజయోత్సవ ప్రణాళిక గురించి మరింత వివరంగా చర్చించడానికి ఈ సమావేశాలు ఒక అవకాశాన్ని కల్పించాయని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికా రక్షణ మంత్రి జాన్‌హేలీ, సాయుధ బలగాల చీఫ్ అడ్మిరల్ టోనీ రాడకిన్‌లతోకూడా ఆయన భేటీ అయ్యారు. శుక్రవారం ఆయన జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్‌తో భేటీ కానున్నారు. అనంతరం ఇటలీ వెళతారు. పశ్చిమ దేశాల నేతలతో జరిగే వారాంతపు సమావేశంలో ఆయన తన ప్రణాళికను అందచేయాల్సి వుంది. అయితే మిల్టన్ తుపాను కారణంగా తాను రాలేనని అమెరికా అధ్యక్షుడు బైడెన్ చెప్పడంతో ఆ సమావేశం వాయిదా పడింది. త్వరలోనే ఈ సమావేశం జరగగలదని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు. జెలెన్‌స్కీ ప్రణాళిక వివరాలను అత్యంత రహస్యంగా వుంచారు. రష్యాతో ఏ తరహా చర్చలు జరపడానికన్నా ముందుగానే భౌగోళికంగా, రాజకీయంగా, అలాగే కదన రంగంలో ఉక్రెయిన్‌ను పటిష్టపరచాలని ఈ ప్రణాళిక కోరుతోంది.

వచ్చే వారం నాటో వార్షిక అణు విన్యాసాలను ప్రారంభించనున్నట్లు నాటో చీఫ్ గురువారం తెలిపారు. ఉక్రెయిన్‌ను పశ్చిమ దేశాలు మద్దతివ్వకుండా వెనక్కి తగ్గేలా చూసేందుకు రష్యా అణు సిద్ధాంతానికి కొన్ని సవరణలు చేసినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఆ ప్రకటన వెలువడిన కొద్ది వారాలకే నాటో విన్యాసాలు చేపడుతోంది.